డా॥ వై.ఎస్.ఆర్.

# రైతు భరోసా

వ్యవసాయ, ఉద్యాన, పశుపోషణ, మత్స్యకార
మరియు పట్టు పరిశ్రమ రైతుల సచిత్ర మాస పత్రిక

సంపుటి - 01 సంచిక - 04 అక్టోబర్, 2020 పేజీలు - 44

## రైతన్న పండించే ప్రతీ గింజకు మద్దతు ధర




కనీస మద్దతు ధరలపై గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న
గౌ. ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు

# ఇకపై రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించదన్న బెంగ లేదు..

"సీజన్ ప్రారంభానికి ముందే మద్దతు ధరలు ప్రకటిస్తాం" అని జగనన్న ఇచ్చిన మాట ప్రకారం..

# వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరల ప్రకటన





శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

- రైతన్నలకు కనీస గిట్టుబాటు ధర లభించాలని తొలిసారిగా ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి, గతంలో ఎన్నడూ లేని విధంగా చెప్పినదానికన్నా మిన్నగా రూ. 3,300 కోట్లతో జొన్న, మొక్కజొన్న, అరటి, ఉల్లి, పసుపు తదితర పంటలను కొనుగోలు చేశాం
- ధాన్యం కొనుగోలు కొరకు మరో రూ.11,500 కోట్లు వెచ్చించాం
- రైతుకు మధ్యదళారీల బెడద, రవాణా ఖర్చు లేకుండా, ఈ ఖరీఫ్ నుండి రైతు భరోసా కేంద్రాల్లోనే పండిన పంటలను కొనుగోలు చేస్తున్నాం
- అందుకే ప్రతి ఆర్బీకే ను కొనుగోలు కేంద్రంగా ప్రకటించాం
- ధాన్యం కల్లం దగ్గరే కొనుగోలు చేస్తున్నాం
- కొనుగోలు చేసిన 10 రోజుల్లోనే చెల్లింపులు చేస్తాం
- కొనుగోలు ప్రక్రియలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇస్తాం

## 2020-21 సం॥కు గాను పంటలు, వాటి గిట్టుబాటు ధరలు

| వరుస సంఖ్య | పంట పేరు | గిట్టుబాటు ధర క్వింటాలుకు (రూపాయలలో) | కొనుగోలు కాలం |
|---|---|---|---|
| 1. | పసుపు | 6,850/- | ఫిబ్రవరి నుండి మే వరకు |
| 2. | మిర్చి | 7,000/- | ఖరీఫ్: డిసెంబర్ నుండి మే వరకు |
| 3. | ఉల్లి | 770/- | ఖరీఫ్: అక్టోబర్ నుండి డిసెంబర్<br>రబీ: మార్చి నుండి మే వరకు<br>ముందస్తు ఖరీఫ్: జులై నుంచి సెప్టెంబర్ |
| 4. | చిరు ధాన్యాలు (కొర్రలు, అండు కొర్రలు, అరికెలు, వరిగలు, ఊదలు, సామలు) | 2500/- | ఖరీఫ్: అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు<br>రబీ: మార్చి నుండి మే వరకు |
| 5. | ధాన్యం (కామన్) | 1,868/- | ఖరీఫ్: అక్టోబర్ నుండి మార్చి వరకు<br>రబీ: ఏప్రిల్ నుండి సెప్టెంబర్ |
| 6. | ధాన్యం(గ్రేడ్-ఎ ) | 1,888/- | ఖరీఫ్: అక్టోబర్ నుండి మార్చి వరకు<br>రబీ: ఏప్రిల్ నుండి సెప్టెంబర్ |
| 7. | జొన్నలు (హైబ్రిడ్)<br>మనుషులు తినే రకం..<br>పశువుల దాణా రకం.. | 2,620/-<br>1,850/- | ఖరీఫ్: అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు<br>రబీ: మార్చి నుండి మే వరకు |
| 8. | జొన్నలు (మాల్దండి) | 2,640/- | ఖరీఫ్: అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు<br>రబీ: మార్చి నుండి మే వరకు |
| 9. | సజ్జలు | 2,150/- | ఖరీఫ్: అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు<br>రబీ: మార్చి నుండి మే వరకు |
| 10. | రాగులు | 3,295/- | ఖరీఫ్: అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు<br>రబీ: మార్చి నుండి మే వరకు |
| 11. | మొక్కజొన్నలు | 1,850/- | ఖరీఫ్: అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు<br>రబీ: మార్చి నుండి మే వరకు |
| 12. | కందులు | 6,000/- | ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకు |
| 13. | పెసలు | 7,196/- | ఖరీఫ్: అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు<br>రబీ: ఫిబ్రవరి నుండి మే వరకు |
| 14. | మినుములు | 6,000/- | ఖరీఫ్: అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు<br>రబీ: మార్చి నుండి మే వరకు |
| 15. | వేరుశనగ | 5,275/- | ఖరీఫ్: నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు |
| 16. | కొబ్బరి (మర) | 9,960/- | ఆగష్టు నుండి ఫిబ్రవరి వరకు |
| 17. | కొబ్బరి (బాల్) | 1,0300/- | ఆగష్టు నుండి ఫిబ్రవరి వరకు |
| 18. | కాటన్ (పొట్టి పింజ) | 5515/- | నవంబర్ నుండి మే వరకు |
| 19. | కాటన్ (పొడువు పింజ) | 5,825/- | నవంబర్ నుండి మే వరకు |
| 20. | బత్తాయి/చీని కాయలు (మొసంబి) | 1,400/- | సెప్టెంబర్ నుండి నవంబర్ వరకు<br>ఏప్రిల్ నుండి జూన్ వరకు |
| 21. | అరటి | 800/- | జూన్ నుండి ఆగష్టు వరకు<br>జనవరి నుండి మార్చి వరకు |
| 22. | శనగలు | 5,100/- | రబీ: ఫిబ్రవరి నుండి మే వరకు |
| 23. | సోయాబీన్ | 3,880/- | ఖరీఫ్: అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు |
| 24. | పొద్దు తిరుగుడు | 5,885/- | ఖరీఫ్: అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు<br>రబీ: మార్చి నుండి మే వరకు |

మార్కెట్‌లో పోటీ పెరగాలి. తద్వారా రైతన్నకు మెరుగైన ధర రావాలి. ఇందుకోసం అవసరమైతే ప్రభుత్వమే ఆర్‌బీకే ల ద్వారా పంట ఉత్పత్తులు కొనుగోలు చేసి పోటీని పెంచుతుంది

వ్యవసాయ, అనుబంధ సేవల సలహాలు, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ **1907**

## రైతన్నలకు విజ్ఞప్తి...

- మద్దతు ధరలకు పంటలు అమ్ముకోవాలంటే రైతులు తప్పనిసరిగా ఈ - కర్షక్ లో పంటల వివరాలు నమోదు చేసుకోవాలి..
- అలా నమోదు చేసుకున్న తర్వాత ఆర్బీకే లో గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా గ్రామ ఉద్యాన సహాయకుల వద్ద పంటలు అమ్ముకునేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకుంటే, కనీస గిట్టుబాటు ధర దక్కని పరిస్థితిలో వెంటనే కొనుగోలు చేస్తాం..
- రైతులు ఆర్‌బీకే కు తీసుకువచ్చే ధాన్యానికి కనీస నాణ్యత ప్రమాణాలు ఉండేలా చూడాలని మనవి..

1



**ఇది రైతు ప్రభుత్వం... రైతన్నలకు అండగా జగనన్న**

శ్రీ కురసాల కన్నబాబు
వ్యవసాయ, సహకార మరియు మార్కెటింగ్ శాఖామాత్యులు

వ్యవసాయ & అనుబంధ సేవలు - 1907 | టెలీ మెడిసిన్ సేవలు - 14410 | అవినీతి పై ఫిర్యాదులు -14400 | దిశ -181 | మద్యం అక్రమ తయారీ, అమ్మకం, రవాణా & ఇసుక పై ఫిర్యాదులు - 14500







ప్రధాన సంపాదకులు
**శ్రీ హెచ్. అరుణ్‌కుమార్,** ఐ.ఏ.ఎస్.
వ్యవసాయ కమీషనర్



సంపాదకులు
**శ్రీమతి డి. ప్రమీల**
డైరెక్టర్, ఆత్మ

అదనపు సంపాదకులు
**శ్రీ వి. శ్రీధర్**
సంయుక్త వ్యవసాయ సంచాలకులు, (ఆర్.బి.కే.)

సహాయ సంపాదకులు
ఎమ్. భగవత్ స్వరూప్
ఎన్.సి.హెచ్. బాలు నాయక్
జె. వెంకటరావు
కె.వి.జి.కె. వరప్రసాద్



రచనలు పంపాల్సిన చిరునామా :
వ్యవసాయ కమీషనర్ వారి కార్యాలయం
చుట్టుగుంట, పాత మిర్చియార్డు, గుంటూరు
E-mail : mediaproductionap@gmail.com


## విషయసూచిక


| | | |
|---|---|---|
| | సంపాదకీయం | |
| 1. | కనీస మద్దతు ధరలు | 6 |
| 2. | రైతాంగం సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయమిషన్ | 8 |
| 3. | ఫుడ్ ప్రాసెసింగ్‌పై 8 ఒప్పందాలు | 10 |
| 4. | ఈ-క్రాప్ బుకింగ్ | 11 |
| 5. | ఆర్.బి.కె.ల్లో ప్రదర్శనా క్షేత్రాలు - బహుళజాతి కంపెనీల చేయూత | 12 |
| 6. | వైఎస్ఆర్ యాప్ | 13 |
| 7. | రాయితీపై శనగ విత్తనాల పంపిణీ | 14 |
| 8. | వైఎస్ఆర్ జలకళ | 15 |
| 9. | ప్రస్తుత ఖరీఫ్‌లో ప్రకృతి వైపరీత్యాల ప్రభావం | 16 |
| 10. | క్షీర విప్లవానికి సర్కారు దన్ను | 17 |
| 11. | పట్టుపరిశ్రమ - రైతులకు సిరిసంపదల పట్టుకొమ్మ | 18 |
| 12. | అరటి ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్‌కు అగ్రస్థానం | 19 |
| 13. | ఆక్వాకల్చరులో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి | 20 |
| 14. | వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన నూతన వంగడాలు | 22 |
| 15. | వేరుశనగను ఆశించు ముఖ్యమైన పురుగులు, తెగుళ్ళు - నివారణ | 24 |
| 16. | పసుపులో తెగుళ్ళ నివారణ - యాజమాన్య పద్ధతులు | 26 |
| 17. | మిరప నారు నాటేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు | 28 |
| 18. | పశువులలో బ్రుసెల్లోసిస్ వ్యాధి | 29 |
| 19. | పాడి పశువుల్లో వ్యాధి నిరోధక టీకాలు | 30 |
| 20. | ఆహారంలో చిరు ధాన్యాల ప్రాధాన్యత | 31 |
| 21. | ఖరీఫ్‌లో వర్షాధార నల్ల నేలల్లో లాభదాయకంగా ఉన్న సజ్జ సాగు - విజయగాథ | 32 |
| 22. | పుట్టగొడుగుల పెంపకం - విజయగాథ | 33 |
| 23. | జిల్లా వనరుల కేంద్రం మరియు శాస్త్రవేత్తల క్షేత్ర పర్యటన | 34 |
| 24. | టూకీగా... | 36 |
| 25. | రైతుల సందేహాలు - సమాధానాలు | 38 |
| 26. | సమీకృత రైతు వ్యవసాయ సమాచార కేంద్రంపై రైతుల స్పందన | 42 |




## సంపాదకీయం

# చెరగని 'అనుబంధం'

రైతు చల్లిన గింజ మొలిస్తే... పదుగురికీ పట్టెడన్నం దొరుకుతుంది! ఆకలి తీర్చేవారికి పాలకుడు అండగా ఉంటే రాజ్యం సుభిక్షంగా ఉంటుంది!! అందుకే... ఆరుగాలం చెమటోడ్చి పంటలు పండించే రైతులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. దివంగత ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి గారు రైతులపై ఎనలేని ప్రేమ కనబరిచేవారు. తండ్రి బాటలోనే తనయుడు శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు కూడా రైతులకిచ్చిన హామీలు అమలు చేస్తూ రైతు బాంధవుడిగా ప్రశంసలు అందుకుంటున్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన ఈ ప్రభుత్వం... అనుబంధ రంగాలనూ అంతే స్థాయిలో ప్రోత్సహిస్తోంది. హార్టికల్చర్, పౌల్ట్రీ, డెయిరీ, ఫుడ్ ప్రాసెసింగ్, మత్స్య పరిశ్రమ, ఆక్వా, సెరీ కల్చర్ రంగాల్లో వినూత్న పద్ధతులను అందుబాటులోకి తెస్తోంది. అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుండటం వ్యవసాయ అనుబంధ రంగాల వారికి ఎంతో ఊరటనిచ్చే అంశం.

రైతులు విత్తనాలు నాటింది మొదలు ఫలసాయం పొందే వరకు సహకారం అందిస్తామని ప్రతినబూనిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాల ద్వారా పలు రకాల సేవలు ప్రారంభించిన సర్కారు... మరిన్ని సేవలను జోడిస్తూ వ్యవసాయదారులకు, అనుబంధ రంగాలకు అండగా నిలుస్తోంది. ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా దేశంలో వ్యవసాయ మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ. లక్ష కోట్లు కేటాయించింది. అందులో ఆంధ్రప్రదేశ్‌కు తొలివిడతగా అందనున్న రూ. 6,540 కోట్లతో గోడౌన్లు, డ్రైయింగ్ ప్లాట్‌ఫాంలు, కలెక్షన్ సెంటర్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, ప్రైమరీ ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. వ్యవసాయ అనుబంధ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని ఓసారి పరిశీలిద్దాం.

పంట ఉత్పత్తుల విక్రయంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంతో కీలకం. రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ కోసం నెదర్లాండ్ ప్రభుత్వం, వివిధ సంస్థలు, కంపెనీలతో 8 ఒప్పందాలు కుదుర్చుకుంది. అరటి, టమాటా, మామిడి, చీనీ, మిరప, ఉల్లి, చేపలు, రొయ్యల శుద్ధితో పాటు మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు ఆయా సంస్థలు సహకారం అందించనున్నాయి. నైపుణ్యాభివృద్ధి కోసం త్వరలో ఏర్పాటు చేయనున్న కళాశాలల్లో ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులు, ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో క్షీర విప్లవాన్ని సృష్టించడమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. నాసిరకం పశువులు, పశుగ్రాసం కారణంగా పాల ఉత్పత్తి తగ్గుతోందని గుర్తించిన ప్రభుత్వం ఊరూరా పశు విజ్ఞాన బడులు ఏర్పాటు చేయతలపెట్టింది. అమూల్ (ఆనంద్ మిల్క్ డైరీ), అల్లాన సహకారంతో తొలివిడతగా రాష్ట్రంలోని

7 వేల పాల ఉత్పత్తిదారుల సంఘాలకు శిక్షణ ఇవ్వనుంది. రూ. 880 కోట్లతో 6,060 బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఒంగోలు, కంకిపాడుల్లో అమూల్ డెయిరీల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. రాజన్న పశువైద్యంలో భాగంగా మందులు అందజేయడంతో పాటు రానున్న నాలుగు నెలల్లో మెగా పశు వైద్య శిబిరాలు నిర్వహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. పాడి పశువులు మరణిస్తే ప్రభుత్వం తగిన నష్ట పరిహారం అందిస్తూ అండగా నిలుస్తోంది.

ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు పలు రకాల సబ్సిడీలు అందిస్తున్న ప్రభుత్వం.. దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌ని ఫ్రూట్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దింది. 2020 సం॥నికి గాను అరటి ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచి అవార్డు సాధించడం విశేషం. పండ్ల ఎగుమతికి అనంతపురం–ఢిల్లీ మధ్య ప్రత్యేక రైలును ఇటీవలే కేంద్ర మంత్రులతో కలిసి సిఎం. శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు ప్రారంభించారు. అలాగే ప్రధాన మార్కెట్ యార్డుల్లో అగ్రి ల్యాబ్‌లు ఏర్పాటు చేసి నాణ్యత విషయంలో రైతులు నష్టపోకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. దుగ్గిరాలలో 2 వేల కోట్లతో ఎగుమతి ఆధారిత పసుపు క్లస్టర్ ఏర్పాటుకు పచ్చ జెండా ఊపింది. మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి 45 రోజుల వ్యవధిలో 49 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలు చేసి రైతులకు రూ.130 కోట్ల మేర లబ్ధి చేకూర్చింది. నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా మార్కెటింగ్ శాఖను అభివృద్ధి చేసేందుకు రూ.146.63 కోట్లు కేటాయించింది.

మత్స్యకారులకు, ఆక్వా రంగానికి ఊతమిచ్చే చర్యలను సర్కారు చేపట్టింది. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.10 వేలు అందిస్తున్న ప్రభుత్వం.. లీటరు హైస్పీడ్ డీజిల్‌పై రూ.6.03 సబ్సిడీ ఇస్తోంది. మత్స్యకార మిత్ర సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ మంజూరు చేస్తోంది. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50 లకే అందిస్తూ అండగా నిలుస్తోంది. అన్ని జిల్లాల్లో చేపల హబ్‌లు, కోల్డ్ స్టోరేజ్‌లు నిర్మించడంతో పాటు రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా చేపలు, రొయ్యల పెంపకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇ–కర్షక్ తరహాలో ఇ–ఫిష్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. నీటి నాణ్యత పరీక్షలు నిర్వహిస్తూ ఆక్వా రైతులకు అండగా ఉంటోంది.

రాష్ట్రంలో 66,722 మంది రైతులు 1,13,788 ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తున్నారు. పట్టు పరిశ్రమలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 11.50 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. ముడిపట్టు ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌ది రెండో స్థానం కాగా "ఉత్తమ బైవోల్టైన్ ప్రాక్టీసింగ్ స్టేట్" గా కేంద్ర ప్రభుత్వం నుంచి జాతీయ స్థాయి అవార్డు లభించింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం పట్టు పరిశ్రమ అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టింది. డిమాండ్‌కు అనుగుణంగా అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు కలిగిన బైవోల్టైన్ ముడి పట్టు ఉత్పత్తిని ప్రోత్సహిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం అందించడంతోపాటు అధిక దిగుబడినిచ్చే మల్బరీ మొక్కలను సరఫరా చేస్తోంది. ప్రైవేట్ చాకి పురుగుల పెంపకం యూనిట్లను ప్రోత్సహిస్తూనే పట్టుగూళ్లకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది. ఇలా... వ్యవసాయ అనుబంధ రంగాలన్నింటినీ ప్రగతిపథంలో నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వశక్తులూ ఒడ్డుతోంది.

# కనీస మద్దతు ధరలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు అన్ని ప్రధాన పంటలకు ప్రతీ సంవత్సరం క్షేత్ర స్థాయిలోని వివిధ వాస్తవిక అంశాలను పరిగణలోనికి తీసుకొని సాగు ఖర్చును నిర్ణయించి మద్దతు ధరలను సిఫార్సు చేస్తారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కనీస మద్దతు ధర అంటారు. ఈ ధరలు రైతులకు తాము పండించిన పంటలకు కనీస లాభం ఉండేటట్లు ఉంటాయి. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని వ్యవసాయ వ్యయాలు మరియు ధరల కమీషన్ (సి.ఎ.సి.పి) వారు ప్రతీ సంవత్సరం ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సిఫార్సుల మేరకు ప్రధాన పంటలకు కనీసమద్దతు ధరలను ప్రకటిస్తారు.

## మద్దతు ధర పొందాలంటే రైతులు ఏమి చేయాలి?

మద్దతు ధరలకు పంటలు అమ్ముకోవాలంటే రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ బుకింగ్ ( ఈ-పంట నమోదు)లో పంట వివరాలు నమోదు చేసుకోవాలి. అలా నమోదు చేసుకొన్న తరువాత రైతు భరోసా కేంద్రం (ఆర్.బి.కె)లో గ్రామ వ్యవసాయ/ఉద్యాన సహాయకులు వద్ద పంటలు అమ్ముకొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకుంటే కనీస గిట్టుబాటు ధర దక్కని పరిస్థితులలో వెంటనే కొనుగోలు చేపడతారు. రైతులు ఇలా కనీస మద్దతు ధర పొందాలంటే పంట ఉత్పత్తి తప్పనిసరిగా నిర్దేశించిన నాణ్యతాప్రమాణాలు కలిగి ఉండాలి.

## ఈ -క్రాప్ బుకింగే కీలకం:

రైతులు పంటలు సాగు చేసేటప్పుడు ఈ-పంట నమోదును పక్కాగా ప్రభుత్వం గ్రామస్థాయిలో క్షేత్ర సిబ్బంది ద్వారా చేపడుతుంది. ఈ క్రాపింగ్ వివరాలను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తారు. ఎక్కడైన రైతులు తమ యొక్క వివరాలను నమోదు చేయించుకోలేకపోతే సంబంధిత ఆర్.బి.కెలకు రైతులు వెంటనే తెలుపవలెను. ఈ క్రాప్ బుకింగ్ ఉంటేనే పంటల బీమా చెల్లింపు, పంటల అమ్మకం, గిట్టుబాటు ధర కల్పన వంటివి సాధ్యం కనుక వీటిపై వి.ఎ.ఎ.లు ప్రత్యేక శ్రద్ధ కనుపరుస్తారు. గ్రామ సచివాలయ పరిధిల్లో నిర్వహించే ఈ క్రాప్ బుకింగ్ ఈ ప్రక్రియలో చాలా కీలకం. ప్రతీ ఆర్.బి.కె వద్ద పంటల కనీస గిట్టుబాటు ధరల (ఎం.ఎస్.పి.) పట్టికను ఒక పెద్ద ఫ్లెక్సీ ద్వారా ప్రదర్శిస్తారు. అదేవిధంగా వివిధ పంటల ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలను (ఎఫ్.ఎ.క్యూ) కూడా ప్రదర్శిస్తారు. ఈ విషయాలను గూర్చి ఆర్.బి.కెలు గ్రామాల్లో రైతులకు తెలియజేయాలి. వరి పంట విషయంలో ధాన్యం కొనుగోళ్ళను వారు రైతుల పొలాల వద్దే ఎఫ్.ఎ.క్యూ ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోళ్ళు చేపడతారు. అందుకని రైతుల రిజిస్ట్రేషన్ పక్కాగా జరగాలి. కళ్ళాల వద్దే ధాన్యం సేకరించడం కోసం ఏ రోజు వస్తారన్నది తెలియపరుస్తూ, ఈ-పంట నమోదుతో పాటు ఆర్.బి.కెలలో వి.ఎ.ఎ.లచే రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు కూపన్లు జారీ చేస్తారు. ఎక్కడా మాన్యువల్ సర్టిఫికెట్లు అంగీకరించరు. కాబట్టి ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరి.

## వివిధ పంటలలో ఎఫ్.ఎ.క్యూ ప్రమాణాలు:

**వరి (ధాన్యం):** దీనిని గ్రేడ్ -ఎ మరియు కామన్ గ్రేడ్‌గా విభజిస్తారు. తేమ శాతం 17, కేళీలు 6 శాతం, వడలిపోయిన, కుంచించుకుపోయిన, అపరిపక్వ గింజలు 3 శాతం, పాడైపోయినవి, రంగువెలిసినవి, మొలకెత్తినవి, పురుగుపట్టినవి 5 శాతం, ఇతరత్ర పదార్థాలు ( సేంద్రియ మరియు నిరింద్రియ) 1 శాతం మించకుండా ఉండాలి. ధాన్యం శుభ్రంగా, పొడిగా, రంగు మరియు పరిమాణంలో ఒకేరకంగా, బూజులు, పురుగులు పట్టనివై చక్కటి పోషకవిలువలు కలిగి, ఎటువంటి చెడువాసన లేకుండా ఉండాలి.

**మొక్కజొన్న:** మొక్కజొన్న గింజలు పొడిగా, పరిపక్వత చెంది, ఆకారం, రంగులల్లో ఒకే విధంగా ఉండాలి. ఈ గింజలు తీపిగాను, ధృడంగాను, శుభ్రంగాను, కలుపుమొక్కల విత్తనాలతో కలుషితం కాకుండా, బూజులు మరియు పురుగులు లేకుండా చెడువాసన లేకుండా ఉండాలి. తేమ 14 శాతం, పురుగుపట్టిన గింజలు 1 శాతం, వడలిపోయిన అపరిపక్వ గింజలు 3 శాతం, కొద్దిగా పాడైపోయిన రంగు వెలసిన గింజలు 4.5 శాతం, పాడైపోయిన గింజలు 1.5 శాతం, ఇతర పంటల గింజలు 2 శాతం, ఇతర పదార్థాలు 1 శాతం మించకుండా ఉండాలి.

**వేరుశనగ:** వేరుశనగలోని జిన్ని మరియు బోల్డ్ రకాలలో నాణ్యత ప్రమాణాలు.. తేమ శాతం 8, సెలింగ్ (కెర్నల్స్ /పాడ్స్) 70 మరియు 65 శాతం కంటే ఎక్కువ,ఇతర రకాల కాయలు 4 శాతం, వడిలిపోయిన, అపరిపక్వమైన గింజలు 4 శాతం, కొద్దిగా పాడైపోయిన గింజలు 2 శాతం, ఇతర అస్వచ్ఛ పదార్థాలు 2 శాతం మించకుండా ఉండరాదు.

**ప్రత్తి:** ప్రత్తి పండించిన నిజమైన రైతులు మాత్రమే కొనుగోలు కేంద్రాలకు రావలెను. ప్రత్తిని బాగా ఆరబెట్టి శుభ్రపరచి

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



తీసుకురావలెను. తేమ 8 శాతం మించరాదు. 8 శాతం మించితే ధర తగ్గుతుంది. 12 శాతం మించి ఉంటే ప్రత్తిని సి.సి.ఐ వారు కొనుగోలు చెయ్యరు. ప్రత్తి పింజ పొడవు 29.50 మి.మి. నుండి 30.50 మి.మి. వరకు ఉండవలెను. మైక్రోనెయిర్ విలువ 3.5 నుండి 4.3 వరకు ఉండవలెను. వర్షం వలన తడిసిన ప్రత్తి ఉండకూడదు. దుమ్ము, దుళ్ళి, చెత్తా చెదారం, గుడ్డిప్రత్తి, రంగుమారినా, పురుగుపట్టిన ప్రత్తి కాయలు ఉండరాదు. కౌడు ప్రత్తి, ముడుచుకుపోయిన ప్రత్తిని, మంచి ప్రత్తితో కలుపరాదు.

## రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు:

రైతన్నలకు కనీస గిట్టుబాటు ధర లభించాలని తొలసారిగా ధరల స్థిరీకరణ నిధిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి, గతంలో ఎన్నడూ లేని విధంగా చెప్పినదానికి కన్నా మిన్నగా రూ.3,300 కోట్లతో జొన్న, మొక్కజొన్న, అరటి, ఉల్లి, పసుపు తదితర పంటలను ప్రభుత్వం కొనుగోలు చేసింది. ధాన్యం కొనుగోలు కొరకు మరో రూ.11,500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించింది. రైతుకు మధ్యదళారీల బెడద, రవాణా ఖర్చు లేకుండా ఈ ఖరీఫ్ నుండి రైతు భరోసా కేంద్రాలలోనే పండిన పంటలను కొనుగోలు చేస్తుంది. అందుకే ప్రతీ రైతు భరోసా కేంద్రాన్ని కొనుగోలు కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించింది. అదేవిధంగా ధాన్యాన్ని కళ్ళం దగ్గరే కొనుగోలు చేపట్టి, కొనుగోలు చేసిన 10 రోజులల్లోనే చెల్లింపులు చేయనుంది. కొనుగోలు ప్రక్రియలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇస్తోంది. మద్దతు ధరలనేవి కేవలం ప్రభుత్వం నుండి లభించే సాయమే కాక రైతుల మధ్య పోటీని నెలకొల్పేవిగా ఉండాలన్నది ప్రభుత్వ ధ్యేయం.

## కార్యాచరణ ప్రణాళిక:

ఏ పంటల వేస్తే బాగుంటుంది? ఎంత ఆదాయం వస్తుంది? ఆర్.బి.కెల ద్వారా ఏ పంటలు సేకరిస్తామన్నది రైతులకు ముందుగానే చెప్పాలి. ఆ తర్వాత కచ్చితంగా ధరలు వచ్చేలా చూడాలి. సాగు నీటి సరఫరాను దృష్టిలో ఉంచుకుని, రైతులకు అవగాహన కల్పించాలి. స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలను ఇందులో భాగస్వాములను చేయాలి. ఈ దిశగా ఇప్పటికే సలహా కమిటీలు కూడా ఏర్పాటయ్యాయి. ప్రతీ పంట ఈ-మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్‌కు అనుసంధానం కావాలి. బయటి మార్కెటింగ్‌లోనూ అవకాశం కల్పించాలి. బహిరంగ మార్కెట్‌లో పంటల కొనుగోలుదారుల (వ్యాపారుల) వివరాల సమాచారాన్ని ఈ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఆర్.బి.కెకు అనుసంధానం చేయాలి.

ఎఫ్ఏక్యూ (ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ) కంటే తక్కువ నాణ్యతతో సేకరించే బియ్యాన్ని (నూకలు) రవ్వ, పిండి తదితర అవసరాలకు వినియోగించుకునే విషయం పరిశీలించాలి. పంటల ఉత్పత్తి సేకరణకు సంబంధించి విధి విధానాల్ని ఖరారు చేయాలి. మార్కెటింగ్ విభాగం (మార్క్‌ఫెడ్) గ్రామాల్లో రైతుల నుంచి 30 శాతం ఉత్పత్తులు కొనుగోలు చేయడంతో పాటు మిగిలిన 70 శాతం ఉత్పత్తులు కూడా అమ్ముడుపోయేలా చూడాలి. ఆర్.బి.కెల వద్ద ముందుగానే రైతుల పేర్లు నమోదు చేసుకుని.. మొక్కజొన్న, సజ్జలు, జొన్నలు, రాగులు, చిరుధాన్యాలు, వేరుశనగ, ప్రత్తి, కందులు, పెసలు, మినుములు వంటి మొత్తం 10 రకాల పంటల సేకరణ చేపడతారు. మొత్తం 3 వేల కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరగనుంది.

## మద్దతు ధర ఇవ్వాల్సిందే : సమీక్షలో సి.ఎం.

వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళు, మద్దతు ధరలపై సమీక్షలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీవై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు "ఈ ఖరీఫ్‌లో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవడంతో సాగు విస్తీర్ణం పెరిగింది. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కొరత లేకపోవడంతో, వ్యవసాయ ఉత్పత్తులు కూడా గణనీయంగా పెరుగుతాయని భావిస్తున్నాం. ఈ నేపథ్యంలో వ్యవసాయ ఉత్పత్తుల సేకరణలో ఏ ఒక్క రైతు నష్టపోకుండా చూడాలి. రైతుల ఉత్పత్తులకు మార్కెట్‌లో పోటీ ఏర్పడాలి. తద్వారా రైతులకు మెరుగైన ధర రావడమే ప్రధాన లక్ష్యంగా చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం అవసరమైతే ప్రభుత్వం ఆర్.బి.కెల ద్వారా కొనుగోలు చేసి, మార్కెట్‌లో పోటీ ఏర్పడేలా చేస్తుంది. ఈ ఏడాది కూడా రూ.3,300 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు (వాల్యూ యాడెడ్) ఫుడ్ ప్రాసెసింగ్ వంటి చర్యల ద్వారా రైతులకు మరింత మేలు చేయాలి. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాదని రైతులు బెంగ పెట్టుకోవాల్సిన అవసరమే లేదు. పంటలకు ముందుగానే కనీస మద్దతు ధరలు (ఎం.ఎస్.పి.) ప్రకటిస్తాం" అని పేర్కొన్నారు.



"చీడపీడలపై మీ సందేహాలను 8331056028 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# రైతాంగం సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయమిషన్

రాష్ట్రంలో రైతులకు స్నేహపూర్వకంగా లేని విధాన నిర్ణయాలు, అధిక పెట్టుబడి, అసంఘటిత వ్యవసాయ ఉపకరణాల సరఫరా, పంటలకు తగిన గిట్టుబాటు ధర లభించక ప్రకృతి విపత్తుల సమయంలో సమయానికి పెట్టుబడి సాయం అందక అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న రైతు సమస్యల నుంచి విముక్తులను చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్' ఏర్పాటు చేసింది. దీనికి గౌ॥ ముఖ్యమంత్రి వర్యులు చైర్మన్‌గా, శ్రీ యం.వి.ఎస్. నాగిరెడ్డి గారు వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. వీరితోపాటు వ్యవసాయ మరియు మార్కెడింగ్, రెవిన్యూ, నీటిపారుదల, విద్యుత్తు, పశు సంవర్థక మరియు మత్స్యశాఖ మంత్రులు మరియు అ శాఖల కార్యదర్శులు, 10 మంది వివిధ సంస్థల ప్రతినిధులు మరియు రైతులు సభ్యులుగా ఉంటారు. అత్యున్నత స్థాయి విధాన నిర్ణయక సలహా సంస్థ (పాలసీ అడ్వైజరీ బాడీ)గా 2019, జూలై నెలలో జి.ఓ.యమ్.ఎస్.నెం. 57 ద్వారా ఏర్పాటైన వ్యవసాయ మిషన్, వ్యవసాయ సంస్థలకు మరియు రైతులకు మార్గనిర్దేశం చేస్తూ రైతు సాధికారతను పొందటము కొరకు ఒక ఉన్నత స్థాయి వేదికను అందించటం దీని ప్రధాన లక్ష్యం.



రాష్ట్ర వ్యవసాయ మిషన్
వైస్ చైర్మన్
శ్రీ ఎం.వి.ఎస్. నాగిరెడ్డి

**లక్ష్యాలు:**

- పంటల ఉత్పత్తి మరియు మార్కెటింగ్ అవాంతరాలను నివారించడానికి వ్యవసాయ-వాతావరణ మండలాల కోసం ప్రాంతీయ పంట ప్రణాళికను సూచించడం.
- వర్షాధార వ్యవసాయము, వాతావరణ అంచనాలు/వాతావరణ మార్పు మరియు వనరుల స్థిరమైన వినియోగాన్ని పరిగణనలోనికి తీసుకొని తక్కువ ఖర్చుతో మరియు స్థిరమైన మార్గాలలో ఆహార భద్రత వైపు అందించడం.
- పర్యావరణ స్నేహపూర్వక సాంకేతిక పరిజ్ఞానాలకు క్రమంగా మారడం.
- నీటి వనరుల సృష్టి నుండి/నీటి బడ్జెట్ సమగ్ర పద్ధతిలో క్షేత్రస్థాయిలో ఉపయోగించడం వరకు నీటిపారుదల గొలుసు అభివృద్ధికి 'ఎండ్ టు ఎండ్ విధానాన్ని' సూచించడం.
- ప్రైవేటు రుణదాతల బారి నుండి విముక్తి పొందటానికి కౌలు రైతులకు సంస్థాగత రుణాన్ని అందించడం.
- వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను నియంత్రించే యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంలో ప్రభుత్వానికి సహాయం చేయడం.
- మార్కెట్ కమిటి/సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లేదా ఇతర ఏజెన్సీల ద్వారా ఎక్కువ మొత్తంలో పంట ఉత్పత్తులను కొనుగోలు చేసి మధ్య దళారీలను నిర్మూలించడంలో సలహాలివ్వడం.
- అగ్రో ప్రాసెసర్లు, మార్కెటర్ల మరియు రైతులను వేదిక పైకి తెచ్చి రైతుల ఉత్పత్తులకు మంచి ధర లభించేటట్లు చేయడంలో ప్రభుత్వానికి తోడ్పడడం.
- రైతుల సంక్షేమం కోసం వ్యవసాయ వ్యయాలు మరియు ధరల కమిషన్ (CACP) మరియు రాష్ట్ర ప్రభుత్వం మధ్య అనుసంధానంగా వ్యవహరించడం.

**ఇంతవరకు అందించిన విశిష్ట సేవలు :**

- రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా, ప్రభుత్వ రంగ బ్యాంకుల మరియు సహకార బ్యాంకుల ద్వారా పంట రుణాలు, పంటల బీమా విపత్తు సమయంలో ఇచ్చే పెట్టుబడి రాయితీ, కౌలు రైతులు, భూమి యాజమాని హక్కులు భంగం కలగకుండ, పంట సాగుదారుల హక్కు కార్డు (CCRC)ల ద్వారా పొందడానికి వీలుగా ఏ.పి. పంట సాగు దారుల హక్కు చట్టం-2019 తేవడంలో ప్రధాన పాత్ర పోషించింది.
- దీని వలన ఈ సం॥ ఇప్పటి వరకు పంట సాగుదారుల హక్కు కార్డుల పొందిన 30,000 కౌలు రైతులు రూ.115 కోట్ల బ్యాంకు రుణాలను పొందారు.
- రైతులకు అవసరమైన ఉపకరణాలు నాణ్యతను పరీక్షించి నాణ్యమైన వాటినే సరఫరా అయ్యేటట్లు చూడటానికి, ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్స్ (Integrated Agri Labs) ఏర్పాటు చేయడంలో తగిన సూచనలు చేసింది.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



- వై.యస్.ఆర్.రైతు భరోసా మరియు పి.యం.కిసాన్ పథకము అమలులో తగిన మార్పులు సూచన చేస్తూ, ప్రతీ రైతు కుటుంబానికి సం॥రానికి రూ. 12,500/- నుంచి రూ. 13,500/- పెంచడంలో ప్రధాన పాత్ర పోషించడం జరిగింది.
- ప్రతీ రైతు కుటుంబానికి రూ. 12,500 నుంచి 13,500/- పెంచడం వలన (అనగా అదనంగా రూ. 1,000/-) 2019-20 సం.లో 46.69 లక్షల మరియు 2020-21 సం॥లో 49.43 లక్షల రైతు కుటుంబాలకు అదనంగా రూ. 466.90 కోట్లు మరియు రూ. 494.3 కోట్లు లబ్ధి చేకూర్చడంలో తోడ్పడింది.
- పశ్చిమగోదావరి జిల్లా, పెదవేగిలో గల అయిల్‌పామ్ యూనిట్‌లో రైతులకు అయిల్ రికవరీలో నష్టం జరగకుండా, కమిటి పర్యవేక్షణలో యూనిట్ నడవటానికి సిఫారసు చేసి, కమిటి నియమింప చేసింది.
- వ్యవసాయ మార్కెటింగ్ ఇంటలిజన్స్ వ్యవస్థను బలోపేతానికి ప్రభుత్వానికి సూచించింది.
- చిరుధాన్యాలు (కొర్ర, ఆండ్రుకొర్ర, అరికలు, వరిగ/సామ), పసుపు, ఉల్లి, బత్తాయి, మరియు అరటి పంటలకు కనీస మద్దతు ధర ఈ క్రింది విధంగా నిర్ణయించడములో సూచనలు చేయడం జరిగింది.

| | | | |
|---|---|---|---|
| 1. | కొర్ర/అండ్రుకొర్ర, వరిగ/సామ | -రూ. | 2,500/- క్వి. |
| 2. | పసుపు | -రూ. | 6,850/- క్వి. |
| 3. | ఉల్లి | -రూ. | 770/- క్వి. |
| 4. | మిరప | -రూ. | 7,000/- క్వి. |
| 5. | బత్తాయి | -రూ. | 1,400/- క్వి. |
| 6. | అరటి | -రూ. | 800/- క్వి. |

దీనివలన ముఖ్యంగా రూ. 342 కోట్లు విలువ గల 49,919 మె.టన్నుల పసుపును మద్దతు ధరకు కోనుగోలు చేసి 26,800 మంది రైతులకు లబ్ధి చేకూర్చింది.

- చిరుధాన్యాలు మరియు పప్పుధాన్యాలు ఉత్పత్తి మరియు మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపరచడానికి మిల్లెట్ బోర్డు మరియు పల్సెస్ బోర్డుల ఏర్పాటు దిశగా సూచనలు చేసింది.
- ధరల స్థిరీకరణ నిధి రూ. 3,000 కోట్లును తగిన విధంగా ఖర్చు చేయడానికి వ్యవసాయ మిషన్ సమావేశాల ద్వారా పలు సూచనలు చేసింది.
- ప్రత్తి రైతుల నుంచి వచ్చిన వినతులను విచారించి, ప్రత్తి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన చోట ఏర్పాటు చేయుటకు మార్కెటింగ్ మరియు కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఏర్పాటు చేయడములో తోడ్పాటు అందించింది.
- అక్టోబరులో జరిగిన వ్యవసాయ మిషన్ సమావేశం రాష్ట్రంలో రైతుభరోసా కేంద్రాల ఏర్పాటు నిర్ణయంలో ప్రధానపాత్ర పోషించి, తదనుగుణంగా 10,641 రైతు భరోసా కేంద్రాలను 30.05.2020 తేదీన ప్రతీ గ్రామములో ఏర్పాటయ్యేలా చేసింది.

ఈ రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ సం॥ విత్తన విక్రయాలు గ్రామాల్లో సరఫరా చేయడం వలన రైతులు రోజుల తరబడి విత్తనాల కోసం మండల కేంద్రాల్లో లేదా విక్రయ కేంద్రాల వద్ద నిరీక్షించకుండా గ్రామములోనే సరఫరా చేసింది.

గత ఖరీఫ్‌లో 12,96,269 మంది రైతులకు రూ. 171.67 కోట్ల సబ్సిడిలో వివిధ రకాలైన విత్తనాలను సరఫరా చేయడము జరిగింది. సుబాబుల్, సరుగుడు, జామాయిల్ తోటల్ని పండించే రైతుల మార్కెటింగ్ సమస్యలపై అధ్యయనానికి కమిటి ఏర్పాటుకు నిర్ణయించి, కమిటి ఏర్పరచి వాటిపై అధ్యయనానికి తోడ్పాటు అందించింది.

వ్యవసాయ సంబంధిత విశ్వవిద్యాలయాలల్లో సమూల మార్పుల తేవడానికి వ్యవసాయ కౌన్సిల్ ఏర్పాటుకు ప్రతిపాదనను చేశారు.



"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# ఫుడ్ ప్రాసెసింగ్‌పై 8 ఒప్పందాలు

రైతులు ఎదుర్కొంటున్న ఏడెనిమిది ప్రధాన పంటలకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ చేయాల్సిందిగా ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాల్లో అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని స్పష్టం చేశారు ఫుడ్ ప్రాసెసింగ్‌పై ఇటీవలే సిఎం సమక్షంలో క్యాంపు కార్యాలయంలో నెదర్లాండ్స్ ప్రభుత్వం, వివిధ సంస్థలు, కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది అవగాహన ఒప్పందాలు చేసుకుంది. ఈ సందర్భంగా ఫుడ్ ప్రాసెసింగ్‌పై సిఎం శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు సమీక్షిస్తూ మాట్లాడారు.

**వివరాలు :**

## అవగాహనా ఒప్పందాలు :

- అరటి పంటకు సంబంధించి ఎన్ఆర్‌సీ బనానా తిరుచ్చితో ఒప్పందం చేసుకున్నారు. కొత్త మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ప్రమోషన్‌తో పాటు క్వాలిటీ టెస్టింగ్ ల్యాబొరేటరీలపై వారు పనిచేస్తారు.
- అరటి సహా పండ్లు, కూరగాయల ఫుడ్ ప్రాసెసింగ్‌పై పూణెకు చెందిన ఫ్యూచర్‌టెక్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం చేసుకున్నారు. కంపెనీ సీఈవో అజిత్ సోమన్ ఈ సందర్భంగా సాంకేతిక పరిజ్ఞానం (వాక్యూమ్ టెక్నాలజీ)పై సిఎంకు వివరాలు అందించారు.
- టామాటా, అరటి ప్రాసెసింగ్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పనపై బిగ్ బాస్కెట్‌తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. కంపెనీ జోనల్ హెడ్ కె. రామచంద్ర కిరణ్ ఎంవోయూపై సంతకాలు చేశారు.
- మామిడి, చీనీ, మిరప వంటి పంటల ప్రాసెసింగ్‌పై ఐటిసీతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. కంపెనీ వైస్ ప్రెసిడెంట్ జి. కృష్ణకుమార్ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు.
- లారెన్స్ డేల్ ఆగ్రో ప్రాసెసింగ్ (లీప్) కంపెనీ సీఈఓ విజయ రాఘవన్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఉల్లి ప్రాసెసింగ్‌పై దృష్టి పెట్టనున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది.
- ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్‌లో అత్యంత కీలకమైన ఇంటీరియల్ ఆర్కిటెక్చర్, డిజైన్, ప్యాకేజింగ్, కంటైనర్ల అంశాలపై నెదర్లాండ్స్ ప్రభుత్వంతో ఏపీ ఒప్పందం కుదుర్చుకుంది. వీడియో కాన్ఫరెన్స్‌లో న్యూఢిల్లీ నుంచి భారత్‌లో నెదర్లాండ్స్ అంబాసిడర్ మార్టెన్‌వాన్ డెన్ బెర్గ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నెదర్లాండ్స్ ప్రతినిధి శాన్నీ గీర్డినా క్యాంపు కార్యాలయంలో పాల్గొన్నారు.
- రొయ్యలు, చేపల పెంపకంలో టెక్నాలజీ, మార్కెటింగ్ తదితర అంశాలపై ఐఎఫ్‌బీతో ఏపీ ఒప్పందం కుదుర్చుకుంది.
- రొయ్యలు, చేపల ఎగుమతి, రిటైల్ మార్కెటింగ్‌పై అంపైర్ కంపెనీతో ఎంవోయూ చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏపీ ఫుడ్ కార్పోరేషన్ సీఈఓ శ్రీధర్‌రెడ్డి, మత్స్య శాఖ కమీషనర్ కె. కన్నబాబు సంతకాలు చేశారు.
- ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కె. కన్నబాబు, ఎ.పి. అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ శ్రీ ఎం.వి.ఎస్. నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా. పూనం మాలకొండయ్య, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ఈ-క్రాప్ బుకింగ్

రైతులు తాము సాగుచేసే వివిధ పంటల వివరాలను ఒక దగ్గర నమోదు చేసి, ఎవరైతే అసలు సాగుదారు ఉంటారో వారికే ప్రభుత్వం ద్వారా అమలయ్యే వివిధ సంక్షేమ పథకాలు అందచేయాలనే ఉద్దేశ్యంతో ఈ నమోదు ప్రక్రియ నంతటిని ఒక యాండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్ అప్లికేషను ద్వారా నమోదు చేయటం మొదలయ్యింది. ఈ ప్రక్రియ 2017 నుండి అమలులో ఉన్నప్పటికి ఆ సమాచారాన్ని గత రబీ పంట కాలం నుండి మాత్రమే పూర్తి స్థాయిలో వినియోగించటం జరుగుతుంది.



ఈ పంటలో నమోదయిన సమాచారమే వాస్తవ సాగుదారుని గుర్తించి నమోదు చేస్తున్నాం. ఈ సమాచారమే రైతులకు సంబంధించిన పంటల కనీస మద్దతు ధరపై కొను గోళ్ళు చేయటానికి, బ్యాంకు నుండి పొందిన పంట ఋణాలకు సున్నావడ్డీ వర్తింపు, తుఫాను, కరువుల వల్ల దెబ్బతిన్న పంటలకు ఇచ్చే పెట్టుబడి సహాయం, పంటల బీమా వర్తింపు మొదలగు వాటికి ప్రామాణికంగా తీసుకొనబడుతుంది.

ఈ పంటల నమోదు ప్రక్రియలో రైతులు వారు సాగు చేయు పంటల రకాలతో బాటుగా విత్తిన తేదీని కూడా నమోదు చేయటం వల్ల ఆయా గ్రామాల్లో ఏ పంట ఎప్పుడు కోతకు వస్తుందనే సమాచారం ఆధారంగా పంటల కొనుగోలు కార్యక్రమాన్ని ప్రణాళిక చేసుకోవటానికి వీలు ఉంటుంది.

ఈ పంటల నమోదు ప్రక్రియ వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారుల జాయింట్ అజమాయిషీ ప్రకారం జరుగుచున్నప్పటికీ దీనిలో కొన్ని పరిమితులు ఉన్నందువలన ఇతర వివాదస్పద భూములలో రైతులు సాగు చేస్తున్నట్లైతే వాటిని ఒక్క వ్యవసాయ అధికారుల అజమాయిషీతోనే నమోదు చేయటం జరుగుతుంది. ఈ నమోదు ప్రక్రియ వ్యవసాయ పంటలకు ఖరీఫ్, రబీ మరియు వేసవి పంట కాలములలో విడివిడిగా నమోదు చేయటం జరుగుతుంది. అంటే మే మాసం నుండి సెప్టెంబరు మాసము వరకు విత్తుకొన్న పంటలను ఖరీఫ్ పంటగాను, అక్టోబరు నుండి ఫిబ్రవరి మాసం వరకు విత్తుకొన్న పంటలను రబీ పంటగాను మార్చి నుండి ఏప్రియల్ మాసం వరకు విత్తుకొన్న పంటలను వేసవి పంటగాను నమోదు చేస్తారు. అలాకాకుండా హార్టికల్చరు (ఉద్యాన పంటలను) సీజనుతో సంబంధం లేకుండా సంవత్సరం పొడవుగా నమోదు చేస్తారు.



వ్యవసాయ పంటలను ఆ పంటకాలం పూర్తి అయిన వెంటనే సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో నమోదయిన రైతు వారి జాబితాను ప్రదర్శించి వారి అభ్యంతరాలను స్వీకరించి క్షేత్ర స్థాయిలో నిర్ధారించి తగు సవరణలు చేసి అత్యంత పారదర్శకంగా ఈ-క్రాపు సమాచారాన్ని పొందుపరచటం జరుగుతుంది.

అయితే ఈ సమాచారం పూర్తిస్థాయిలో ఆశించిన ఫలితాలు రైతులకు అందాలంటే రైతులు తాము స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ పేరు నమోదు చేసుకొనేటట్లు చూసుకోవలసిన బాధ్యత కూడా తాము వహించవలసి ఉంది.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056150 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# ఆర్.బి.కె.ల్లో ప్రదర్శనా క్షేత్రాలు - బహుళజాతి కంపెనీల చేయూత

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటిసారిగా వివిధ రకాల బహుళజాతి పురుగుమందులు మరియు ఎరువుల కంపెనీల వారు, వారి క్రొత్తరకాల ఉత్పత్తులను, రైతులకు పరిచయం చేయడానికి, ఆ ఉత్పత్తులను ఉచితంగా సరఫరా చేసి, రైతులను ఆదరించడానికి సామూహిక ప్రదర్శనా క్షేత్రాలు (క్లస్టర్ డెమోస్) ఏర్పాటు చేయడం జరిగినది. తద్వారా రైతులకు క్రొత్త రకాల ఉత్పత్తులపై అవగాహన పెంచడం, తక్కువ ఖర్చుతో, అధిక దిగుబడులు పొందేలా వారిని ప్రోత్సహించడం జరిగినది. ఈ ప్రదర్శనా క్షేత్రాలను జాతీయ ఆహార భద్రతా మిషన్ (NSFM) పథకం ద్వారా వ్యవసాయ శాఖ సిబ్బందితో పాటు, బహుళ జాతి కంపెనీల ప్రతినిధులు కలిసి నిర్వహిస్తారు.

ఈ ప్రదర్శనా క్షేత్రాలను ప్రతి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాల ద్వారా, వ్యవసాయ శాఖలోని గ్రామ వ్యవసాయ సహాయకులు (వి.ఎ.ఎ.), గ్రామ విస్తరణాధికారులు, మండల వ్యవసాయ అధికార్లతో పాటు, బహుళజాతి కంపెనీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యవేక్షణలో ఎన్.ఎఫ్.ఎస్.ఎమ్ ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు చేసాం. ఈ క్షేత్రాలలో వివిధ పంటలలో రైతులు చేపట్టని సాంకేతిక పరిజ్ఞానాన్ని వారి పొలంలో చేపట్టి దిగుబడి పెంచేలా చర్యలు తీసుకుంటారు. దీనితో పాటు వివిధ పంటలలో మెళకువలను అవగాహన కార్యక్రమాల ద్వారా గ్రామంలోని రైతు లందరికి వీటి ద్వారా ప్రయోజనం కలుగుతున్నది.

ఇప్పటివరకు బహుళ జాతి పురుగుమందుల మరియు ఎరువుల కంపెనీలు, కార్టివా అగ్రిసైన్స్ (డ్యూపాంట్), ఇన్‌సెక్టిసైడ్ ఇండియా లిమిటెడ్, యు.పి.ఎల్ లిమిటెడ్, క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్, లోటస్ బయోటెక్, ఇండోఫిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, బేయర్ క్రాప్ సైన్స్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, అదాము, సుదర్శన్ ఫామ్ కెమికల్స్, నిచినో ఇండియా లిమిటెడ్, స్పాల్ కార్పోరేషన్ లిమిటెడ్, సుమటోమో కెమికల్స్ ఇండియా లిమిటెడ్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, మార్గోబయో కంట్రోల్స్ లిమిటెడ్, సైన్స్, పారిజాత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఏషియన్ క్రాప్ కేర్, మహాధన్, వెలాగ్రో, సల్ఫర్‌మిల్స్ లిమిటెడ్, ఐ.ఐ.ఎల్. రాష్ట్రంలో గల అన్ని జిల్లాల్లోను, ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు చేయడం జరిగినది.




వరి, అపరాలు, మొక్కజొన్న, ప్రత్తి, కంది, వేరుశనగ మరియు చిరుధాన్యాల పంటలలో, 13 జిల్లాల్లోను ఇప్పటివరకు 8100 ఎకరాలలో అవసరమైన పురుగుమందులను, సూక్ష్మపోషక పదార్ధాలను, ఎరువులను సరఫరా చేయడం జరిగినది. ఒక్కో ప్రదర్శనా క్షేత్రం, 50 ఎకరాల పంటల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడతాయి. ఈ ప్రదర్శనా క్షేత్రాల్లో ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులు పాల్గొనడం వలన, వివిధ ప్రసార సాధనాల ద్వారా ఈ ప్రదర్శనా క్షేత్రాలకు విస్తృత ప్రచారం కల్పించబడినది. రైతులు వాళ్ళ పొల్లాల్లోనే ఈ క్షేత్రాలు ఏర్పాటు చేయడం వలన క్రొత్త పద్ధతులను వాళ్ళు స్వయంగా చూడటం, వాటి ఆచరణలో మంచి నమ్మకం ఏర్పడుతుంది.

ఈ ప్రదర్శనా క్షేత్రాలు భవిష్యత్తులో కూడా బహుళజాతి కంపెనీల ఆధ్వర్యంలో, వారి సామాజిక బాధ్యత నిధుల ద్వారా ఏర్పాటు చేయగలిగితే, కంపెనీల క్రొత్త ఉత్పత్తులకు విస్తృత ప్రచారంతో పాటు, రైతులందరికీ, ఆధునిక సాంకేతిక పద్ధతుల మీద, త్వరితగతిన అవగాహన కలుగుతుంది. తద్వారా తక్కువ ఖర్చుతో, అధిక దిగుబడులు పొందగలుగుతారు.

జాతీయ ఆహార భద్రతా మిషన్ క్రింద 2020-21వ సంవత్సరంలో ఆంధ్రప్రదేవ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో వరి, అపరాలు, మొక్కజొన్న, చిరుధాన్యాల పంటలు, నూనెగింజల పంటలు మరియు ప్రత్తి పంటలలో 3209 సామూహిక ప్రదర్శనా క్షేత్రాలను నిర్వహించాలని సంకల్పించడం జరిగినది. వరి పంటలలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనంతపురం, కడప జిల్లాలో 614, అపరాలలో 13 జిల్లాల్లోనూ 1695, విజయనగరం, పశ్చిమగోదావరి, గుంటూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో మొక్కజొన్న పంటలో 279, విశాఖపట్నం, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, కడప,

అనంతపురం, కర్నూలు జిల్లాల్లో చిరుధాన్యాల పంటలలో 368, వేరుశనగ పంటలో 84 రాయలసీమ జిల్లాల్లో 135, ప్రత్తిలో శ్రీకాకుళం, విజయనగరం, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లాల్లో 118 క్షేత్రాలను ఏర్పాటు చేయ సంకల్పించారు. వీటిలో ఖరీఫ్ పంట కాలంలో 1764, రబీలో 1445 క్షేత్రాలను నిర్వహిస్తారు. ఈ ప్రదర్శనా క్షేత్రములలో రైతులకు 50 శాతం రాయితీతో యంత్ర పరికరాలు, సూక్ష్మపోషకాలు, నాణ్యమైన విత్తనాల, పురుగుమందులు మొదలగునవి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వారి పొలాల్లోనే ఉత్తమ వ్యవసాయ మరియు యాజమాన్య పద్ధతులను అనుసరింపచేయడం ద్వారా మరియు పలురకాల ఇన్‌పుట్స్ ని 50 శాతం రాయితీతో రైతులకు అందచేయడం ద్వారా సాగుబడి ఖర్చును తగ్గించుతూ పంట ఉత్పాదకతను పెంచడం జరుగుతున్నది. అలాగే పంట కాలం చివరిలో ఫిల్డ్ డే ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రదర్శనా క్షేత్రాలలోని రైతులు ఆచరించిన పద్ధతులు, వాడిన ఇన్‌పుట్స్



వల్ల ఉత్పాదకత ఎలా పెరిగినదో మిగిలిన రైతులు కూడా తెలుసుకొని వారి పొలాలలో ఆచరించడం జరుగుతుంది.

# వైఎస్ఆర్ యాప్




గౌ॥ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు మే 30, 2020 న 10,641 రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రాల కార్యకలాపాలను మరియు పనితనమును గమనించడానికి ఒక చరవాణి అప్లికేషనును తయారు చేయబడినది. ఈ యాప్‌ను వైఎస్ఆర్ యాప్‌గా నామకరణం చేశారు. అనగా దిగుబడి, సుస్థిరత సంస్కరణలు వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకతగా ఈ యాప్‌ను సూచించారు.

## వైఎస్ఆర్ యాప్ యొక్క లక్షణాలు :

**ఆర్‌బికేను రిజిష్టరు చేయుట :** ఆర్‌బికేల సమగ్ర సమచారమును గమనించుట/సంగ్రహించుట. ఆర్‌బికె చిరునామా, ఆర్‌బికె కట్టడం, సిబ్బందిసమాచారము మరియు బ్యాంకు అకౌంట్ నెంబరు వివరాలు మొ॥నవి.

**ఆర్‌బికె ఆస్తికి మార్గదర్శిని :** ఆర్‌బికెలకు ఉన్న వస్తు సామాగ్రి వివరములు డిజిటల్ స్టాక్ రిజిష్టరులో పొందుపరుస్తారు.

**ఆర్‌బికె కార్యకలాపాలకు మార్గదర్శిని :** రాష్ట్ర స్థాయిలో శాఖాధిపతి మరియు జిల్లా స్థాయిలో జిల్లా వనరుల కేంద్రము పనులను ఆర్‌బికెలకు కేటాయిస్తారు. రాష్ట్రస్థాయి శాఖాధిపతి ఈ-పంట నమోదు, మట్టి నమూనాల సేకరణ, డా. వైఎస్ఆర్ పొలంబడి, పంట కోత ప్రయోగాలు మరియు క్షేత్ర ప్రదర్శనలు మొ॥గు వాని మీద ఆదేశిస్తారు. విషయ నిపుణులు మరియు శాస్త్రవేత్తలను సంప్రదించి జిల్లా ఫీడ్ బ్యాక్ మరియు అవసరమును బట్టి జిల్లా వనరుల కేంద్రము పనులను కేటాయించి పర్యవేక్షిస్తారు.

**ఫీడ్‌బ్యాక్ (అభిప్రాయం) :** క్షేత్ర స్థాయిలో పనిచేసే వారి ఫీడ్‌బ్యాక్‌ను ప్రత్యేకమైన అంశముల మీద తీసుకుంటారు. ఈ యాప్ పై నుండి క్రిందకు సమాచారమునకు (కార్యక్రమాల కేటాయింపు) మరియు క్రింది నుండి పైకి సమాచారమునకు (ఫీడ్‌బ్యాక్) అనుమతిస్తుంది. పంట ఆరోగ్యము, ఉత్పాదకాల లభ్యత, రైతులకు శిక్షణ మొ॥లగు అవసరాల మీద ఫీడ్‌బ్యాక్‌ను ఆర్‌బికె నుండి తీసుకోవడం జరుగుతుంది.

**సర్వే పోల్ :** ఈ యాప్‌లో ఉన్న సర్వే సెక్షన్ సిబ్బంది యొక్క అభిప్రాయములు మరియు ఆలోచనలను ఎంపిక చేసిన విషయముల మీద క్షేత్ర స్థాయిలో నిజానిజాలను తెలుసుకోవడానికి సహకరిస్తుంది. **ఆర్‌బికే పనితీరు :** ఆర్‌బికెల పనితీరును బట్టి వీటిని 3 తరగతులుగా వర్గీకరి స్తారు. అనగా బాగా పనిచేసేవి, మధ్యస్థంగా పనిచేసేవి, సరిగా పనిచేయనివి. ఈ వర్గీకరణ ప్రత్యేకమైన ఆర్‌బికెల మీద దృష్టిపెట్టి తద్వారా లక్ష్యాన్ని సాధించడానికి, వాటి పనితీరు పెంచడానికి దోహదం చేస్తుంది.



# రాయితీపై శనగ విత్తనాల పంపిణీ

మన రాష్ట్రంలో సాగుచేసే పప్పుధాన్యపు (అపరాల) పంటల్లో శనగను రబీ సీజన్‌లో సాగు చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో శనగపంటను ఏటా 4.9 నుండి 5.0 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు అవుతుంది. ప్రతీ ఏటా దాదాపు 5.49 లక్షల టన్నుల శనగ దిగుబడి మన రాష్ట్రంలో వస్తుంది. మన రాష్ట్రపు శనగల సరాసరి దిగుబడి (ఉత్పాదకత) ప్రస్తుతం హెక్టారుకు 1,112 కిలోలు. శనగ ఉత్పాదకతలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉండటానికి అధిక దిగుబడినిచ్చే శనగ రకాల సాగు, పంట సాగులో చేపడుతున్న విప్లవాత్మకమైన యాంత్రీకరణ పద్ధతులు మరియు ప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యలు దోహదం చేస్తున్నాయి. ఈ శనగ పంట ప్రధానంగా రాయలసీమ జిల్లాలయిన అనంతపురం, కర్నూలు, వైఎస్ఆర్ కడప, చిత్తూరులతో పాటు కోస్తా జిల్లాలయిన ప్రకాశం, గుంటూరు, నెల్లూరులలో కూడా సాగు అవుతుంది.

**రాయితీపై శనగవిత్తనాల పంపిణీ :** మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా శనగ విత్తనాలను సకాలంలో రాయితీపై పంపిణీ చేస్తుంది. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపడుతూ అన్నదాతల మన్ననలను పొందుతుంది.

- 2020-21 రబీ కాలానికి 30% రాయితీతో శనగ విత్తనాల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ విత్తనాలు ప్రభుత్వ ఆమోదంతో రైతు భరోసా కేంద్రాలలోను "ఈ-కృషి" యాప్ ద్వారా నిజమైన సాగుదారులకు అందనున్నాయి.
- రాష్ట్రంలో మొత్తం 2.92 లక్షల క్వింటాళ్ళ శనగ విత్తనాలను శనగపంట సాగుచేసే ప్రధాన జిల్లాలకు పంపిణీ చేయడానికి ప్రణాళికను సిద్ధం చేసింది. ప్రకాశం జిల్లాకు 77,439 క్వింటాళ్లు, కర్నూలు జిల్లాకు 70,750 క్వింటాళ్ళు, వైఎస్ఆర్ కడప జిల్లాకు 68,500 క్వింటాళ్ళు, అనంతపురం జిల్లాకు 51,680 క్వింటాళ్ళు, గుంటూరు జిల్లాకు 10,364 క్వింటాళ్ళు, నెల్లూరు జిల్లాకు 9,461 క్వింటాళ్ళు ఈ విత్తనాలను సరఫరా చేయనున్నారు.
- ప్రతీ రైతుకు 5 ఎకరాలకు సరిపడా మొత్తం 125 కిలోల వరకు ఈ శనగ విత్తనాలను రాయితీపై పొందే వీలుంది.



- జె.జి. 11 రకం విత్తనం మొత్తం ధర క్వింటాల్‌కు రూ. 7,500/-లు కాగా ప్రభుత్వం రూ. 2,250/- క్వింటాల్‌కు రాయితీ ఇవ్వనుండగా రైతు రూ. 5,250/- క్వింటాల్‌కు భరించవలసి ఉంటుంది.
- అదేవిధంగా కె.ఎ.కె.2 రకం మొత్తం ధర క్వింటాల్‌కు రూ. 7,700/-లు కాగా ప్రభుత్వం రూ. 2,310/- క్వింటాల్‌కు రాయితీ ఇవ్వనుండగా రైతు రూ. 5,390/- క్వింటాల్‌కు పెట్టుబడి పెట్టుకోవలసి ఉంటుంది.
- ఈ శనగ విత్తనాల పంపిణీని రాయితీపై ఇచ్చేందుకు తగిన ఏర్పాట్లను సంబంధిత సహాయ వ్యవసాయ సంచాలకులు పర్యవేక్షణ క్షుణ్ణంగా చేయవలసి ఉంటుంది.
- ఈ విత్తనాలను కేవలం రైతు భరోసా కేంద్రాల వద్ద మాత్రమే పంపిణీ చేయాలి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ వారు సరఫరా చేసే విత్తనాల నాణ్యతా ప్రమాణాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

| క్ర. సం. | నాణ్యతా ప్రమాణం | ప్రమాణ పరిమితి |
|---|---|---|
| 1. | తేమ శాతం (అధికం) | 9 % |
| 2. | భౌతిక శుద్ధత (కనీసం) | 98 % |
| 3. | ఇతర పదార్థాల శాతం | 2 % |
| 4 | మొలకెత్తు శాతం (కనీసం) | 85 % |
| 5 | ఇతర పంటల విత్తనాలు (అధికం) | కిలోకి 5 |
| 6 | ఇతర రకాలు (కేళీలు) (అధికం) | కిలోకి 10 |
| 7 | కలుపుమొక్కల విత్తనాలు (అధికం) | ఉండరాదు |

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# వైఎస్ఆర్ జలకళ

## పేద రైతులకు ఉచిత బోర్లు అదనంగా రూ. 1,600 కోట్లు వ్యయం

అర్హులైన రైతులందరి పొలాల్లో ఉచితంగా బోర్లు వేయడంతో పాటు చిన్న సన్న కారు రైతులకు ఉచితంగా మోటార్లు కూడా బిగిస్తామని ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు ప్రకటించారు. ఎన్నికల ప్రణాళికలో బోర్లు వేయిస్తామని చెప్పామని, కానీ ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసి చిన్న, సన్నకారు రైతులకు ఉచితంగా మోటారు కూడా ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. ఇందుకోసం దాదాపు మరో రూ. 1,600 కోట్లు వ్యయం అవుతున్నప్పటికీ వెనకడుగు వేయకుండా అమలు చేస్తామన్నారు. ఇది రైతుల పక్షపాత ప్రభుత్వమని, వారికి ఏనాడూ అన్యాయం చేయదని చెప్పారు. రైతులకు ఉచితంగా బోర్లు తవ్వించే 'వైఎస్ఆర్ జలకళ' పథకాన్ని సోమవారం ఆయన తన క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాల్లోని రైతుల నుద్దేశించి ప్రసంగించారు. ఆ వివరాలు..



### మాట నెలబెట్టుకుంటున్నాను

- రైతు కోసం ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. ఎన్నికల్లో ఇచ్చిన మరో మాట నిలబెట్టుకుంటున్నాం. నా 3,648 కి.మీ. పాదయాత్రలో రైతుల కష్టాలు స్వయంగా చూశాను. వారికి తోడుగా ఉంటానని మాట ఇచ్చాను.
- నాడు ఇచ్చిన మాట ప్రకారం 144 గ్రామీణ నియోజకవర్గాలు, 19 సెమీ అర్బన్ నియోజకవర్గాలు... మొత్తంగా 163 నియోజకవర్గాల్లో ఇవాళ బోరు యంత్రాలు ప్రారంభిస్తున్నాం.
- రాష్ట్రంలో దాదాపు 18 లక్షల మోటార్లు (పంపు సెట్లు) ఉన్నాయి. వాటి సగటు సామర్థ్యం 7.5 హెచ్‌పీ. అంటే గంటకు 5 యూనిట్ల విద్యుత్ కావాలి. రోజుకు 9 గంటల సరఫరా అంటే ఒక్క రోజుకు మొత్తం 45 యూనిట్లు. ఇవాళ ఒక్కో యూనిట్ ధర రూ. 6.87. ఆ విధంగా నెలకు ఒక్కో రైతుకు బోరు ద్వారా రూ. 9,274 మేర ప్రయోజనం కలుగుతుంది.

ప్రతి నియోజకవర్గంలో ఒక బోరు యంత్రం అందుబాటులో ఉంటుంది. రైతులు ఆన్‌లైన్ ద్వారా లేదా వలంటీర్ల ద్వారా తమ పేరు నమోదు చేసుకోవచ్చు. హైడ్రో జియోలాజికల్, జియో ఫిజికల్ సర్వే ద్వారా ఎక్కడ బోరు తవ్వాలన్నది శాస్త్రీయంగా నిర్ణయిస్తారు. ఆ తర్వాతే బోరు బావి తవ్వుతారు. ఆ సర్వే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుంది.

ఒక్కోసారి ఎంత సర్వే చేసినా నీరు పడకపోవచ్చు. అందుకే రెండో బోరు కూడా వేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఉన్న బోరు ఒక వేళ ఫెయిల్ అయితే, అక్కడ కూడా రైతులకు ప్రభుత్వం బోరు వేయిస్తుంది. వారు దరఖాస్తు చేసుకుంటే చాలు.

### ఫీడర్ల కెపాసిటీ పెంచాం

- ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి, ఉచిత విద్యుత్‌కు సంబంధించి రూ. 8,655 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఆ మొత్తం గత ప్రభుత్వం ఇవ్వకుండా బకాయి పడింది. అయినా చిరునవ్వుతో చెల్లించాం.
- రైతులకు పగలే ఉచితంగా 9 గంటలు విద్యుత్ ఇవ్వడం కోసం 85 శాతం ఫీడర్ల కెపాసిటీ పెంచాం. తగిన మౌలిక వసతులు కల్పించాం. రానున్న రోజుల్లో మిగతా ఫీడర్ల సామర్థ్యం కూడా పెంచుతాం. ఇందుకోసం గత 16 నెలలుగా రూ. 1,700 కోట్లు ఖర్చు చేశాం.




"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# ప్రస్తుత ఖరీఫ్‌లో ప్రకృతి వైపరీత్యాల ప్రభావం

రాష్ట్రంలో ఖరీఫ్ 2020లో జూన్, జూలై, ఆగష్టు, సెప్టెంబరు మాసాల్లో అధిక వర్షముల వలన, భారీ వర్షముల వలన వివిధ జిల్లాలలో 1,81,000 హెక్టార్లలో వివిధ పంటలకు వరి, ప్రత్తి, కంది, మొక్కజొన్న, పెసర మరియు మినుము పంటలకు 33% పైబడి పంట నష్టము వాటిల్లినది. జూన్-జూలై భారీవర్షాలకు పెట్టుబడి రాయితీ కొరకు 12.40 కోట్లు (8,446 హెక్టాలలో) పంట నష్టం ఇస్తుంది. ప్రభుత్వము పంట నష్ట నివారణకు, పెట్టుబడి రాయితీ 33% పైబడి పంట నష్టపోయిన రైతులకు సహాయం చేస్తుంది. పంట నష్టం అంచనాలకు గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల ద్వారా పంట నష్టం అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి పెట్టుబడి రాయితీ కొరకు ప్రతిపాదనలు పంపిస్తారు.

గ్రామ స్థాయిలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవిన్యూ కార్యదర్శి, పంచాయితీ సెక్రటరీ సభ్యులు కాగా మండల స్థాయి కమిటీలో తహశీల్దారు, మండల వ్యవసాయాధికారి మరియు మండల అభివృద్ధి అధికారి సభ్యులుగా ఉంటారు.

పంట నష్టపోయిన రైతు పొలాలను క్షేత్ర స్థాయి పర్యటన చేసి రైతుల జాబితాను తయారు చేస్తాయి. జాబితాలో పంట నష్టపోయిన రైతులు లేనిచో అట్టి రైతులను పెట్టుబడి రాయితీకి అనర్హులుగా పరిగణిస్తారు. జాబితా తయారు చేయునపుడు 29 ఫారంలో ప్రొఫార్మాను అన్ని వివరాలను నమోదు చేయవలసి ఉంటుంది.

ఈ జాబితాలో లేని రైతు భరోసా కేంద్రాలలో రైతులకు తెలిసే విధంగా పారదర్శకత్వం ప్రదర్శించి, ఏమైనా అభ్యంతరాలు ఉంటే, పున: పరిశీలించి తుది జాబితాను మండల స్థాయి అధికారుల ద్వారా ధృవీకరించి సంయుక్త వ్యవసాయ సంచాలకుల వారికి పంపుతారు. సంయుక్త వ్యవసాయ సంచాలకులు జిల్లా కలెక్టరు ఆమోదంతో పంట నష్టం అంచనాలను రైతుల జాబితాతో వ్యవసాయ కమీషనర్ గారు ప్రతిపాదిస్తారు. వ్యవసాయ కమీషనరు నిబంధనల ప్రకారం వివిధ జిల్లాల నుంచి వచ్చిన పంట నష్టం అంచనాలను క్రోడీకరించి ప్రభుత్వానికి పెట్టుబడి రాయితీ మంజూరు కొరకు ప్రతిపాదిస్తారు.

ప్రస్తుత విధానములో రైతుల జాబితాను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా తనిఖీ చేసి ఆధార్ అనుసంధానమైన రైతుల బ్యాంక్ ఖాతాల లోనికి విడుదల చేస్తారు. పంట నష్టపోయిన రైతులు పెట్టుబడి రాయితీ పొందాలంటే తప్పనిసరిగా ఈ-క్రాప్ బుకింగ్‌లో నమోదై ఉండాలి. రైతులు విధిగా ఈ-క్రాప్ బుకింగ్‌లో తమ పేరును నమోదు చేయించుకొనవలెను. ఒక రైతుకు గరిష్ఠంగా 2 హెక్టార్లకు మాత్రమే ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించబడును. ఒక సీజన్‌లో ఒక రైతు ఒక ప్రకృతి వైపరీత్యమునకు మాత్రమే అర్హులు. ప్రభుత్వము వివిధ పంటలకు హెక్టారుకు చెల్లించుచున్న పెట్టుబడి రాయితీ ఈ క్రింది విధముగా తెలుపబడినది.

| క్రమ సంఖ్య | పంట | రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి రాయితీ/ హెక్టార్‌కు రూ॥లు |
|---|---|---|
| 1 | వరి, వేరుశనగ, ప్రత్తి, చెఱకు | 15,000 |
| 2 | మొక్కజొన్న | 12,500 |
| 3 | అపరాలు, ప్రొద్దుతిరుగుడు, సోయాబీన్, గోధుమ | 10,000 |
| 4 | పొగాకు | 10,000 |
| 5 | జొన్న, సజ్జ, రాగి, ఆముదం, నువ్వులు | 6,800 |
| 6 | పసుపు, కొర్ర, సామ, వరిగ, ఆముదం, జనపనార | |
| 7 | ఇసుక మేట | 12,200 |
| 8 | భూమి కోత | 37,500 |

కేంద్ర ప్రభుత్వ ఎన్.డి.ఆర్.ఎఫ్. ప్రమాణాల ప్రకారం : వర్షాధారం పంటలకు రూ. 6,800/- హెక్టారుకు
నీటి వసతి క్రింద పండించుట పంటలకు రు. 13,500/- హెక్టారుకు

భూమి ఉన్నా లేకపోయినా నిజమైన సాగుదారుడికి నష్టపరిహారం అందుతుంది.



తూర్పు గోదావరి జిల్లాలోని ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ కురసాల కన్నబాబు

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

# క్షీర విప్లవానికి సర్కారు దన్ను

పాడి పరిశ్రమ రంగానికి జవసత్వాలు కల్పించడం ద్వారా క్షీర విప్లవాన్ని బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బీకే)కు అనుబంధంగా రాష్ట్రంలో 6,500 మిల్క్ కలెక్షన్ సెంటర్లు, మరో 6,500 బల్క్ మిల్క్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. అమూల్ (ఆనంద్ మిల్క్ యూనియన్ లిమిటెడ్)తో చేసుకున్న అవగాహన ఒప్పందం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రూ. 1,200 కోట్లతో మిల్క్ కలెక్షన్ సెంటర్ల నిర్మాణం రూ. 1,000 కోట్లతో బల్క్ మిల్క్ కేంద్రాల ఏర్పాటు చేయనుంది. ఉపాధి హామీ పథకం నిధులతో మిల్క్ కలెక్షన్ సెంటర్లు, నాబార్డు సహకారంతో బల్క్ మిల్క్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి.

## 6,500 మహిళా సంఘాల ఏర్పాటు

- అమూల్ సంస్థ ఆధ్వర్యంలో తొలి దశలో ప్రభుత్వం 6,500 పాల ఉత్పత్తిదారుల మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం నెల క్రితమే కో-ఆపరేటివ్ స్పెషల్ కేడర్ జాయింట్ రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లను నియమించింది.
- వీరికి అమూల్ సంస్థ గుజరాత్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ మేనేజ్‌మెంట్‌లో దశల వారీగా శిక్షణ ఇస్తోంది. ఏపీ డెయిరీలో మరో 150 మందికి ఈ నెలలో శిక్షణ ఇవ్వనుంది.

## ఎన్నికల హామీ నెరవేర్చేలా...

- పాడి రైతుల అభ్యున్నతికి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత సహకార రంగంలో కొనసాగుతున్న డెయిరీలు, ప్రైవేట్ డెయిరీల దోపిడీ, పాడి రైతుల పరిస్థితులను అధ్యయనం చేయించారు.






- గతంలో దాదాపు పదేళ్లపాటు ప్రైవేట్ డెయిరీలు పాడి రైతులను దోపిడీ చేయడంతోపాటు సహకార రంగంలోని డెయిరీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయి.
- ఈ దుస్థితి నుంచి రైతులను కాపాడేందుకు డెయిరీ రంగంలో అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన అమూల్‌తో ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది.
- ఇందులో భాగంగా ఉపాధి హామీ నిధులతో 6500 మిల్క్ కలెక్షన్ సెంటర్లను రైతు భరోసా కేంద్రాలకు సమీపంలోనే నిర్మించేలా చర్యలు చేపట్టింది.
- సహకార డెయిరీల్లోని యంత్రాలను పరిశీలించి... అవి అమూల్ సాంకేతిక పరిజ్ఞానానికి అనువుగా ఉంటే ప్రభుత్వం లీజుకు తీసుకునే అవకాశం ఉంటుందని ఏపీ డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ (డీడీసీఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి కె. వాణీమోహన్ తెలిపారు.



"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# పట్టుపరిశ్రమ – రైతులకు సిరిసంపదల పట్టుకొమ్మ

పట్టుపరిశ్రమ అనేది వ్యవసాయ–ఆధారిత కుటుంబ పరిశ్రమ. ఇది గ్రామీణ ప్రజలకు ముఖ్యంగా మహిళలకు ఉపాధి కల్పిస్తుంది మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర వహిస్తుంది. పట్టుపరిశ్రమ సంవత్సరానికి ఎకరానికి రూ. 1,25,000/- నుండి రూ. 1,50,000/- వరకు నికర ఆదాయాన్ని ఇస్తుంది మరియు ఉపాధి హామీ కల్పిస్తుంది. మల్బరీ మొక్కకు తక్కువ నీటి అవసరం ఉన్నందున, వ్యవసాయ సంక్షోభాన్ని అధిగమించడానికి కరువు పీడిత ప్రాంతాలకు పట్టుపరిశ్రమ తగినది. ప్రస్తుతం రాష్ట్రంలోని పదమూడు జిల్లాల్లో 66,722 మంది రైతులు 1,13,788 ఎకరాలలో మల్బరీ పంటను సాగు చేస్తున్నారు. పట్టుపరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సుమారు 11.50 లక్షల మందికి ఉపాధి కల్పన కలుగుతున్నది. తూర్పుగోదావరి జిల్లాలో "వన్య సెక్టార్" క్రింద టస్సర్ పట్టుగూళ్ల ఉత్పత్తి కూడా జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్ భారత దేశంలో రెండవ అతిపెద్ద ముడి పట్టు ఉత్పత్తి చేసే రాష్ట్రం మరియు "ఉత్తమ బైవోల్టైన్ ప్రాక్టీసింగ్ స్టేట్" గా జాతీయ అవార్డును కేంద్ర ప్రభుత్వం నుండి అందుకుంది.

పట్టుపరిశ్రమ చేపట్టడానికి కనీసం ఒకటి నుండి రెండు



ఎకరాల నీటి వసతి కలిగిన భూమి అవసరం. ఒకసారిమల్బరీ మొక్కలను నాటితే సమగ్ర సస్య రక్షణా విధానాల ద్వారా దాదాపు 15 సంవత్సరాలు మల్బరీ ఆకు దిగుబడి తో పట్టుపురుగుల పెంపకం చేపట్టవచ్చు. అందువలన అధిక దిగుబడి నిచ్చే మల్బరీ వంగడాలను ఎంపిక చేసుకోవాలి. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో మల్బరీ చెట్ల పెంపకం అనుకూలమైనది. పట్టు పురుగుల పెంపకానికై షెడ్డు ను నిర్మించుకోవాలి. అందులో కొమ్మ మేత



స్టాండులను ఏర్పాటు చేసుకోవాలి. మల్బరీ మొక్కలను నాటిన తరువాత 90 రోజులకు ఆకు దిగుబడి మొదలవుతుంది. దీనితో మొదటి పంటగా పట్టుపురుగుల పెంపకం చేపట్టవచ్చు. పట్టుపురుగుల పెంపకం ద్వారా పండించిన మల్బరీ తోటను నాటిన రెండవ సంవత్సరం నుండి (5) పంటలను ప్రతి సంవత్సరం తీయవచ్చు. తద్వారా ప్రతి నెలా రైతు ఆదాయం పొందవచ్చు.

రాష్ట్రంలో పట్టుపరిశ్రమ అభివృద్ధికై పట్టుపరిశ్రమ శాఖ క్రింది లక్ష్యాలతో పనిచేస్తున్నది.

- అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు కలిగిన బైవోల్టైన్ ముడి పట్టు దారం ఉత్పత్తి మరియు సరఫరా మరియు దేశీయంగా పట్టు డిమాండ్ తీర్చడం.
- నాణ్యమైన పట్టు విత్తనం మరియు మల్బరీ మొక్కల కొరకు వ్యవస్థీకృత వ్యవస్థ ద్వారా విత్తనోత్పత్తి మరియు అధిక దిగుబడి నిచ్చే మల్బరీ నారు మొక్కల సరఫరా.
- సాంకేతిక సేవా కేంద్రాల ద్వారా రైతులకు సాంకేతిక పరిజ్ఞానం బదిలీ. మరియు అధిక దిగుబడి నిచ్చే రకాలను రైతులకు పరిచయం చేస్తూ ఉత్పాదకత మరియు నాణ్యత మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ.
- సమగ్ర నీటి నిర్వహణ వ్యవస్థ కోసం డ్రిప్ వాడకం పై రైతులకు అవగాహన కల్పించుట.
- చాకి పురుగుల సరఫరా కోసం ప్రైవేట్ చాకి పెంపకం యూనిట్లను ప్రోత్సహించడం
- పట్టు పురుగులను పెంచడానికి షెడ్ల నిర్మాణాల ప్రోత్సాహం.

- పట్టు గూళ్ల మార్కెట్ల ద్వారా రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం.
- వివిధ మీడియా ద్వారా అన్ని పట్టు గూళ్ల మార్కెట్లలోని పట్టుగూళ్ల ధరలను రైతులకు తెలియ చేస్తూ మంచి ధర వచ్చు సదుపాయం రైతులకు కల్పించుట.
- నాన్-ఫార్మ్ సెక్టార్ అభివృద్ధి మరియు వ్యవసాయేతర కార్యకలాపాల ఏకీకరణ అనగా రీలింగ్ మరియుట్విస్టింగ్, మరియు చేనేత కార్యకలాపాలను అనుసంధానం చేయుట.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా పట్టుపరిశ్రమ చేపట్టే రైతులకు మరియు రీలర్లకు వివిధ పథకాల ద్వారా సహాయం చేస్తోంది. పట్టుపరిశ్రమ కార్యకలాపాల ద్వారా షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కుటుంబాల సాధికారత మరియు ఆర్థిక అభివృద్ధి కోసం అన్ని పట్టుపరిశ్రమ పథకాలు 90% సహాయంతో అమలు చేయబడుతున్నాయి.

# అరటి ఎగుమతుల్లో ఆంధ్రప్రదేశ్‌కు అగ్రస్థానం

## అవార్డు అందుకున్న ఉద్యాన శాఖ:

**అరటి ఎగుమతుల్లో అనూహ్య ప్రగతి సాధించిన ఆంధ్రప్రదేశ్ కు 2020 వ సంవత్సరానికి గాను జాతీయ స్థాయిలో పురస్కారం లభించింది. తమిళనాడు తిరుచిరాపల్లిలోని భారతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం (ఐసీఏఆర్) అనుబంధ అరటి పరిశోధనా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కిసాన్ మేళాలో రాష్ట్ర ఉద్యాన శాఖ కమీషనరు చిరంజీవి చౌదరి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ.. దీని వెనుక రైతుల ఆసక్తి, ఉద్యానశాఖ సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు.**

## వివరాలు:

- అరటి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. ఐదేళ్ళ కిందట 79 వేల హెక్టార్లకే పరిమితమైన అరటి సాగు ఇప్పుడు 1.05 లక్షల హెక్టార్లకు చేరింది.
- దిగుబడిలోనూ, మన రైతులు గణనీయమైన పురోగతి సాధించారు. 2014-15లో హెక్టారుకు 41 టన్నులుగా ఉన్న దిగుబడి 2010 నాటికి 60 టన్నులకు చేరింది.
- టిష్యూ కల్చర్ ల్యాబ్స్, మైక్రో ఇరిగేషన్, ఫలదీకరణలో కొత్త పోకడలతో అరటి సాగుతో పాటు ఉత్పాదకత, ఉత్పత్తి రెండూ పెరిగాయి. టిష్యూ కల్చర్ వచ్చిన తర్వాత సుమారు 50 శాతం మేర సాగు విస్తీర్ణం పెరిగింది.
- మరోవైపు ఉద్యాన శాఖ రైతులకు అనుకూల విధానాలను అమలు చేసింది. కాయ కోత, కోత అనంతర జాగ్రత్తలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు, ప్యాక్ హౌస్‌ల నిర్మాణం వంటి వాటితో రైతులకు మేలు చేకూర్చింది.
- ఎఫ్‌పీవోలను క్రియాశీలకంగా మార్చి 'బనానా (అరటి) క్లస్టర్ల'ను నెలకొల్పి ఎగుమతులకు అనువైన కాయల్ని ఎలా తీర్చిదిద్దాలో నేర్పించింది.
- దీంతో మధ్య తూర్పు దేశాలైన ఈజిప్ట్, సౌదీ అరేబియా, ఖతార్, ఇరాన్, బహ్రెయిన్, యూఏఈ దేశాలు ఆంధ్రప్రదేశ్ అరటి పండ్లపై ఆసక్తి చూపడంతో ఎగుమతులు గణనీయంగా పెరిగాయి.
- లాక్‌డౌన్ ఆంక్షల్ని సడలించడంతో ప్రస్తుతం ఎగుమతులు ఊపందుకున్నాయి. 75కి పైగా ఎఫ్‌పీవోలు ఈ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నాయి.
- 2016-17లో 28 టన్నులుగా ఉన్న ఎగుమతులు 2010-20 నాటికి 55 వేల టన్నులకు చేరాయి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో చేపట్టిన ప్రాజెక్టుల వల్ల రైతులకు హెక్టార్‌కు అదనంగా రూ. 2.30 లక్షల ఆదాయం వస్తోంది.



"చీడపీడలపై మీ సందేహాలను 8331056028 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# ఆక్వాకల్చరులో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి



శ్రీ పి. కోటేశ్వరరావు, అదనపు సంచాలకులు, మత్స్యశాఖ, SIFT, కాకినాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో రెండవ పొడవైన తీర రేఖ కలిగియుండి, 1.95 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చరు సాగు చేస్తూ, చేపలు మరియు రొయ్యలు ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా ఉంది. సముద్ర ఉత్పత్తుల ఎగుమతులలో 36.13 శాతం వాటా కలిగి, దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. మొత్తం రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 7.4% వాటా కలిగియున్నది. ఇంత ప్రగతి సాధనకు ప్రభుత్వ పూర్తి సహకారము మరియు రైతులు కృషి అని పేర్కొనవచ్చు.

## మత్స్య వనరుల రకాలు :

ఆంధ్రప్రదేశ్‌లోని మత్స్యవనరులను మూడు రకాలుగా విభజించవచ్చు. దేశీయ మత్స్య వనరులు (చెరువులు / నదులు / రిజర్వాయర్లు), సముద్ర మత్స్య వనరులు (పట్టుబడి చేస్తున్న సముద్ర మత్స్య సంపద), ఆక్వా కల్చరు (వాణిజ్య పరంగా చేపలు మరియు రొయ్యలు పెంపకం). రాష్ట్రంలో చేపలు మరియు రొయ్యల ఉత్పత్తి సాలీన సుమారుగా 10 శాతం పెరుగుతూ వచ్చుచున్నది. గడిచిన ఐదు సంవత్సరాలలో సాధించిన ఉత్పత్తిని ఈ దిగువ సూచించడమైనది.

## సముద్ర మత్స్య సంపద (Marine Fisheries) :

రాష్ట్ర తీర ప్రాంతము 974 కి.మీ. పొడవు ఉండి, 33227 చ॥కి॥ కాంటినెంటల్ షెల్ఫ్ కలిగియున్నది. తీర రేఖను ఆనుకొని 65 మండలాలు కలిగియుండి, చేపల వేట 1,63,427 కుటుంబాలకు ప్రధాన జీవనాధారంగా ఉన్నది. సుమారుగా 27000 పడవలు మరియు నావలు ద్వారా 350 ఫిష్ లాండింగ్ సెంటర్లు నుండి మత్స్యకారులు వేట సాగిస్తూ కుటుంబ పోషణతో పాటు అధిక ప్రోటీన్లు గల సహజ ఆహారాన్ని సమాజానికి అందించుచున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ రంగంలో అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నందున కొత్తగా 6 ఫిషింగ్ హార్బర్లు నిర్మాణంనకు మరియు మూడు హార్బర్లలో అదనపు మౌలిక వసతులు కల్పనకు రూ. 3000 కోట్లుతో ప్రణాళికలు సిద్ధం చేయడమైనది. అలాగే మచిలీపట్నం మరియు నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ల రెండవ దశ పనులు మరియు విశాఖపట్నం ఫిషింగ్ హార్బరు ఆధునీకరణకు ప్రణాళికలు సిద్ధం చేయడమైనది త్వరలో పనులు ప్రారంభించబడును.



మౌళిక సదుపాయాలు కల్పనతో పాటు మత్స్యకారులుకు వై.యస్.ఆర్. మత్స్యకార భరోసా క్రింద వివిధ పథకాలు అమలు పరచబడుచున్నవి. అర్హత గల ఒక్కొక్క కుటుంబానికి వేట నిషేధ సమయానికి రూ. 10,000/–లు చొప్పున ఆర్థిక సహాయం. వేటకు వెళ్ళే ఇంజను తెప్పలకు 300 లీటర్లు, మర పడవలకు 3000 లీటర్లుకు మించకుండా ఒక్కొక్క లీటరుకు 9/–లు చొప్పున ఆయిల్ కొనుగోలు చేసేటప్పుడు రాయితీ అందజేయుట. వేట చేస్తూ ప్రమాదవశాత్తు చనిపోతే, ఆ కుటుంబానికి రూ. 10.00 లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరు.

## దేశీయ మత్స్యసంపద (Inland Fishereis) :

రాష్ట్రంలో గల పంచాయితీల పరిధిలో గల 23920 చెరువులు, డిపార్ట్‌మెంటు లీజు మరియు లైసెన్సులు జారీ చేయుచున్న 3415 మంచి నీటి చెరువులు మరియు రిజర్వాయరులలో ఆధునిక పద్ధతులపై చేపల పెంపకం జరుగుచున్నది.

ఈ చెరువులలో లీజుదారులు ఇండియన్ మేజరు కార్పులైన కట్ల, రోహు, మ్రిగాలతో పాటు ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకున్న సిప్రనస్ కార్పియో, గడ్డి చేప, వెండి చేప మరియు పంగాసియాస్ వంటి జాతులను పెంచుకొనుచు అధిక దిగుబడులను సాధించుచున్నారు. మత్స్యకారులకు కావలసిన నాణ్యమైన చేప పిల్లలను ప్రభుత్వ మరియు ప్రైవేటు చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాల

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



నుండి అందించుట జరుగుచున్నది. ప్రభుత్వ (56), ప్రైవేటు (77), మొత్తం:133 చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు కలవు. అయితే ప్రభుత్వం అనుమతించని చేప జాతులను ఎట్టి పరిస్థితులలో పెంపకం చేపట్టరాదు. పై వనరులను అర్హత గల దేశీయ మత్స్యకార సహకార సంఘ సభ్యులకు తక్కువ ధరలకు చెరువుల గుత్త సొమ్ములను నిర్ణయించుతూ ఒకేసారి మూడు ఫసలీలకు చేపలు పట్టుకొనే గుత్తహక్కులను మంజూరు చేయుట జరుగుచున్నది. దీని వలన సంఘ సభ్యుల జీవనాధారానికి భద్రతను ప్రభుత్వం కల్పించుచున్నది. అలాగే ప్రపంచ బ్యాంకు మరియు జపాన్ ప్రభుత్వం నిధులతో ఇరిగేషన్ చెరువులలో మత్స్య సంపద అభివృద్ధి కొరకు రూ. 150 కోట్లతో రెండు పథకాలను అమలు చేయుట జరుగుచున్నది.

## ఆక్వా కల్చర్ (Aquaculture) :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆక్వా కల్చర్ అభివృద్ధికి అనువైన నీటి వనరులు కలిగి ఉన్నందున దేశంలోనే వెన్నామి రొయ్యల సాగు అత్యధిక విస్తీర్ణంలో జరుగుచున్నది. ప్రస్తుతం సుమారు 1.95 లక్షల హెక్టార్లలో వివిధ జాతుల పెంపకం జరుగుచున్నది.

| | | |
|---|---|---|
| (అ) రొయ్యల పెపంకం | : | 1.09 లక్షల హెక్టార్లు |
| (ఆ) పీతల పెంపకం | : | 0.06 లక్షల హెక్టార్లు |
| (ఇ) సీ బాస్ చేపల పెంపకం | : | 0.05 లక్షల హెక్టార్లు |
| (ఈ) మంచినీటి చేపల పెంపకం | : | 0.75 లక్షల హెక్టార్లు |

దేశంలో మొత్తం ఉత్పత్తి అయ్యే రొయ్యలలో 66.7 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఉత్పత్తి అగుచున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెన్నామి రొయ్యల సాగు ఇంత పెద్ద ఎత్తు జరుగుటకు ముఖ్య కారణం సాగుకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు రాష్ట్రంలో ఉండుటమే. రొయ్యపిల్లల ఉత్పత్తి కేంద్రాలు:389, ఆక్వా ల్యాబులు:228, ఆక్వా షాపులు:998, రొయ్యల ప్రొసెసింగ్ ప్లాంటులు:92, కోల్డ్ స్టోరేజులు:100, ఫ్రిజింగు ప్లాంటులు : 45, మేతల ఉత్పత్తిదారులు (Plants) :37, సముద్ర ఉత్పత్తులు ఎగుమతులు చేయు పోర్టులు : 03. రాష్ట్రంలో ఆక్వా కల్చర్‌ను మరింత ప్రోత్సహించుటకు మరియు సుస్థిర దిగుబడుల సాధనకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడమైనది.

## ప్రభుత్వ ప్రోత్సాహకాలు :

- రైతులకు ఆక్వా లాబ్స్ సేవలు విస్తుత పరుచుటకు గాను ప్రభుత్వ ఆధ్వర్యంలో నూతనంగా 47 ఆక్వా ల్యాబ్‌లు ఏర్పాటు చేయుట.



- రైతులకు నాణ్యమైన రొయ్యలు మరియు మేతలు అందించుటకు గాను నూతనంగా "ఆంధ్రప్రదేశ్ ఫిష్ ఫీడ్ (క్వాలిటీ కంట్రోల్) చట్టం 2020" ను తెచ్చుట.
- ఆక్వా కల్చర్ సమగ్ర అభివృద్ధి కొరకు ఆంధ్రప్రదేశ్ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంటు అథారిటీను ఏర్పాటు చేయుట.
- ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆక్వా కల్చర్ సీడు (క్వాలిటీ కంట్రోల్) చట్టం 2006నకు ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా సవరణలు చేయుట.
- ఆక్వా రంగానికి కావలసిన నిపుణులను అందించుటకుగాను నూతనంగా ఒక ఫిషరీస్ విశ్వవిద్యాలయంను రాష్ట్రంలో ఏర్పాటు చేయుట.
- దిగుమతి చేస్తున్న రొయ్యల బ్రూడు స్టాక్‌కు OIE గుర్తించిన వ్యాధులు లేవని నిర్ధారణ కొరకు ఆక్వాటిక్ క్వారంటైన్ ఫెసిలిటీ (Aquatic Quarantine Facility) ఏర్పాటు చేయుట.

వీటితో పాటు రిజర్వాయరులలో కేజుల ఏర్పాటు మరియు మేరికల్చర్‌లపై పాలసీలు తెచ్చుటకు కృషి జరుగుచున్నది. పై విధంగా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆక్వా కల్చరు హబ్ (Aquaculture Hub) గా అభివృద్ధి చేయుటకు, అన్ని రంగాలలో అగ్ర స్థానంలో నిలుపుటకు మరియు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచుటకు గాను కృషి జరుగుచున్నది.



# వ్యవసాయ విశ్వ విద్యాలయం విడుదల చేసిన నూతన వంగడాలు

డా. టి. గిరిధర కృష్ణ, డా. జి.వి. సునీల్ కుమార్, డా. ఎ. సాంబయ్య, డా. కె. గురవారెడ్డి, పరిపాలనా కార్యాలయము, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయము, లామ్, గుంటూరు

మారుతున్న వాతావరణ పరిస్థితులను, చీడపీడలను, సాగు సమస్యలను పరిగణనలోనికి తీసుకుని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు 2020లో వివిధ పంటలలో రూపొందించిన ఈ క్రింది పన్నెండు మేలైన రకాలను ఆంధ్రప్రదేశ్‌లో వివిధ వ్యవసాయ వాతావరణ మండలాలలో పండించడానికి రాష్ట్ర పంట రకాల విడుదల ఆధీకృత ఉప సంఘం (State Seed Sub-Committee on Varietal Release) విడుదల చేయడానికి ఆమోదించడమైనది. వరి, కొర్ర, రాగి, కంది, శనగ మరియు చెరకు పంటల్లో రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చిన నూతన రకాల యొక్క వివరాలు రాష్ట్ర రైతాంగం కోసం ఇవ్వడమైనది.

**2020లో రాష్ట్ర స్థాయిలో విడుదల చేసిన నూతన రకాలు మరియు వాటి యొక్క వివరాలు :**

| వరుస సంఖ్య | పంట | రకం | ప్రతిపాదించిన పేరు | పంట కాలము (రోజులు) | సాగుకు అనువైన కాలం | దిగుబడి (ట./హె.) | చీడపీడలను తట్టుకునే స్వభావం | ప్రత్యేక లక్షణములు | అభివృద్ధి చేసిన పరిశోధనా స్థానము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | వరి | బి.పి.టి. 2411 | సస్య | 140 | ఖరీఫ్ | 7.0 - 7.5 | అగ్గి, పొడ, కాండం కుళ్ళు తెగుళ్ళు, బాక్టీరియా ఎండు తెగులు, దోమపోటు | 2 వారాల నిద్రావస్థ కల్గి ముదురు నాట్లకు అనుకూలమై, అధికపిలకలు పెట్టు సామర్ధ్యము కలిగి ఉండే రకము | వ్యవసాయ పరిశోధనా స్థానం, బాపట్ల |
| 2 | వరి | బి.పి.టి. | భవతి | 140-145 | ఖరీఫ్ | 7.0 - 7.5 | అగ్గి తెగులు మరియు దోమపోటు | చేనుపై పడిపోకుండా 2 వారాల నిద్రావస్థ కల్గి, నీటి ఎద్దడిని, చౌడును తట్టుకుంటూ, వాయురహిత అంకురోత్పత్తిని కల్గిఉండేరకం | |
| 3 | వరి | యన్.ఎల్. ఆర్ 4001 | నెల్లూరు సిరి | 140-145 | ఖరీఫ్, రబీ | 7.0 | దోమ పోటును, మెడ విరుపును తట్టుకొంటుంది | తక్కువ నత్రజనితో అధిక దిగుబడి నిచ్చే సన్నబియ్యం రకం | వ్యవసాయ పరిశోధనా స్థానం నెల్లూరు |
| 4 | వరి | ఎన్.ఎల్. ఆర్.4005 4 | నెల్లూరు సుగంధ | 130-135 | రబీ మరియు ఎడగారు | 6.5 - 7.0 | అగ్గి తెగులును, ఉల్లికోడును తట్టుకొంటుంది | సువాసన కలిగిన సన్నబియ్యం వరి రకము. ఎండాకాలంలో కూడా మంచి సువాసన కలిగి ఉంటుంది | వ్యవసాయ పరిశోధనా స్థానం, నెల్లూరు |
| 5 | కొర్ర | గరుడ | ఎస్.ఐ.ఏ. 3222 | 60-62 | ఖరీఫ్ మరియు వేసవి | వర్షాధారంగా 1.5-1.75 నీటిపారకంలో 1.8-1.98 | వెర్రి కంకి తెగులును తట్టుకొనును. జీవచక్ర వేగము వలన ఆఖరి బెట్టకు తప్పించుకొనును | అతి తక్కువ కాలపరిమితి వల్ల పంటల సరళి (శనగపంట లేదా వరిపంట తర్వాత) నందు అనుకూలము.ఒకేఊస ఉండడముతో యంత్రీకరణ కోతకు అనువైన రకము. | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, నంద్యాల |
| 6 | కొర్ర | రేనాడు | ఎస్.ఐ.ఏ. 3223 | 86-90 | ఖరీఫ్ మరియు వేసవి | వర్షాధారంగా 2.5-2.8 నీటిపారకంలో 2.8-3.2 | అగ్గి తెగులు, వెర్రి కంకి తెగులును తట్టుకొనును | మధ్యస్థ కాలిక రకం. గింజకు మరియు చొప్పకు ప్రయోజనకర రకము. అధిక మొత్తంలో కొర్ర సాగుకు అనువైన రకము. గింజ దిగుబడి ఎక్కువ | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, నంద్యాల |
| 7 | రాగి | పి.ఆర్. 10-45 | గౌతమి | 115-120 | ఖరీఫ్ మరియు | 3.2 | ఆకు ఎండు తెగులు, పొడ తెగులు, ఆకుప | పంట పడిపోవటాన్ని తట్టుకుంటుంది. యాంత్రిక పంట కోతకు అనుకూలం. | వ్యవసాయ పరిశోధనా స్థానం, |

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | రబీ | | వచ్చే అగ్గి తెగులు, మెడ విరుపు తెగులు మధ్యస్థ స్థాయిలో తట్టుకుంటుంది | పంట అంతా ఒకేసారి కోతకు వస్తుంది. ఎర్రటి గోధుమ రంగుతో కూడిన మధ్యస్థ పరిమాణంలో గల గింజలు. | పెద్దాపురము |
| 8 | కంది | టి.ఆర్.జి. 59 | తిరుపతి కంది 59 | 160-170 | ఖరీఫ్ మరియు ముందస్తు రబీ | 1.6 | ఎండు తెగులు మరియు వెర్రి తెగులును కొంత వరకు తట్టుకుంటుంది | మధ్యకాల రకము. గింజలు లావుగా గోధుమ రంగులో వుంటాయి. ఏక పంటగా అంతర పంటగా వేసుకోడానికి అనుకూలం | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతి |
| 9 | కంది | యల్.ఆర్.జి. 105 | కృష్ణ | 160-180 | ఖరీఫ్ | 2.0-2.2 | ఎండు తెగులు మరియు వెర్రి తెగులును తట్టుకుంటుంది | మధ్యస్థ కాల పరిమితి. నిటారుగా పెరిగి, కోత సమయంలో రాలిపోని రకము.కాయ ఆకుపచ్చగా వుండి గోధుమ వర్ణం గీతలు ఉంటాయి. గింజలు గోధుమరంగులో వుండి మెరుస్తూ అండాకారంలోఉంటాయి | |
| 10 | శనగ | ఎన్.బి.ఇ.జి.452 | నందాయల గ్రామ్ 452 | 90-105 | రబీ ధారంగా | వర్షా 1.75-2.0 ఒకటి రెండు తడులతో 2.0-2.5 | ఎండు తెగులును రైతులు రాష్ట్రంలోని తట్టుకుంటుంది | ఆంధ్రప్రదేశ్ అధికంగా సాగు చేస్తున్న 'జెజి 11' మరియు ఇతర దేశవాళీ రకాలకు మంచి ప్రత్యామ్నాయం. మొక్కలు మధ్యస్థ పొడువుతో పాక్షికంగా విస్తరించే స్వభావంతో చిన్న ఆకులు కలిగి, గులాబి రంగు పువ్వులు మరియు ఆకర్షణీయమైన గుండ్రని లేత గోధుమ రంగు విత్తనాలు కలిగి ఉంటాయి. వంద గింజల బరువు 23-25 గ్రా. | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం నంద్యాల |
| 11 | చెరకు | జి 2009ఎ 107 | వశిష్ఠ | 300 (10 నెలలు) | రబీ | 131.1 | ఎర్రకుళ్ళును, పసుపుఆకు తెగులును తట్టుకోగలదు. వడలు, కాటుక తెగుళ్ళను, పీకపురుగు ఉధృతిని, చౌడును కొంతవరకు తట్టుకోగలదు. | కార్శికి అనుకూలమైన రకము. నాణ్యమైన బెల్లం తయారీకి అనువైనది. చెరకు నరుకుటలో యాంత్రీకరణకు అనుకూలమైన రకం | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అనకాపల్లి |
| 12. | చెరకు | జి 2009 ఎ 252 | నవీన్‌జి | 330-360 (11-12 నెలలు) | రబీ | 124.3 | ఎర్రకుళ్ళు, వడలు తెగుళ్ళను నిరోధించును. పసుపు ఆకు తెగులును తట్టుకోగలదు. పొలుసు పురుగు, పీక పురుగు ఉధృతిని తట్టుకోగల రకము. నీటి ఎద్దడికి అనుకూలమైనది. | కార్శికి అనుకూలమైన రకము. శ్రేష్ఠమైన బెల్లం నిచ్చు రకము. చెరకు నరుకుటలో యాంత్రీకరణకు అనుకూలమైన రకం | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అనకాపల్లి |

"చీడపీడలపై మీ సందేహాలను 8331056150 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# వేరుశనగను ఆశించు ముఖ్యమైన పురుగులు, తెగుళ్ళు - నివారణ



డా॥ యం. నగేష్, ప్రధాన శాస్త్రవేత్త, కీటక శాస్త్ర విభాగం, సమీకృత రైతు సమాచార కేంద్రం, గన్నవరం

మన రాష్ట్రంలో పండించే నూనెగింజ పంటలలో వేరుశనగ ప్రధానమైనది. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ వేరుశనగ ఉత్పత్తిలో మూడవ స్థానంలో, ఉత్పాదకతలో 8వ స్థానంలో ఉన్నది. రాష్ట్రంలో 7.35 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు అవుతుండగా 10.48 లక్షల టన్నుల వేరుశనగ ఉత్పత్తి అవుతుంది. ఈ పంట ప్రధానంగా రాయలసీమ జిల్లాలలో సాగు అవుతుంది.

**1. వేరుపురుగు :** వేరుపురుగు యొక్క తల్లి పురుగులు (పెంకు పురుగులు) తొలకరి వర్షాలు పడిన వెంటనే భూమిలో నుంచి బయటకు వచ్చి చుట్టుప్రక్కల ఉన్న వేప/రేగు/నల్లతుమ్మ చెట్లపై జీవిస్తాయి. బాగా ఎదిగిన వేరుపురుగు C ఆకారంలో ఉండి మొక్కల వేర్లను కత్తిరిస్తూ ఉంటుంది. తేలికపాటి నేలల్లో ఎక్కువగా ఆశిస్తుంది. వేరుపురుగు ఆశించిన మొక్కలు ఎండిపోయి చనిపోతాయి.





**నివారణ :**

- వేసవిలో లోతు దుక్కిచేయాలి.
- ఫోరేటు 10 శాతం గుళికలు ఎకరానికి 6 కేజీలు గింజలు విత్తేటప్పుడు వేయాలి.
- ఒక కిలో విత్తనానికి రెండు మిల్లీ లీటర్ల ఇమిడాక్లోప్రిడ్ 17.8 ఎస్ఎల్ మందును కలిపి విత్తుకోవాలి.

**2. ఆకుముడత :** ఆకుముడత విత్తిన 15 రోజుల నుండి ఆశిస్తుంది. తల్లిపురుగులు బూడిద రంగులో ఉంటాయి. తొలిదశలో ఆకులపై గోధుమరంగు మచ్చలు ఉంటాయి. వాటిలోపల ఆకుపచ్చ రంగులో నల్లని తల కలిగిన పిల్లపురుగులు దాగి ఉంటాయి. ఇవి రెండు మూడు ఆకులను కలిపి గూడుచేసి వాటిలో నుండి వచ్చదనాన్ని తినివేయడం వలన ఆకులన్నీ ఎండి దూరం నుండి చూస్తే ఆకులు కాలిపోయినట్లు కనబడతాయి. దీనినే రైతులు అగ్గితెగులు అని కూడా అంటారు.



**నివారణ :**

- అంతర పంటలుగా జొన్న లేక సజ్జ : 7:1 నిష్పత్తిలో వేయాలి. సోయా చిక్కుడు తర్వాత వేరుశనగ వేయరాదు.
- ఎకరానికి నాలుగు లింగాకర్షణ బుట్టలు (డెల్టాజిగట ఎర) పెట్టి రెక్కలపురుగు ఉధృతిని గమనించాలి.
- పొలంలో క్వినాల్ఫోస్ 2 మి.లీ. 1 లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి.

**3. పొగాకు లద్దె పురుగు :** తల్లి పురుగులు లేత గోధుమరంగులో ఉండి ఆకుపైన మరియు అడుగుభాగాన నూగుతో కప్పిన గుడ్లు పెడతాయి. పిల్ల పురుగులు గుంపులుగా ఉండి ఆకుపై పత్రహరితం తినివేసి జల్లెడగా మారుస్తాయి. బాగా ఎదిగిన పురుగులు ఆకులను తినివేస్తాయి. పగటివేళ ఈ పురుగులు చెట్ల అడుగుభాగాన లేక మట్టి పెళ్లలు లేక గులకరాళ్ల క్రిందదాగి ఉండి రాత్రిపూట మొక్కలను ఆశించిన ఆకులను పూర్తిగా తినివేస్తాయి.



**నివారణ :**

- వేసవిలో నేలను లోతుగా దుక్కిచేయాలి.
- ఎకరాకు 4 లింగాకర్షణ బుట్టలు పెట్టాలి.
- ఎకర వేరుసెనగ పొలంలో 30-40 ఆముదం/ప్రొద్దు తిరుగుడు మొక్కలు ఎర పంటలుగా ఉండేటట్లు చూడాలి.
- వేప నూనె పదిహేను వందల పిపిఎం 5 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేయాలి.
- ఎదిగిన లార్వాలకు థయోడికార్బ్ 1 గ్రాము లేదా 0.25 మిల్లీ లీటర్లు రైనాక్సీపైర్సోలం తో సాయంత్రంపూట సమానంగా చల్లాలి.

**4. రసం పీల్చే పురుగులు :**

**తామరపురుగులు :** వీటి పిల్ల, పెద్దపురుగులు ఆకులపై పచ్చదనాన్ని గోకిరసాన్ని పీలుస్తాయి. ఉధృతి ఎక్కువ ఉన్నట్లయితే ఆకులు ముడుచుకొని మొక్కలు గిడసబారిపోతాయి. ఆకుల అడుగు భాగాన గోధుమ రంగు వర్ణములో మచ్చలు ఏర్పడతాయి.

**నివారణ :**

- మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ లీటర్లు ఒక లీటరు నీటికి కలుపుకొని 10 నుండి 15 రోజు వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"






- ఇమిడాక్లోప్రిడ్‌తో విత్తనశుద్ధి చేయుట వలన మొక్కలు రసం పీల్చే పురుగులు నుండి 20-25 రోజుల వరకు రక్షణ కల్పించవచ్చు.

**బి) పేనుబంక (నల్లజీడ)** తల్లి మరియు పిల్ల పురుగులు మొక్కల కొమ్మల చిగుళ్ళపైన లేత ఆకుల అడుగు భాగన మరియు కొన్ని సందర్భాలలో పూతపై గుంపులుగా ఏర్పడి రసాన్ని పీలుస్తాయి. దీనివలన మొక్కలు గిడసబారుతాయి. పూతదశలో ఆశించినప్పుడు పూతరాలిపోతుంది. ఈ పురుగులు తేనెవంటి జిగురు పదార్థం ప్రసవించడం వల్ల మొక్కలపై నల్లని బూజు ఏర్పడుతుంది.

**నివారణ :**

- డైమిథోయేట్ 2 మి.లీ. లీటరు లేక ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లేదా థియోక్లోప్రిడ్ 0.25 మి.లీ. లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి
- ఇమిడాక్లోప్రిడ్‌తో విత్తనశుద్ధి చేయుట వలన మొక్కలు రసం పీల్చే పురుగులు నుండి 20-25 రోజుల వరకు రక్షణ కల్పించవచ్చు.

**5. వేరు కుళ్ళు తెగులు :** ఈ తెగులు రైజోక్టోనియా బటాటికోల అనే శిలీంద్రము వనల కలుగుతుంది. ఈ తెగులు సుమారు 30 రోజుల తరువాత వర్షాభావ పరిస్థితుల వలన ఎక్కువగా ఆశిస్తుంది. మొదట కాండం మీద గోధుమ వర్ణపు మచ్చలు ఏర్పడుతాయి. కొన్ని రోజుల తర్వాత నలుపు వర్ణానికి మారి కాండంపై భాగానికి మరియు వేరుకు కూడా వ్యాపిస్తాయి. ఈ తెగులు వలన తల్లి వేరు కుళ్ళిపోయి నలుపు రంగుకి మారి నుజ్జునుజ్జుగా తయారవుతుంది.



**నివారణ :**

- తెగులు లేని పొలం నుండి విత్తనాలను సేకరించి తప్పనిసరిగా విత్తనశుద్ధి చేయాలి.
- ట్రైకోడెర్మా విరిడి ఫార్ములేషన్ రెండు కిలోలు, పశువుల ఎరువు 90 కిలోలు మరియు వేప పిండి 10 కిలోలు కలుపుకొని 15 రోజుల తరువాత విత్తేముందు పొలంలో వేసుకోవాలి.
- పొలంలో తెగులు ఆశించిన మొక్కలను పీకి కాల్చి వేయాలి
- తెగులుసోకిన మొక్కల చుట్టూగల నేలను 0.1 శాతం కార్బండిజమ్ లేదా 0.3 శాతం మాంకోజెబ్ మందులతో తడిచేటట్లు పిచికారీ చేయాలి.

**6. తిక్కా ఆకుమచ్చ తెగులు :** ఇది త్వరగా వచ్చే ఆకుమచ్చ తెగులు : పంట వేసిన 30 రోజుల నుండి కనిపిస్తుంది. ఈ మచ్చలు కొంచెం గుండ్రంగా ఉండి ఆకుపై భాగన ముదురు గోధుమరంగు కలిగి ఉంటాయి. ఆలస్యంగా వచ్చే ఆకుమచ్చ తెగులు మచ్చలు చిన్నవిగా గుండ్రంగా ఉండి ఆకు అడుగు భాగాన నల్లని రంగు కలిగి ఉంటాయి. కండం మీద, ఆకు కాడ మీద, ఊడల మీద కూడా మచ్చలు ఏర్పడతాయి.



**నివారణ :**

- తెగులును తట్టుకునే రకాలను (కదిరి హరితాంధ్ర, అభయ మరియు కదిరి అమరావతి) సాగుచేసుకోవాలి.
- తెగులు కనిపించిన వెంటనే ఎకరాకు మాంకోజెబ్ రెండు గ్రాములు మరియు ఒక గ్రాము కార్బండిజమ్ లేదా హెక్సకోనజోల్ 2 మిల్లీలీటరు లేదా టేబుకోనజోల్ 1 మిల్లీ లీటరు, లీటరు నీటిలో కలిపి ఒకసారి తర్వాత పదిహేను రోజులకు మరొక సారి పిచికారి చేయాలి.

**7. త్రుప్పు లేక కుంకుమ తెగులు :**

ఆకుల అడుగు భాగంలో ఎరుపు లేక ఇటుక రంగు గల చిన్న పొక్కులు ఏర్పడి ఆకుపై భాగంలో పసుపురంగు మచ్చలు కనిపిస్తాయి. తెగులు ఉధృతి ఎక్కువై నప్పుడు ఈ పొక్కులు పూలమీద తప్ప మొక్క మిగతా అన్ని భాగాల మీద కనిపిస్తాయి.



**నివారణ :**

2 గ్రాముల క్లోరోథలోనిల్ లేక 2 గ్రాముల మాంకోజెబ్ మందును లీటరు నీటిలో కలిపి మొక్కలు తడిచే విధంగా పిచికారిచేయాలి.





# పసుపులో తెగుళ్ళ నివారణ - యాజమాన్య పద్ధతులు



డా॥ వల్లమూడి విజయ భాస్కర్, ప్రధాన శాస్త్రవేత్త (హార్టీకల్చర్), సమీకృత రైతు సమాచార కేంద్రం, గన్నవరం, కృష్ణా జిల్లా.

పసుపును ఆశించే తెగుళ్ళలో దుంప కుళ్ళు తెగులు ముఖ్యమైనది. దీని వలన 5-90 శాతం పంట నష్టం వాటిల్లుతుంది. ఒక్కోసారి విత్తనం దిగుబడి కూడా రాని సందర్భాలను గమనించవచ్చును. పసుపు కొమ్ములను విత్తిన 2-3 మాసాల వయసు నుంచి ఈ తెగులు ఉధృతి మొదలవుతుంది. అక్కడక్కడ మొక్కలు చనిపోవడాన్ని కూడా గమనించవచ్చును. మొక్కల ఆకులు లేత పసుపు రంగుకు మారి మొక్క వాడినట్లు కనిపిస్తుంది. ముదురు ఆకులు తొలుత వాలి పోయి వదలిపోతుంటాయి. కాండం మీద నీటితో తడిసినట్లుగా మచ్చలు ఏర్పడి తరువాత అవి గోధుమ రంగుకు మారిపోతాయి. ఈ మొక్కలను పైకి లాగితే సులభంగా ఊడి వస్తాయి. వీటి దుంపలను పరిశీలిస్తే అవి మెత్తబడి కుళ్ళు వాసనతో వుంటాయి. ఇలాంటి దుంపలు వేర్లు పూర్తిగా కుళ్ళి పోతాయి. ఈ తెగులు ఉధృతి తరచుగా నీరు నిలవ ఉన్నచోట కనిపిస్తుంది. భూమిలో తేమ ఎక్కువగా వున్నా లేదా వర్షాలు అధికంగా కురిసినా ఈ తెగులు లక్షణాలు ఎక్కువగా కనిపిస్తాయి.

- దుంపకుళ్ళు వ్యాధి సోకాకుండా నివారించుటలో భాగంగా వ్యాధి సోకని విత్తన దుంపలను సేకరించాలి.
- పసుపు మొక్కలలో ఈ రోగ లక్షణాలను గమనించిన వెంటనే వ్యాధి లక్షణాలు కనిపించిన మొక్కల తోపాటు వాటి పక్కన ఉన్న మొక్కలకి కూడా రిడోమిల్ యం. జెడ్ అనే మందు ద్రావణాన్ని లీటరు నీటికి 3 గ్రాముల వంతున కలిపి ఒక్కొక్క మొక్కకు 200 నుంచి 250 మిల్లీ లీటర్ల చొప్పున మొక్క మొదళ్లలో నేల బాగా తడిచేటట్లు పొయ్యాలి.
- విత్తన శుద్ధిలో భాగంగా లీటరు నీటికి 3 గ్రాముల





**పసుపులో దుంప కుళ్ళు తెగులు - వివిధ దశలు**

మ్యాంకోజేబ్ మరియు 2 మిల్లీ లీటర్ల మోనోక్రోటోఫోస్ మందులను కలిపిన నీటిలో విత్తన కొమ్ములను 30-40 నిమిషాల పాటు ముంచి నీడలో ఆరబెట్టుకున్నాక కిలో విత్తనానికి 5 గ్రాముల ట్రైకోడెర్మ విరిడి అనే జీవ శిలీంద్రనాసినిని పట్టించి పొలంలో నాటుకున్నట్లైతే దుంప కుళ్ళు తగ్గించవచ్చును.

- వేసిన పొలంలోనే పసుపు వేయకుండా వరి, వేరుశనగ, మొక్కజొన్న, జొన్న మొదలగు పంటలతో పంట మార్పిడి చేయాలి.
- పొలంలో దుంపలను విత్తిన తర్వాత జనుము, జీలుగ, వెంపలి, వేప, కానుగ మొదలైన పచ్చిఆకులు లేదా ఎండిన వరి గడ్డి, చెరకు ఆకులను నేలపై దుంపలు మొలకలు వచ్చేంతవరకు కప్పి వుంచడం వలన దుంపకుళ్ళు ఉధృతిని కొంతవరకు తగ్గించవచ్చును.
- తెగులు ఉధృతిని తట్టుకునే రకాలైన సుగుణ, సుదర్శనలను సాగుచేయవచ్చును.
- పొటాష్ మరియు వేప పిండి ఎరువులను తగు మోతాదులో అందించడం ద్వారా తెగులు ఉధృతిని తగ్గించవచ్చును.

## తాటాకు మచ్చ తెగులు :

పసుపు పంటలో ఈ తెగులు ఎక్కువగా ఈదురు గాలులతో కూడిన వర్షాలు, గాలిలో అధిక తేమ మరియు తక్కువ ఉష్ణోగ్రతలు ఉండడం వలన వ్యాపిస్తుంది. సెప్టెంబరు మాసం నుంచి ఈ

తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ఆకులపై పెద్ద పరిమాణంలోనున్న అండాకారపు మచ్చలను అక్కడక్కడ గమనించవచ్చును. మచ్చలు ముదురు గోధుమ వర్ణంలో ఉండి మచ్చ చుట్టూ పసుపు రంగు వలయం ఉంటుంది. ఆకు కాడపై కూడా మచ్చలు ఏర్పడడం వలన ఆకులు క్రిందికి వాలిపోతాయి.



**తాటాకు మచ్చ తెగులు ఆశించిన పసు పు పంట**

- తెగులు ఉధృతి నివారణ కొరకు ముందుగా విత్తన కొమ్ములను లీటరు నీటికి 3 గ్రాముల మెటలాక్సీల్ కలిపిన మందు ద్రావనంలో 30-40 నిమిషాల పాటు ముంచి ఆరబెట్టుకుని నాటడం వలనే తెగులు ఉధృతిని కొంతవరకు అరికట్టవచ్చును.
- మచ్చలు ఉన్న మరియు ఎండిన ఆకులను ఏరి కాల్చివేయాలి.
- తాటాకు మచ్చ తెగులు నివారణకు లీటరు నీటికి 3.0 గ్రాములు డైథేన్-M-45 లేదా 1 గ్రాము బావిస్టీన్ లేదా 1 గ్రాము థయోఫానెట్ మెథైల్ లేదా సాఫ్ అనే మందులను కలిపిన ద్రావణంతో వారం వ్యవధితో 3-4 సార్లు మందులను మార్చిమార్చి పిచికారి చేసి ఈ తెగులు ఉధృతిని అరికట్టవచ్చును.
- మందు ద్రావణం మొక్కలకి బాగా పట్టలంటే లీటరు నీటికి అర మిల్లీ లీటరు సాండోవిట్ అనే జిగురు మందును కలపాలి. వ్యాధి సోకిన ఆకులను కత్తిరించి తగులబెట్టాలి.

## ఆకుమచ్చ / ఆకు ఎండు తెగులు :

ఆకుల పై చిన్న చిన్న పసుపు రంగు మచ్చలు ఏర్పడి క్రమేపీ ఈ మచ్చలు గోధుమ వర్ణంలోనికి మారి ఆకంతా వ్యాపిస్తాయి. నవంబరు-డిశంబరు మాసాలలో ఈ వ్యాధి ఉధృతి అధికంగా ఉంటుంది. పంట ఆఖరి దశలో ఈ తెగులు ఉధృతిని ఎక్కువగా గమనించవచ్చును.

- ఆకుమచ్చ తెగులు నివారణకు లీటరు నీటికి 3.0 గ్రాములు డైథేన్-M-45 లేదా 1 గ్రాము బావిస్టీన్ కలిపిన ద్రావణంతో వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసి ఈ తెగులును అరికట్టవచ్చును.



పసుపు పంటలో ఆకు మచ్చ తెగులు ఆశించిన పత్రాలు

- అలాగే లీటరు నీటికి 1 మిల్లీ లీటరు ప్రాపికొనజోల్ అనే మందును కలిపి కూడా పిచికారి చేయాలి.
- మందు ద్రావణం మొక్కలకి బాగా పట్టలంటే లీటరు నీటికి అర మిల్లీ లీటరు సాండోవిట్ అనే జిగురు మందును కలపాలి. వ్యాధి సోకిన ఆకులను కత్తిరించి తగులబెట్టాలి.

## దుంపతొలుచు ఈగ (రైజోమ్ ఫ్లై):

ఈ పురుగు పిల్ల పురుగులు తెల్లగా బియ్యం గింజల వలె వుండి భూమిలో వున్న దుంపలలోనికి చొచ్చుకొనిపోయి దుంపలోపలి పదార్థాన్ని తినేస్తాయి. అక్టోబరు నుండి పంట చివరి వరకు ఈ సమస్య వుంటుంది. దీనివలన సుడి ఆకు దాని దగ్గరలో ఉండే లేత ఆకులు వాడి గోధుమ రంగుకు మారి ఎండిపోతాయి. మువ్వ సుడిలాగా ఊడివస్తుంది. దుంపలో కణజాలం దెబ్బతింటుంది. పుచ్చు ఆశించిన దుంపలను వండితే తౌర్ర మాదిరిగా కనిపిస్తుంది. మొక్క ఎదుగుదల నిలిచిపోయి నాణ్యత, దిగుబడి చాలా తగ్గుతాయి. దీని నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ కలిపిన ద్రావణంలో దుంపలను నానబెట్టి విత్తనశుద్ధి చేసి నాటుకోవాలి. సమతుల ఎరువులను వాడాలి. దుంపపుచ్చు లక్షణాలు కనపడగానే ఎకరాకు 100 కిలోల వేపపిండిని మొక్కల మధ్య వేయాలి. వేపపిండి లేకపోతే ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3 జి. గుళికలను అదే పరిమాణం గల ఇసుకతో కలిపి పొలమంతా సమంగా చల్లాలి. మురుగు నీరుపోయే సకర్యం కల్పించాలి. మొక్కల మధ్య నీరు నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.



"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# మిరప నారు నాటేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**డా॥ వల్లమూడి విజయ భాస్కర్,** ప్రధాన శాస్త్రవేత్త (హార్టీకల్చర్), సమీకృత రైతు సమాచార కేంద్రం, గన్నవరం, కృష్ణా జిల్లా.

మిరపలో అధిక దిగుబడులు సాధించాలంటే దృఢమైన ఆరోగ్యవంతమైన నారును ఎన్నుకోవాలి. నారు నాటేటప్పుడు తదనంతరం కూడా యాజమాన్యంలో అనేక జాగ్రత్తలు పాటించాలి. వీటిలో కింద సూచించిన కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించడం ద్వారా నాణ్యతతో కూడిన అధిక దిగుబడులు సాధించవచ్చును.

నారు నాటేటప్పుడు 5-6 వారాల వయస్సు కలిగి ఆరోగ్యంగా పెరుగుతున్న నారును నాటడానికి ఉపయోగించాలి. సాయంత్రం పూట లేదా మబ్బులుగా ఉన్న సమయంలో నాటడం మంచిది. మిరప నారును నారుమడి నుండి పీకిన వెంటనే లీటరు నీటికి 2 మిల్లీ లీటర్లు మోనోక్రోటోఫోస్ మరియు 1 గ్రాము కార్బన్డజిమ్ మందును కలిపిన ద్రావణములో 10-15 నిమిషాలపాటు ముంచి నీడలో ఆరబెట్టిన తర్వాత మొక్క వేర్లకి అజోస్పైరిల్లమ్ అనే జీవన ఎరువును పట్టించడం వలన నత్రజని స్థిరీకరణ జరిగి మెక్కలు బాగా ఏపుగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. రెండు లీటర్ల నీటికి 40 గ్రాముల అజోస్పైరిల్లమ్ అనే జీవన ఎరువును కరిగించిన ద్రావణంలో వేర్లు బాగా మునిగేటట్లు 15 నిమిషాల పాటు ముంచి తరువాత పొలంలో నాటాలి లేదా నారు నాటిన తర్వాత అయితే ఎకరం పొలానికి 750-800 గ్రాములు అజోస్పైరిల్లమ్ ను 10 కిలోలు బాగా చివికిన పశువుల ఎరువుతో కలిపి నేలలో చల్లాలి. ఇలా చేయడం ద్వారా భూమిలో నత్రజని స్థిరీకరణ జరిగి మొక్కలు ఆరోగ్యంగా పెరగడమే కాకుండా కూడా నత్రజని ఎరువుపై అయ్యే ఖర్చును తగ్గించవచ్చును. నారు



నాటేటప్పుడు తల్లివేరు తెగిపోవడం లేదా మడత పడకుండా భూమిలోనికి నిటారుగా ఉండేటట్లు జాగ్రత్త వహించాలి.

కాయ తొలిచే పురుగు నివారణ కోసం మిరప నాటేటప్పుడు ఆకర్షణ పైర్లుగా బంతి లేదా ఆముదపు మొక్కలను పొలంలో అక్కడక్కడ నాటుకోవాలి. పొలం చుట్టూ జొన్న లేదా మొక్కజొన్న లాంటి ఎత్తైన పైరులను 2-3 వరుసలలో పెంచడం ద్వారా వెర్రి (వైరస్) తెగులును వ్యాపింపజేసే పేనుబంక పురుగులను కొంత వరకు నివారించవచ్చును. నారు నాటిన తరువాత విరామం లేకుండా కొన్నిరోజులపాటు వర్షాలు పడే ప్రాంతాలలో కలుపు నివారణ కష్టమవుతుంది. ఇలాంటి సందర్భాలలో నాటు వేసే ముందుగా "ట్రెఫ్లాన్ "అనే కలుపు మందును ఎకరానికి 350-400 గ్రాములు చొప్పున నీటిలో కలిపి నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి లేదా "టోక్-ఇ-25" అనే కలుపు మందును ఎకరానికి సరిపడే నీటికి 300 మిల్లీ లీటర్లు కలిపి నేల బాగా తడిచేటట్లు పిచికారి చేయడం ద్వారా దాదాపు మూడు వారాల పాటు కలుపు మొక్కల పెరుగుదలను నివారించవచ్చును.

ఎండిన ఆకులు లేదా వరి పొట్టు లేదా ప్లాస్టిక్ మల్చ్ లేదా అల్యూమినియం ఫాయిల్ను మొక్కల మధ్య సాళ్ళలో పరచడం (మల్చింగ్) ద్వారా నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో నీటిని నిలుపుకునే శక్తిని పెంచడమే కాకుండా కలుపు మొక్కల ఉద్ధృతిని కూడా సమర్థవంతంగా నివారించవచ్చును. అల్యూమినియం ఫాయిల్ లేదా రంపపు పొట్టులను వాడినప్పుడు వికర్షణ ప్రభావం వలన పురుగుల ఉద్ధృతి బాగా తగ్గినట్లు పరిశోధనల ద్వారా గమనించడమైనది. విచక్షణారహితంగా కాంప్లెక్స్ ఎరువులు మరియు పురుగు మందులు వాడకూడదు. నారు నాటేటప్పుడు ఆఖరి దుక్కిలో ఎకరాకు సుమారుగా 10 టన్నుల పశువుల ఎరువు, 40 కిలోల యూరియా, 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ మరియు 15 కిలోల మూ రేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేయాలి. తరువాత పైపాటుగా నత్రజని, పొటాష్ ఎరువులను మూడు దఫాలుగా ప్రతిసారి 40 కిలోల యూరియా మరియు 15 కిలోల మూ రేట్ ఆఫ్ పొటాష్లను నాటిన నెల తరువాత నుండి 3 వారాల వ్యవధితొ వేయాలి సూచించిన మోతాదుకు మించి నత్రజని ఎరువులు వాడరాదు. ఒకే పురుగు మందును పదేపదే పిచికరి చేయకూడదు.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్తో అన్నదాతల సందేహాల నివృత్తి"



# పశువులలో బ్రూసెల్లోసిస్ వ్యాధి

బ్రుసెల్లోసిస్ అనే వ్యాధి పశువులు, జీవాలు,పందులలో బ్రుసెల్లా (బ్రు.అబార్టస్, బ్రు.మెలిటెన్సిస్, బ్రు. సూయిస్) అనే సూక్ష్మజీవి వలన వచ్చే సంక్రమిత వ్యాధి. వ్యాధి సోకిన పశువులలో పశువుకు ప్రాణ నష్టం ఉండదు కాని ఈసుకుపోయిన పిండము, గర్భాశయ స్రావాలతో మేత, నీరు, పచ్చికబయళ్ళు కలుషితమైనప్పుడు వాటిని మేసిన/త్రాగిన ఇతర పశువులకు, ఆంబోతు వీర్యము నుండి ఆడ పశువులకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది.

**వ్యాధి లక్షణాలు :**

చూడి పశువు ఈసుకుపోవడం, పాల ఉత్పత్తి తగ్గిపోవడం, గొడ్డుమోతుదనం, అంబోతులలో బీర్జాలు వాయడం, మోకాలి వాపు వంటివి గమనించవచ్చును. ఒకసారి పశువుకు వ్యాధి సోకితే దాని జీవిత కాలం వ్యాధి పశువులో వుండి సమీప పశువులకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది.

ఈ వ్యాధి పశువులతో సన్నిహితంగా ఉండే మనుషులకు అంటే పాడి రైతులకు, వధ శాలలో పనిచేసేవారికి, పశు వైద్య సిబ్బందికి, వ్యాధి నిర్ధారణా ప్రయోగశాలో పనిచేసేవారికి, పచ్చి పాలు త్రాగే వారికి, వ్యాధితో కలుషితమైన ఐస్ క్రీములు తినేవారికి ఈ వ్యాధి సోకుతుంది. పశువులలో ఈ వ్యాధికి నివారణే కాని చికిత్స లేదు.

**నివారణా చర్యలు:**

- క్రొత్తగా మందలో పశువులను చేర్చుకొనేటప్పుడు వ్యాధి నిర్ధారణా పరీక్షలు చేయించి బ్రూసెల్ల వ్యాధి లేని ఆరోగ్యవంతమైన వాటినే చేర్చుకోవాలి.





- అంతేకాకుండా ప్రతి సంవత్సరము ఈ వ్యాధినిర్ధారణా పరీక్షలు చేయించి వ్యాధి సోకిన పశువులను వేరు చేసి వ్యాధి వేరే వాటికి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
- పశువులు ఈసుకుపోయినప్పుడు కూడా కారణము తెలుసుకొనుటకు వ్యాధి నిర్ధారణా పరీక్షలు చేయించాలి.
- కొట్టాలలో గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేటట్లు నిర్మించాలి.
- మందను క్రిక్కిరిసి వుంచకూడదు.
- 4-8 మాసాల వయసు గల పెయ్యదూడలకు వ్యాధి నివారణా టీకా మందులను ఇప్పించాలి. ( దాని జీవితకాలంలో ఒక్కసారి ఇస్తే సరిపోతుంది)

**జాతీయ పశువ్యాధి నివారణా కార్యక్రమము-బ్రుసెల్లోసిస్ వ్యాధి**

2009-10 సంవత్సరములో బ్రుసెల్లా వ్యాధి నివారణా పధకము ప్రారంభము అయినది. పాడి పశువులలో ఈ వ్యాధి వుందో లేదో కనుగొనటానికి పాల సేకరణ కేంద్రాలలో పాల క్యానులనుండి పాల నమూనాను సేకరించి వ్యాధి నిర్ధారణా పరీక్షలను నిర్వహిస్తారు. ఆ పరీక్షలలో వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే ఆ పాలు ఏ పశువులవో వాటి రక్త నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణా పరీక్షలను నిర్వహించి వ్యాధి వున్నట్లు నిరూపణ అయితే ఆ గ్రామములో 4 నుంచి 8 మాసాల పెయ్యదూడలకు బ్రుసెల్లా వ్యాధి రాకుండా టీకా మందు ఇచ్చేవారు. చాలా తక్కువ సంఖ్య లో పెయ్యదూడలకు టీకా మందులను ఇచ్చేవారు. ఇలా పరిమిత సంఖ్యలో పెయ్యదూడలకు టీకా మందులను ఇవ్వడము వలన బ్రుసెల్లా వ్యాధిని సమూలముగా నివారించలేమని భారత ప్రభుత్వము దేశ వ్యాప్తముగా ఈ కార్యక్రమాన్ని విస్తరించారు. అందువలన మనుష్యలో కూడా ఈ వ్యాధి ప్రాబల్యాన్ని తగ్గించ వచ్చును. పెయ్య దూడలకు టీకా వేసిన 61 నుండి 120 రోజులలోపు టీకా సామర్ధ్యాన్ని పరీక్షించడానికి రక్తనమూనాలను సేకరిస్తారు.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."



# పశువుల్లో వ్యాధి నిరోధక టీకాలు



డా. చైతన్య యలవర్తి, అసిస్టెంట్ ప్రొఫెసర్, వెటర్నరీ మెడిసిన్, గన్నవరం

## 1. పాడి పశువుల వ్యాధి నిరోధక టీకాల పట్టిక

| క్ర. సం. | వ్యాధి | టీకా వెయ్యవలసిన వయస్సు | మోతాదు | టీకా వెయ్యవలసిన సమయం | తిరిగి టీకా వెయ్యవలసిన సమయం |
|---|---|---|---|---|---|
| 1. | గొంతు వాపు | 4 నెలల నుండి | తయారీదారు సూచన అనుసరించి | మే నెలలో | ప్రతి సంవత్సరం |
| 2. | జబ్బ వాపు | 4 నెలల నుండి | తయారీదారు సూచన అనుసరించి | మే నెలలో | ప్రతి సంవత్సరం |
| 3. | గాలికుంటు | 3 నెలల నుండి | తయారీదారు సూచన అనుసరించి | వ్యాధి నిర్ధారణ జరిగిన తరువాత | ప్రతి సంవత్సరం |
| 4. | బ్రూసెల్లోసిస్ | 4 నెలల ఆడ పశువులు | తయారీదారు సూచన అనుసరించి | వ్యాధి నిర్ధారణ జరిగిన తరువాత | ప్రతి సంవత్సరం |

## 1 ఎ. లేగ దూడల్లో టీకా

| క్ర. సం. | అంటు వ్యాధి పేరు | టీకాలు వేయవలసిన వయస్సు | బూస్టర్ డోస్ |
|---|---|---|---|
| 1. | గాలి కుంటు వ్యాధి | 1.5 - 2 నెలల వయస్సు | 30-40 రోజుల తర్వాత |
| 2. | గొంతు వాపు వ్యాధి | 5 నెలలు | 30-40 రోజుల తర్వాత |
| 3. | జబ్బ వాపు వ్యాధి | 6 నెలలు | 30-40 రోజుల తర్వాత |
| 4. | బ్రూసెల్లోసిస్ (కాటన్ స్టెయిన్) | 4-8 నెలలు | 30-40 రోజుల తర్వాత |
| 5. | థైలేరియాసిస్ వ్యాధి | 4 నెలలు | 30-40 రోజుల తర్వాత |
| 6. | దొమ్మ వ్యాధి | 7 నెలలు | 30-40 రోజుల తర్వాత |
| 7. | శ్వాసకోశ వ్యాధి (ఐ.బి.ఆర్.) | 1.5 నెలలు | 3 మాసాలు |

టీకాలు వేయించే ముందు లేగ దూడలన్నింటికి అంతర పరాన్న జీవుల నిర్మూలన మందులు త్రాగించాలి.

## 2. కోళ్ళ టీకాలు/వాక్సినేషన్

| క్ర.సం. | వయస్సు | టీకా పేరు | మార్గము | మోతాదు |
|---|---|---|---|---|
| 1. | 1వ రోజు | మ్యారేక్స్ | చర్మం కింద | 0.2 మి.లీ. |
| 2. | 4వ రోజు | కొక్కెర (లసోట) | కన్ను / ముక్కులో | 1 చుక్క |
| 3. | 14వ రోజు | గంభోరా | కన్ను / ముక్కులో | 1 చుక్క |
| 4. | 24వ రోజు | కొక్కెర (లసోట) | త్రాగు నీటిలో | |
| 5. | 6వ వారము | మశూచి | కండకు | 0.2 మి.లీ. |
| 6. | 8వ వారము | కొక్కెర ($R_2B$) | కండకి | 0.5 మి.లీ. |



- నట్టల మందు త్రాగించిన 3-7 రోజుల తర్వాత టీకాలు వేయించాలి.
- పెద్ద రోగం, చీటుకు రోగం, తల్లి రోగం, నల్ల బాటు టీకాలను ప్రతి సంవత్సరం ఇప్పించాలి.
- పిల్లలకి 2వ నెల తర్వాత చిటుకు రోగము, పెద్ద రోగము టీకాలు ఇప్పించాలి.
- పిల్లలకి 2వ నెల తర్వాత ప్రతి నెలా 6వ నెల వరకు నులి పురుగులు, బద్దె పురుగుల నివారణ కోసం నట్టల మందు ఇవ్వాలి.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



# ఆహారంలో చిరు ధాన్యాల ప్రాధాన్యత

డా॥ కె. భాగ్యలక్ష్మి, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త, ఆమదాలవలస, శ్రీకాకుళం జిల్లా

మారుతున్న ఆహారపు అలవాట్లు మరియు జీవన శైలి వలన ప్రజలు ఎన్నో దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. దీనివలన ప్రస్తుత కాలంలో ప్రజలు రక్తపోటు, మధుమేహం మరియు హృద్రోగాలకు గురౌతున్నారు. ఈ పరిస్థితుల్లో మనం తప్పనిసరిగా గుర్తించాల్సిన అంశం ఏమనగా మన తినే ఆహారంలో పోషక విలువలు ఉండేటట్లు చూసుకోవడం. అందువలన వరి బియ్యం, గోధుమలతో పాటు అనేక పోషక విలువలున్న చిరుధాన్యాలను మన ఆహారంలో తీసుకోవడం ఏంతో అవసరం. మన పూర్వీకులు తమ ఆహారం లో చిరుధాన్యాలయిన జొన్నలు, రాగులు, కొర్రలు, ఆరికెలు, వరిగెలు, సామలు మరియు ఊదలు ఎక్కువగా తీసుకునేవారు. కాలక్రమేణా వీటిని ఆహారం లో తీసుకోవడం గణనీయంగా తగ్గిపోయింది, అయితే ఈ చిరు ధాన్యాలలో ఎన్నో పోషక విలువలు ఉన్నాయి. అందువల్ల వీటిని మనం రోజూ తీసుకునే ఆహారంలో చేర్చవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## చిరుధాన్యాలు పోషక విలువలు:

చిరుధాన్యాలలో మాంసపుకృతులు, విటమిన్లు, ఖనిజ లవణాలు మరియు పీచు పదార్థం వరి, గోధుమల కన్నా అధికశాతం లో ఉండటం వలన ఇవి ఆరోగ్యానికి ఏంతో మంచివి. అందువలన ఇవి మధుమేహం, ఊబకాయం, కొలెస్ట్రాల్ మొదలైన జీవనశైలి రుగ్మతలను అదుపులో ఉంచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి. చిరుధాన్యాలలో ఈ క్రింద పేర్కొనిన పోషక పదార్థాలు అధికం గా ఉన్నాయి.

**సూక్ష్మపోషకాలు :** ఇనుము, క్యాల్షియం, జింకు వంటి సూక్ష్మ పోషకాలు వరి బియ్యంలో కంటే చిరుధాన్యాల్లోనే అధికం. ముఖ్యంగా సజ్జలు, సామల్లో ఇనుము అనే ఖనిజ లవణం దాదాపు మాంసంతో సమానంగా ఉంటుంది. ఆకుకూరల్లో కూడా ఇంత ఇనుము ఉండదు. జొన్నలు, రాగుల్లోనూ ఇనుము ఎక్కువగానే ఉంటుంది. ఇనుము రక్తహీనత తగ్గించడానికి ప్రదాన పాత్ర పోషిస్తుంది.

**క్యాల్షియం:** చిరుధాన్యాలయిన రాగులు లేదా చోడిలో ఎముకుల ధృడత్వానికి అవసరమయ్యే క్యాల్షియం దాదాపు పాలతో సమానంగా ఉంటుంది. వంద గ్రాముల రాగుల నుంచి 344 మి.గ్రా. కాల్షియం లభిస్తుంది. (కప్పు పాల నుంచి 300 మి.గ్రా. కాల్షియం లభిస్తుంది) అందుకే ఒకప్పుడు రాగులను 'పేదవాడి పాలు'గా పిలిచేవాళ్ళు.

**మాంసకృత్తులు :** జొన్నలు, సజ్జలు, కొర్రల్లో గోధుమలతో సమానంగానూ, రాగులు, వరిగెలు, సామల్లో బియ్యంతో సమానంగానూ మాంసకృత్తులు ఉంటాయి.

**కొవ్వు :** తవుడు తీసేస్తాం కాబట్టి బియ్యంలో కొవ్వు ఉండదు. కానీ చిరుధాన్యాల్లో పొట్టుతీసినా కాస్త కొవ్వు ఉంటుంది. పైగా ఇది మంచి కొవ్వు. ముఖ్యంగా సజ్జల్లో కొవ్వు మోతాదు ఎక్కువ, అందుకే వీటితో శక్తి బాగా లభిస్తుంది. సజ్జలు, సామలు, కొర్రల్లో 4–5 గ్రాములు కొవ్వు, రాగులు, వరిగెలు, జొన్నల్లో 1.5 – 2 గ్రాముల కొవ్వు ఉంటుంది. కొద్ది మోతాదులోనే ఉన్నా ఈ కొవ్వులో మన శరీరానికి చాలా అవసరమైన కొవ్వు ఆమ్లాలు, ఒమేగా 6 ఆమ్లాలు ఉండటం గమనార్హం. అందువల్ల ఇవి గుండెకు ఎంతో మేలు చేస్తాయి.

**శక్తి :** బియ్యంలో మాదిరిగానే చిరుధాన్యాలతోనూ 330 – 340 కిలో కేలరీల శక్తి లభిస్తుంది. సజ్జల నుండి కాస్త ఎక్కువ లభిస్తుంది.

**పీచు :** బియ్యంతో పోలిస్తే పీచు చిరుధాన్యాల్లో 66% అధికం. వీటిల్లో నీటిలో కరిగే రకం పీచు (1–2%) కరగని రకం పీచు (8%) రెండూ ఉంటాయి. కాబట్టి వీటితో మలబద్ధకం నివారించవచ్చు. ఈ పీచు పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందటానికీ దోహదం చేస్తుంది.

## వ్యాధుల నివారణలో చిరుధాన్యాల పాత్ర :

చిరుధాన్యాలు శరీరానికి అవసరమైన పోషకాలను అందించడమే కాకుండా జీవనిశైలి వ్యాధుల నివారణలో కూడా ప్రముఖ పాత్ర వహిస్తాయి. ఊబకాయులకు బరువు తగ్గడానికి, కొలెస్ట్రాల్ తగ్గేందుకు, జీర్ణ సమస్యల నివారణకు, గర్భిణీలకు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు, రక్తహీనత నివారణకు, ఎముకల గట్టితనానికి ఇవి చాలా ఉపయోగపడతాయి





"చీడపీడలపై మీ సందేహాలను 8331056028 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# ఖరీఫ్‌లో వర్షాధార నల్ల నేలల్లో లాభదాయకంగా ఉన్న సజ్జ సాగు - విజయగాథ




నెల్లూరు జిల్లా కొండాపురం మండలము నేకునాంపేట గ్రామంలో ఖరీఫ్ లో నల్ల నేలల్లో వర్షాధారాంగా 60 ఎకరాలలో చిరు ధాన్యాల అభివృద్ధి పథకం క్రింద సజ్జ సాగు చేసి మంచి లాభం పొందారు.

సాధారణంగా నెల్లూరు జిల్లాలో నల్ల నేలల్లో కేవలం రబీలో వర్షాదారంగా ఎక్కువగా శనగ, కొంతమేర పొగాకు అక్కడక్కడ మినుము సాగు చేస్తారు. అదేవిధంగా కొండాపురం మండలము లోని అత్యధిక భూమి నల్లనిదే. మొత్తం 10 వేల ఎకరాల నల్ల నేలలో సింహ భాగం 6500 ఎకరాలలో శనగ,1500 ఎకరాలలో పొగాకును,1500 ఎకరాలలో మినుము, జొన్నరబీలో (%వాష్-ఖీవఎ%) సాగు చేస్తున్నారు. అంటే జూన్-సెప్టెంబర్ నెలల్లో భూమి ఖాళీగా ఉంటుంది. ఇంతకు పూర్వం పొగాకు సాగు చేసే పొలాల్లో మాత్రం నువ్వు పంటమే నెలలో వర్షాలు పడితే సాగు చేసే వారు కాని వర్షాలు సరిగ్గా పడక దిగుబడులు చాల తక్కువగా వస్తున్నందున ఫిల్లోడి తెగులు వల్ల గత కొన్నేళ్ళుగా నువ్వుల సాగు చేయటం లేదు. ఈ విధంగా వేల ఎకరాలు నల్ల నేలల్లో తేమ నిలుపుకొనే శక్తి ఎక్కువ ఉండి ఒకటి రెండు వానలు పడితే కరువును తట్టుకొని తక్కువ పెట్టుబడితో, చీడ పీడలకు గురికాని చిరు ధాన్యాలను పండించాలనే ఉద్దేశముతో ఈ ఖరీఫ్ లో నల్ల నేలల్లో ముఖ్యముగా రబీలో శనగ, పొగాకుపంటలను సాగు చేసే పొలాలలో చిరు ధాన్యాల అభివృద్ధి పథకం క్రింద కొండాపురం మండలములో కనీసం 100 ఎకరాల్లో సజ్జ పండించాలని నిర్దేశించినారు. ఈ 100 ఎకరాల్లో నేకునాంపేటలో 60 ఎకరాలు వెలిగండ్ల,30 ఎకరాలుతూర్పు ఎర్రబల్లిలో 10 ఎకరాలలో వర్షాదారంగా జూన్ నెలలో విత్తినారు. సెప్టెంబరు మొదటి వారంలో కోసినారు. భూమిని రెండు సార్లు గొర్రుతో దున్ని తరువాత ఎకరాకు 3 కిలోల హైబ్రిడ్ సజ్జ విత్తనాలైన బయోసీడ్స్ %వా+%369 మరియు శ్రీ కామాక్షి అగ్రి సీడ్స్ వారి కర్ణ-109 రకాలు విత్తినారు. ఎటువంటి రసాయనిక ఎరువులు, పురుగు, కలుపు లేదా శిలీంద్ర మందులు వాడలేదు. అంతర సేద్యము చేయలేదు. కత్తెర పురుగు కనిపించినా మందులు వాడలేదు ఎటువంటి నష్టము కలుగలేదు. ఎండాకాలం గనుక ఏ తెగులు రాలేదు. బలమైన నల్ల నేలలైనందున గత రబీ లో శనగ, పొగాకు పైర్లకు వాడిన అధిక రసాయనిక ఎరువుల వలన ఎటువంటి ఎరువులు వాడనప్పటికీ పైరు చాలా బలంగా పెరిగి బాగా పిలకలు తొడిగి (గంట కట్టి) మంచి దిగుబడి వచ్చినది. 90 రోజుల తరువాత పైరు మిషన్ (మల్టి క్రాప్ త్రేషర్) తో చాలా తేలిగ్గా కోసినారు.

| క్ర. సంఖ్య | చేపట్టిన పని | అయిన ఖర్చు (రూ.లలో) |
|---|---|---|
| 1 | ఒక ఎకరానికి దున్నడానికి | 1500-00 |
| 2 | విత్తనం ఖర్చు | 660-00 |
| 3 | విత్తనం విత్తడానికి | 800-00 |
| 4 | మిషనుతొ కోత కోయడానికి | 2500-00 |
| 5 | పంట నూర్చిన ఖర్చు | 2500-00 |

దిగుబడి ఎకరాకు 15 క్వింటాలు దిగుబడి వచ్చినది. క్వింటాలుకు రూ. 2500-00 వంతున అనగా ఎకరాకు రూ.37500-00 వచ్చినది. ఖర్చులు ఎకరాకు రూ.7960-00 పోగా రైతుకు ఎకరానికి రూ. 29540-00 లు నికర ఆదాయం వచ్చినది. ఈ విధంగా శనగ, పొగాకు పొలాల్లో సజ్జతో పంట మార్పిడి చేయుటవలన శిలీంధ్ర తెగుళ్ళు రావు. ముఖ్యంగా శనగలో ఎండు తెగులు రాదని నేకునాంపేట గ్రామ రైతులు తెలియచేశారు. నేకునాంపేట గ్రామములో సజ్జ పంట కోతలు జరిగేటప్పుడు వ్యవసాయశాక అధ్వర్యంలో క్షేత్ర దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి చుట్టు పక్కల గ్రామాల రైతులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి ఖరీఫ్ లో వర్షాధార పంటలుగా చిరుధాన్యాలను సాగుచేయడం వలన వచ్చు ఆదాయాన్ని సాగు చేసిన రైతుల ద్వారా మిగతా రైతులకు తెలియచేయడం జరిగినది. ఈ గ్రామ రైతులు పొందిన ఆదాయాన్ని ప్రత్యక్షంగా చుసిన మిగిలిన గ్రామాల రైతులు కూడా ఖరీఫ్ సీజన్ లో మా గ్రామాల పొలాలను ఖాళీగా పెట్టకుండా మేము కూడా చిరుధాన్యాలు సాగు చేయడానికి ఆశక్తిని వ్యక్తపరిచారు.

**శ్రీ యన్.రామిరెడ్డి**, ఎడిఏ,
వింజమూరు, నెల్లూరు జిల్లా
8331057192

**శ్రీ బొద్దు మాలకొండారెడ్డి**
నేకునాంపేట గ్రా., కొండాపురం మం.
9959100963

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



# పుట్ట గొడుగుల పెంపకం – విజయగాధ



డా॥ యం. గంగాదేవి, శాస్త్రవేత్త, కృషి విజ్ఞానకేంద్రం, గుంటూరు

కృషి విజ్ఞాన కేంద్రం, లాం, గుంటూరు మరియు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, గుంటూరు వారు 2018–19 సంవత్సరం నుండి పుట్టగొడుగుల పెంపకంపై 6 రోజుల వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2018–19 నుండి ఇప్పటి వరకు దాదాపు 5 మంది రైతుల చిన్న స్థాయిలో పుట్టగొడుగుల ఉత్పత్తి కేంద్రాలు స్థాపించి పుట్టగొడుగులను ఉత్పత్తి చేసి అధిక ఆదాయం పొందుతున్నారు. అందులో అల్లూరి రామకృష్ణది పాలపుట్టగొడుగుల ఉత్పత్తి:

అల్లూరి రామకృష్ణది తాడికొండ (మండలం), దామరపల్లి గ్రామం, ఈయన ఒక సాధారణ మధ్యతరగతి మనిషి. అతని వృత్తి ఏ.సిలు, ఫ్రిజ్‌లు రిపేరు చేయటం. అయితే ఆ సంపాదన అతని కుటుంబ పోషణకు సరిపోక అదనపు ఆదాయ మార్గాల కొరకు అన్వేషిస్తూ అతని స్నేహితుల ద్వారా పుట్టగొడుగుల పెంపకం, ఒకరు ఆదాయం మార్గ ం అని తెలుసుకున్నారు. ఆ సమయంలో కృషి విజ్ఞాన కేంద్రంలో అగ్రగామి విభాగం శాస్త్రవేత్త డా॥ యం. గంగాదేవి మరియు కె.వి.కె. సమన్వయకర్త డా॥ యం. రాజకిషోర్ గారి ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకంపై వృత్తి విద్యా నైపుణ్య శిక్షణా కార్యక్రమాల కొరకు దినపత్రికలలోని ప్రచురణ చూసి కృషి విజ్ఞాన కేంద్రం, లామ్, గుంటూరు వారిని సంప్రదించటం జరిగింది. వారు కె.వి.కె. – ఆత్మ సంయుక్తంగా నిర్వహించే STRY – గ్రామీణ యువరైతులకు వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమాలలో పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణను రామకృష్ణ






మరియు యువరైతులకు వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమాలలో పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణను రామకృష్ణ మరియు అతని భార్యను ఎంపిక చేయటం, నవంబర్ 2019లో 6 రోజుల శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమము జరుగుతున్నప్పుడు డా॥ వి.పి. చహల్, ADG – విస్తరణ విభాగం, ICAR న్యూఢిల్లీ మరియు డా॥ వై.జి. ప్రసాద్ గారు డైరెక్టరు అటారి, హైదరాబాద్ వారు శిక్షణా కార్యక్రమములో అతను కనబరుస్తున్న ప్రతిభను బట్టి రూ.10,000/– అక్షరాల పదివే రూపాయలు పుట్టగొడుగుల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు ఆర్థిక సాయం అందజేశారు.

రామకృష్ణకి ఈ ఆర్థిక సహాయం సొంత పుట్టగొడుగుల తయారి కేంద్రం ఏర్పాటుకు ఎంతో దోహదపడింది. ఆ విధంగా ఆయన దామరపల్లి గ్రామంలో తన సొంతస్థలంలో తక్కువ స్థాయిలో పుట్టగొడుగుల ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించుకున్నారు. దానికి ఆయన మొదట 16 పుట్టగొడుగుల ఉత్పత్తి సంచులను తయారు చేస్తూ ఈ బ్యాచ్‌ల సంచుల నుండి 21 రోజులకి 200 కేజీల పుట్టగొడుగులను ఉత్పత్తి చేసి వీటిని స్థానిక మార్కెట్‌లో కిలో 220 రూపాయలకు విక్రయిస్తూ తన తయారి ఖర్చు పోను నెలకి రూ. 25,800/– రూపాయల అదనపు ఆదాయం పొందారు.

డా॥ యం. గంగాదేవి
9490035258

శ్రీ అల్లూరి రామకృష్ణ
9966490722

"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# జిల్లా వనరుల కేంద్రం మరియు శాస్త్రవేత్తల క్షేత్ర పర్యటన

## తూర్పు గోదావరి జిల్లా

### అధిక వర్షాలు, వరదలువల్ల పంటనష్టాలను తగ్గించుకునే చర్యలు

**ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వలన తూర్పు గోదావరి జిల్లాలో పంట కాలువలు, మురుగు కాలువలు పొంగి పది రోజుల వరకునీరుపోక పంటలన్నీ ముంపుబారినపడి దెబ్బతినటం జరిగింది.దాదాపు 400 హెక్టారులకు పైబడి వరి, ప్రత్తిపంటలు ముంపుబారినపడ్డాయి.ఇలా దెబ్బతిన్న పంటలను జిల్లా వనరుల కేంద్రం శాస్త్రవేత్తల బృందం వివిధ మండలాలలో పర్యటించి రైతులకు పలు సూచనలు చేసింది.**

### వరి :

- నాట్లు వేసిన 10 రోజులకు ఎక్కువగా ముంపుకు గురైన వరిపైరు పూర్తిగా కుళ్ళిపోవటం, కుదుళ్ళు పైకి తేలిపోవటం జరిగిన సందర్భాలలో 30-35 రోజుల వయస్సు కల వరినారును సేకరించి తిరిగి నాట్లు వేసుకోవాలి.
- వరి పైరు దుబ్బులు తొడిగే దశలో 10-12 రోజులు నీటి ముంపువున్న వరి పైరుకు నష్టం లేకపోయినా, వరిమొక్క చివరి లేత ఆకులు నీటిపైన తేలివుండటం అవసరం. నీరు కాలువలు ద్వారా బయటకు తీసివేసి 1-2రోజుల తర్వాత 20కిలోల యూరియా +15 కిలోల పొటాష్ ఎరువులను బూస్టర్ డోస్‌గా వేసి 24 గంటల తర్వాత పొలానికి నీరు పెట్టాలి.



ముంపు బారినపడ్డ వరిపొలాలు రాజోలు గ్రామం, రాజోలు మండలం

- నీరు పూర్తిగా తీయలేని పక్షంలో పొలంలో 2% యూరియా లేదా 1% పొటాషియం నైట్రేట్ పిచికారీ చేయటంవలన పైరు పుంజుకుంటుంది.
- పంట కాల్వల్లోనూ, మురుగు కాల్వల్లోనూ నీటి ప్రవాహాన్ని అడ్డగించే తూటికాడ, గుర్రపుడెక్క వంటి వాటిని ముందుగానే తొలగించాలి.
- ముందు జాగ్రత్త చర్యగా రైతులు సమిష్టిగా, మురుగు కాల్వల పూడికలు తీయడానికి సన్నద్ధంగా వుండాలి.



ముంపు బారినపడ్డ వరి అయినాపురం గ్రామం, ముమ్మిడివరం మండలం

### మొక్కజొన్న :

- ప్రస్తుతం మొక్కజొన్నపంట శాఖీయదశ నుండి పుష్పించేదశ వరకు వివిధ దశలలో ఉంది. ఈ దశలో అధికవర్షం కారణంగా పంట ఒరిగే అవకాశం ఉన్నప్పటికీ స్వాభావికంగా పంట తేరుకునే అవకాశం ఉంటుంది. ముంపు ఎక్కువగా ఉన్న చేలలో నీటిని మురుగు కాలువల ద్వారా బయటకు తీసివేయాలి.
- వర్షం కారణంగా పంట పొలంలో అధికంగా చేరిన నీటిని తీసివేయాలి. తెగుళ్ళు వ్యాపించకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా 2.5 గ్రాముల మాంకోజెబ్ పొడి మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
- భూమి కొద్దిగా ఆరిన తరువాత అంతర కృషి చేసి భూమికి గాలి తగిలేట్టు చేయాలి.ఒక శాతం యూరియా అంటే 10 గ్రాములులీటరు నీటికి కలిపి పంట మీదే పిచికారి చేయాలి. ఎకరాకి 20-25 కిలోల యూరియా పై పాటుగా పంటకు అందించాలి.

- మొదలు కుళ్ళు, ఆకు కుళ్ళు ఆశించకుండా 0.3% కాపర్ ఆక్సీక్లోరైడ్(COC) మందు ద్రావణాన్ని మొక్క పైన, మొక్క మొదలు వద్ద పూర్తిగా తడిచేట్టు పిచికారీ చేయాలి. అవసరాన్ని బట్టి 15-20 రోజుల తర్వాత మరోసారి చేయాలి.



కాట్రావులపల్లి గ్రామం, జగ్గంపేట మండలం నందు మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

**మిరప :**

- వర్షం కారణంగా పంట పొలంలో అధికంగా చేరిన నీటిని తీసివేయాలి.
- పై పాటుగా ఎకరానికి 15-20 కిలోల యూరియా మరియు 10 కిలోల పొటాష్ ఎరువులను వేసుకోవాలి.
- పంట తేరుకోవడానికి 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్క వేర్ల దగ్గర మట్టి పూర్తిగా తడిచేటట్లుగా పిచికారీ చేసుకోవాలి.



కాట్రావులపల్లి గ్రామం, జగ్గంపేట మండలం నందు మిరప పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

**ప్రత్తి :**

- ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురిసే వర్షాలకు ప్రత్తి చేలలో నీరు నిలిచిపోయి ఇవక(తేమ) పట్టి పెరుగుదల కుచించుకుపోయి మొక్కలు పెరగవు.
- 50రోజుల వయస్సుకల ప్రత్తిపైరులో ఖాళీలు ఏర్పడితే ఆ ఖాళీలలో మొక్కజొన్న విత్తనాలని విత్తుకోవాలి, ఇంకా చిన్నవయస్సులోఅయితే ప్రతి విత్తనాలను విత్తుకోవాలి.
- ప్రత్తి చేలో బూస్టర్ డోస్ గా ఎకరానికి 20 కిలోల యూరియా మరియు 10 కిలోల పొటాష్ నేల ఆరగానే వెంటనే పై పాటుగా వేయాలి, వేపపిండిని కూడా వేసుకోవాలి.
- వరద తాకిడికి గురైన ప్రత్తి పైరుపై 2 శాతం యూరియా ద్రావకంతో పాటు, 10 గ్రాముల మెగ్నీషియమ్ సల్ఫేటు + 5గ్రాములఅన్నభేది + 0.5 గ్రాముల సిట్రిక్ ఆమ్లం ఒక లీటరు నీటికి కలిపి సరిపడా మందు ద్రావణాన్ని పిచికారీ చేయాలి.
- మొదలు కుళ్ళు సోకకుండా 10 గ్రాముల ట్రైకోడెర్మ విరిడి లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళలో వేయాలి.
- ఎండుతెగులును నివారించడానికి 3గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును(లేదా) 1గ్రాము కార్బెండజిం(లేదా)1గ్రాము బినోమిల్మందును లీటరునీటికి కలిపి మొక్క వేర్ల దగ్గర మట్టి పూర్తిగా తడిచేటట్లుగా పిచికారీ చేసుకోవాలి.
- గడ్డిజాతి కలుపుమొక్కలను నిర్మూలించడానికి 2మి.లీ.(ఎకరానికి 400మి.లీ.మందును 200లీటర్ల నీటికి కలపాలి) క్విజలోఫాప్ఇథైల్ కలుపు మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
- వెడల్పాటి కలుపు మొక్కల నివారణకు 1.25 మి.లీ.పైరిథయోబ్యాక్ సోడియం కలుపుమందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
- రసంపీల్చే పురుగుల నివారణకు 1.6మి.లీ.మోనోక్రోటోఫాస్ (లేదా) 1.5గ్రా ఎసిఫేట్ (లేదా) 0.4మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ (లేదా)2 మి.లీ. ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.



కాట్రావులపల్లి గ్రామం, జగ్గంపేట మండలం నందు ప్రత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

"చీడపీడలపై మీ సందేహాలను 8331056150 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

## టూకీగా...

### ప్రధాన మార్కెట్ యార్డుల్లో అగ్రి ల్యాబ్‌లు



రాష్ట్రంలోని ప్రధాన మార్కెట్ యార్డుల్లో పంటల నాణ్యతను పరిశీలించే ల్యాబ్‌లు ఏర్పాటు చేసే దిశగా మార్కెటింగ్ శాఖ చర్యలు చేపట్టింది. పంటల కొనుగోలు కేంద్రాలు, గుంటూరు మిర్చి యార్డు వంటి రెగ్యులర్ మార్కెట్లలో పంటల నాణ్యత, ధరల నిర్ణయం విషయం రైతులు, వ్యాపారులు, అధికారుల మధ్య తరచూ వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన మార్కెట్ యార్డుల్లో ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ శాఖ నిర్ణయం తీసుకుంది. సీజన్‌లో రోజుకు లక్ష క్వింటాళ్ళకు పైగా మిర్చి అమ్మకాలు సాగే గుంటూరు యార్డులో ఘాటు రంగును బట్టి ధర నిర్ధారణ చేస్తున్నారు. ఇది సాంకేతికంగా లేకపోవడం వల్ల తరచూ రైతులు, వ్యాపారుల మధ్య వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. అలాంటి సందర్భాల్లో అధికారులు ఆ పంట శాంపిల్స్‌ను ప్రైవేట్ ల్యాబ్‌లకు పంపి వివాదాన్ని పరిష్కరిస్తున్నారు. ఇది కొంత జాప్యంతో కూడిన పని కావడంతో ఇటీవల గుంటూరు యార్డులోనే పంటల నాణ్యతను పరిశీలించే ల్యాబ్ ఏర్పాటు చేశారు. హెచ్‌పీఎల్‌సి పరికరం ద్వారా మిర్చిలో ఘాటును తెలుసుకునే సౌలభ్యం కలుగుతోంది. యూవీ స్పెక్ట్రో ఫోటోమీటర్ ద్వారా రంగు లోని విలువను తెలుసుకుంటున్నారు. వీటిని బట్టి పంట ధర నిర్ణయిస్తారు.



### కొబ్బరి ఉత్పత్తిలో అగ్రగామి కావాలి

కొబ్బరి ఉత్పత్తిలో మన రాష్ట్ర రైతులు దేశంలోనే అగ్రగామిగా నిలవాలని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కురసాల కన్నబాబు ఆకాంక్షించారు. కొబ్బరి ఉత్పత్తిలో మన రైతులు దేశంలో 4వ స్థానంలో.. ఉత్పాదకతలో మొదటి స్థానంలో ఉన్నారన్నారు. ఉత్పత్తి విషయంలోనూ తొలి స్థానంలో నిలిచేలా శాస్త్రవేత్తలు, రైతులు సంయుక్తంగా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో కొబ్బరి సాగు, సమస్యలు, పరిష్కారాలపై అంబాజీపేట కొబ్బరి పరిశోధనా కేంద్రం శుక్రవారం నిర్వహించిన వెబినార్‌లో శ్రీ కన్నబాబు విజయవాడ నుంచి పాల్గొన్నారు. కొబ్బరిలో మేలైన వంగడాల రూపకల్పన, ఉత్తమ యాజమాన్యం ద్వారా దిగుబడి పెంచాలని, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఈ ఏడాదిని కొబ్బరి సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో కొబ్బరి రైతుల పట్ల ప్రభుత్వానికి మరింత బాధ్యత పెరిగిందన్నారు. కొబ్బరి రైతుల ఆదాయం పెంచేలా, ఉత్పత్తిలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడేలా అంబాజీపేట కొబ్బరి పరిశోధనా కేంద్రం మరింం నాణ్యమైన పరిశోధనలు చేయలని, రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ సహాయకుల ద్వారా కొబ్బరి రైతుల సమస్యలను తెసుసుకోవాలని ఆయన అన్నారు.

### పొగాకు రైతుకు రూ. 130 కోట్ల లబ్ధి

పొగాకు రైతుల్ని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. వ్యాపారులతో పోటీపడి మార్క్‌ఫెడ్ పొగాకు కొనుగోలు చేస్తుండటంతో పంట ధర పెరుగుతోంది. దీంతో రైతుకు మంచి రేటు వస్తోంది. జూన్ నెలాఖరు వరకు ముప్పతిప్పలు పెట్టిన వ్యాపారులు ప్రభుత్వ జోక్యంతో పంట కొనుగోలుకు ముందుకొస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం టుబాకో బోర్డు ఆధ్వర్యంలో వేలం కేంద్రాలను ప్రారంభించినా కోవిడ్ కారణంగా ఎగుమతులు ఆగిపోవడంతో స్థానిక వ్యాపారులు సిండికేట్‌గా మారి రైతుల నుంచి చౌకగా కొనుగోళ్ళకు ప్రయత్నించారు. నష్టపోతున్న పొగాకు రైతులు ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారికి పరిస్థితి వివరించడంతో వెంటనే స్పందించి కొనుగోలు బాధ్యతను మార్క్‌ఫెడ్‌కు అప్పగించారు. జూలై మొదటి వారం నుంచి మార్క్‌ఫెడ్ అన్ని వేలం కేంద్రాల్లో వ్యాపారులతో పోటీపడి పొగాకు కొనుగోలు చేయడంతో ఇప్పటివరకు 49 మిలియన్ కిలోల పొగాకును రైతులు అమ్ముకోగలిగారు. ప్రభుత్వ జోక్యం కారణంగా కొన్ని రకాల పొగాకుకు కిలోకు రూ.30 నుంచి రూ.40 వరకు ధర పెరగడంతో రైతులు లబ్ది పొందారు.



"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



# టూకీగా...



## వైఎస్ఆర్ రైతు భరోసా - పి.ఎం. కిసాన్ పథకం

ఈ పథకాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా గత ఏడాది దసరా రోజున ప్రారంభించింది. అర్హులైన ప్రతీ రైతు కుటుంబానికి రూ. 13,500/-లను అందించింది. మొదటి విడతగా రూ. 2,000/-లను తరువాత రూ. 7,500/-లను మన రాష్ట్ర ప్రభుత్వం అందించగా మిగిలిన సాయాన్ని రూ. 2,000/-లను కేంద్ర ప్రభుత్వం తన వాటాగా చివరగా అందించింది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే మన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 46.69 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి చేకూర్చింది. త్వరలో అర్హులైన రైతులకు తమ ఖాతాలలో ఈ రుసుమును జమచేయడం జరుగుతుంది.




## ఆర్బీకేలకు సొంత భవనాలు

రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలకు (ఆర్బీకే) త్వరలో సొంత భవనాలు సమకూరనున్నాయి. 10,396 కేంద్రాల భవన నిర్మాణం వివిధ దశల్లో ఉందని, వచ్చే మార్చి లోగా వాటిని పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు చెప్పారు. వ్యవసాయ శాఖ జేడీలు భవన నిర్మాణాల పనులను పర్యవేక్షిస్తున్నారన్నారు. మిగిలి 61 కేంద్రాల్లోనూ భవనాలు నిర్మించేందుకు ప్రస్తుతం స్థల పరిశీలన జరుగుతోంది. రాష్ట్రంలో ఇప్పటికి 99.42 శాతం ఆర్బీకేల భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. పశ్చిమ గోదావరి, అనంతపురం జిల్లాలలో నూరు శాతం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, వైఎస్సార్, కర్నూలు జిల్లాల్లో 99 శాతానికి పైగా నిర్మాణాలు ప్రారంభమయ్యాయి.

## సీడ్ విలేజీల ఏర్పాటుకు ప్రణాళికలు



స్థానిక అవసరాలకు తగ్గట్టుగా ఏ ఊరి విత్తనం ఆ ఊరిలోనే తయారు చేసుకునేలా విత్తన గ్రామాల (సీడ్ విలేజీల) ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు చెప్పారు. తక్షణమే కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ పనితీరు, ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటు ప్రగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో పలు జిల్లాల ఆర్బీకే జాయింట్ కలెక్టర్లు, వ్యవసాయ శాఖ జేడీలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సీడ్ విలేజ్ ప్రోగ్రామ్ వలన ఆయా గ్రామాలలో రైతులు వేసే పంటల యొక్క నాణ్యమైన విత్తనాలు రైతులకే సకాలంలో అందుబాటులోకి వస్తాయి.

## రబీకి 23.1 లక్షల టన్నుల ఎరువుల కేటాయింపు

రాష్ట్రంలో వచ్చే రబీకి 23.10 లక్షల టన్నుల ఎరువుల్ని కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ కమీషనర్ శ్రీ హెచ్. అరుణ్‌కుమార్ తెలిపారు. రబీలో దేశవ్యాప్తంగా సాగుచేసే పంటలు, ఎరువుల పరిస్థితిపై శుక్రవారం న్యూఢిల్లీలో వ్యవసాయ కమీషనర్ల జోనల్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ ఎ. నీరజ అధ్యక్షత వహించారు. రాష్ట్రం నుంచి శ్రీ హెచ్. అరుణ్‌కుమార్ ప్రాతినిధ్యం వహించారు. ఏపీలో ఈ ఏడాది రబీలో 43.15 లక్షల హెక్టార్లలో ఆహార, ఉద్యాన పంటలు సాగవుతాయని కమీషనర్ కేంద్రం దృష్టికి తీసుకెళ్ళారు. గత మూడేళ్ళలో ఎరువుల వినియోగాన్ని బట్టి 25 లక్షల టన్నుల వివిధ రకాల ఎరువుల అవసరాన్ని ప్రతిపాదించగా స్వల్ప మార్పులతో 23.1 లక్షల టన్నుల కేటాయించినట్లు తెలిపారు.




"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."



# సమీకృత రైతు సమాచార కేంద్రం టోల్ ఫ్రీ నంబరు 155251 కు రైతుల ప్రశ్నలు - సమాధానాలు

## ఆహార పంటలు :

**1) వరిలో ఆకులు తెల్లబడుతున్నాయి కారణం మరియు నివారణను తెలపండి?**

రైతు పేరు: నాగేశ్వరరావు, ఫోన్ నెం: 9010558898, విజయనగరి (గ్రా), జామి (మం), విజయనగరం (జిల్లా).

జ) వరి లో జింక్ లోపం వలన ఆకులు తెల్లబడతాయి, లీటరు నీటికి 2 గ్రా,ల జింకు సల్ఫేట్, అదే ఎకరానికి అయితే 400 గ్రా,ల మోతాదులో వెయ్యాలి. దీనితో పాటు ఒక ఎకరానికి 50 కేజీల యూరియ మరియు 10-15 కేజీల ఎం.ఓ.పి కూడా వేసుకోవాలి.

**2) వేరుశనగ లో కాండం కుళ్లుతుంది, దీని నివారణ చర్యలు తెలుపగలరు?**

రైతు పేరు: జె.వీరస్వామి, ఫోన్ నెంబర్: 6303770150, దొడ్డనగేరి(గ్రా), ఆదోని(మం), కర్నూలు(జిల్లా).

జ) ఇది తెగులు ద్వారా వస్తుంది, ఈ తెగులును కలుగజేయు శిలీంద్రం భూమి ద్వారా, విత్తనం ద్వారా వ్యాపిస్తుంది. కాండం మీద తెల్లటి బూజు తెరలుగా ఏర్పడుతుంది, దీని నివారణకు పంట పూత సమయంలో ఎకరాకు 200 కేజీల జిప్సం ఎరువును వేయటం వలన తెగులు ఉధృతిని తగ్గించవచ్చు, పొలం లో తెగులు సోకిన మొక్కల చుట్టూ గల నేలను 2 మి.లీల హెక్సాకోనజోల్ 5% ఇ.సి ను 1 లీ,. నీటిలో కలిపి తడిచేటట్లు పిచికారీ చేసుకోవాలి.

**3) మినుములో రైజోబియం కల్చర్ విత్తనశుద్ధి వలన ఉపయోగం మరియు విత్తనానికి ఎలా పట్టించాలో తెలపండి?**

రైతు పేరు: వెంకటాచలం, ఫోన్ నెం: 9701715765, ప్రగడపల్లి(గ్రా), పోలవరం(మం), పశ్చిమ గోదావరి(జిల్లా). రైజోబియం కల్చర్ విత్తన శుద్ధి చేయడం వలన వేరు బుడిపె ద్వారా గాలిలోని నత్రజని స్థిరీకరించబడుతుంది, 100 మి.లీ నీటికి 10 గ్రా.ల పంచదార, బెల్లం లేదా గంజి పొడిని కలిపి 10 ని.లు వేడిచేసి చల్లార్చాలి, ఈ ద్రావణాన్ని 10 కిలోల విత్తనం పై చిలకరించి దానికి 200 గ్రా.ల రైజోబియం కల్చర్ ను(1 కిలో విత్తనానికి 20 గ్రా.ల రైజోబియం కల్చర్) పట్టించి చల్లని ప్రదేశంలో ఆరనిచ్చి పొలంలో విత్తుకోవాలి, (ముందుగా రసాయనాలతో విత్తన శుద్ధి చేసుకుని 12 గంటలు నీడలో ఆరనిచ్చి ఆ తర్వాత విత్తే ముందు రైజోబియం కల్చర్ పట్టించాలి).

## వాణిజ్య పంటలు :

**4) మిరప నారుమడి పసుపు రంగులోకి మారి తెల్లగా అయిపోతుంది, దీని నివారణను తెలపండి?**

రైతు పేరు: భాస్కర్ రెడ్డి, ఫోన్ నెం: 8919134177, మందపాడు(గ్రా), మేడికొండూరు(మం), గుంటూరు(జిల్లా).

జ) ఇందులో జింక్ మరియు ఐరన్ లోపం ఉంది. నివారణకు అగ్రోమిన్ మ్యాక్స్ 3-5 గ్రా.ల మోతాదులో ఒక లీటరు నీటికి కలిపి మొదటి పిచికారి చేసుకోవాలి, మల్టీ-కె 5 గ్రా,.లు ఒక లీటరు నీటికి కలిపి రెండో పిచికారి చేసుకోవాలి, మిరప నాటేప్పుడు తెగుళ్లు ఆశించకుండా 10 లీ.ల నీటికి 30 గ్రా.ల ఎం-45 మరియు 20 మి.లీ మోనోక్రోటోఫాస్ 36% యస్ .యల్ కలిపి మిరప నారు మొదలు తడిచేలా, నారుని పై ద్రావణంలో ముంచి నాటుకోవాలి.

**5) ఆముదం పంట వేసకొని 20 రోజులైంది, గడ్డి జాతి కలుపు వచ్చింది, దీనికి ఏ కలుపు మందులు వాడలో తెలుపగలరు?**

రైతు పేరు: రామయ్య, ఫోన్ నెం: 9898608828, భూమదపల్లి(గ్రా), దొనకొండ(మం), ప్రకాశం(జిల్లా).

జ) కలుపు మొక్కలు పూత దశకు ముందు అయితేనే రసాయనాలతో పిచికారి సాధ్యమవు అవుతుంది,ఒక ఎకరా పొలానికి ఫినాక్సిప్రాఫ్ ఇథైల్ 9 ఇ.సి 250 మి.లీ లేదా క్విజలోఫాఫ్ 5% ఇ.సి ఇథైల్ 400 మి.లీ ఏదో ఒక దానిని కలుపు మొక్కలపై మాత్రమే పడేలా పిచికారీ చేసుకోవాలి.

**6) పొగాకు నారుమడి వేసి 10 రోజులైంది. నారుమడిలో బూజులాగా వచ్చింది నివారణ తెలపండి?**

రైతు పేరు: యక్కటి వెంకటరెడ్డి, ఫోన్ నెం: 8919172285, కటక్పాపూర్(గ్రా), ఆత్మకూరు(మం), వరంగల్(జిల్లా). తెలంగాణ రాష్ట్రం.

జ) కాపర్ ఆక్సి క్లోరైడ్ ఒక లీటరు నీటికి మూడు మిల్లీ లీటర్ల చొప్పున భూమిపై వేసుకోవాలి మరలా వారం తర్వాత మెటాలాక్సిల్ 4%, మ్యాంకోజెబ్ 64% డబ్ల్యు.పి (రిడోమిల్-యం.జెడ్) 1 లీటరు నీటికి 2 గ్రా.ల చొప్పున భూమిపై వేసుకున్నట్లయితే బూజు తెగులు నివారించబడుతుంది.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



## ఉద్యాన పంటలు

**7) కొబ్బరి తోట పెట్టి 10 సంవత్సరాలు అవుతోంది, పిందె రాలిపోతుంది, దీనికి నివారణను తెలపండి?**

రైతు పేరు: ఆదినారాయణ, ఫోన్ నెం: 9618054691, సమ్మనపల్లి (గ్రా),(మం), అనంతపురం(జిల్లా).

జ) కొబ్బరిలో పిందె రాలుట పై నివారణకై ఒక్కొక్క మొక్కకి 0.5 కేజీ యూరియా, 2 కేజీల ఎస్.ఎస్.పి, 1.25 కేజీ యం.ఓ.పి ఎరువులను మొక్క పాదులో వేసి నీరు పెట్టాలి, తిరిగి 15 రోజుల తరువాత బోరాక్స్-50 గ్రా.లు మరియు పశువుల పేడ వేయాలి, తిరిగి 6 నెలల తరువాత ఒక్కొక్క మొక్కకి 0.5 కేజీ యూరియా మరియు 1.25 కేజీల ఎం.ఓ.పి వేయాలి.

**8) టమోట లో ఆకుమాడు తెగులు యొక్క నివారణను తెలపండి?**

రైతు పేరు: ఎర్రిస్వామి, ఫోన్ నెం: 9182583276, మంగళకుంట(గ్రా), కళ్యాణదుర్గం(మం), అనంతపురం(జిల్లా).

జ) 30 గ్రా.ల కాపర్ ఆక్సి క్లోరైడ్ మరియు 1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ ను 10 లీ. నీటిలో కలుపుకొని 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయవలెను.

**9) మామిడిలో లేత ఆకులను పురుగు కొరికి కత్తిరిస్తోంది, దీనికి కారణం మరియు నివారణను తెలపండి?**

రైతు పేరు: సునిల్ కుమార్, కొత్త రోడ్డు(గ్రా), పెనుమూరు(మం), చిత్తూరు(జిల్లా).

జ) మామిడి లో ఆకు కత్తిరించే పురుగు వలన లేత ఆకులు కత్తరించబడతాయి, దీని నివారణకు మామిడి మొక్కల మధ్య ఎటువంటి కలుపు లేకుండా చూసుకోవాలి, అదేవిధంగా లీటరు నీటికి 2 మి.లీల మోతాదులో ప్రొఫినోఫాస్ 50% ఇ.సి ను కలిపి చెట్టుపై పిచికారి చేయాలి.

**10) ఫ్రెంచ్ చిక్కుడు(పొద రకము) పంటపై కాయతొలుచే పురుగు ఆశించి, కాయలపై రంధ్రాలు చేసి తీవ్ర నష్టం కలగజేస్తుంది, దీని నివారణ చర్యలు తెలపండి?**

రైతు పేరు: సి.మోహన్ కుమార్, ఫోన్ నెం: 8096428380, పెదగారిగపల్లె(గ్రా), రామకుప్పం(మం), చిత్తూరు(జిల్లా).

జ) ఫ్రెంచ్ చిక్కుడులో కాయతొలుచు పురుగు ప్రధానంగా పూత, కాయ దశల్లో ఆశించిన కాయలోని పదార్థాలను తినివేయడం వలన కాయల నాణ్యత తగ్గిపోతుంది, దీని నివారణకు కార్బరిల్ 50% 3 గ్రా,. లీటరు నీటికి లేదా ప్రొఫినోఫాస్ 50% ఇ.సి 2 మి. లీమోతాదులో 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మత్స్య రంగం :

**11) రొయ్యలో తెల్ల ప్రేగు (లేదా) తెల్ల రెట్ట వ్యాధి నివారణను తెలుపగలరు?**

రైతు పేరు:-నాగరాజు, ఫోన్ నెం: 9573116644, చీరాల(గ్రా),(మం), ప్రకాశం(జిల్లా).

జ) తెల్ల ప్రేగు లేదా తెల్ల రెట్ట వ్యాధి ఈ వ్యాధి సాగు లో 50 నుంచి 70 రోజుల తర్వాత ఈ వ్యాధి కనిపిస్తుంది ఈ మధ్యకాలంలో 14 రోజుల తర్వాత కూడా కనిపిస్తుంది. విబ్రియో బ్యాక్టీరియా కారణంగా కలుగుతున్నట్లు గుర్తించారు విబ్రియో బ్యాక్టీరియా తో పాటు, EHP కూడా ఉంటే వ్యాధి ఉధృతంగా ఉంటుంది. వ్యాధి లక్షణాలు ఆహారనాళం తెల్లగా మందంగా ఉంటుంది చెరువు నీటిపై రొయ్యల విసర్జితాలు తెల్లగా తేలుతూ ఉంటాయి రొయ్యలు మేతలు తీసుకోవడం తగ్గిస్తాయి ఆహార నాళపు గోడల కణజాలం పొడై పేగులు ఊడిపోయి బయటకు తెల్లని రెట్టల రూపంలో విసర్జించబడుతుంది EHP కూడా ఉంటే పరిమాణంలో వ్యత్యాసాలు ఎక్కువగా ఉంటాయి నివారణ చర్యలు చెరువులో PH ఎక్కువ కాకుండా యాజమాన్యం చేపట్టాలి చెరువులో ఉష్ణోగ్రతను అదుపులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి నీటిలో నీలి ఆకుపచ్చ శైవలాల ను నియంత్రించాలి క్రమ పద్ధతిలో నీటి ప్రోబయోటిక్స్ ఇస్తూ మేతలలో విటమిన్ (C), ఆర్గానిక్ యాసిడ్స్ ని బాసిల్లస్ గల ప్రోబయోటిక్స్ ని అందించడం ద్వారా సమస్యను అధిగమించవచ్చు EHP, విబ్రియో రెండింటి వల్ల వ్యాధి వస్తే చికిత్స కష్టం నర్సరీల్లో పెంచిన సీడు వేయడం వలన ఈ సమస్య రాకుండా నియంత్రించవచ్చు .

## ప్రభుత్వ పథకాలు :

**12) నేను 1లక్ష రూపాయలలోపు పంట ఋణం తీసుకుని 1 సం, లోపే వడ్డీచెల్లించి రెన్యూవల్ చేయించుకున్నాను, నాకు వై.ఎస్.ఆర్ సున్నా వడ్డీ పథకం వర్తిస్తుందా? వివరాలు తెలపండి.**

రైతు పేరు: జి.చంద్రశేఖర్ రెడ్డి, ఫోన్ నెం: 9652496822, మోర్తాడ్(గ్రా), ముదిగుబ్బ(మం), అనంతపురం(జిల్లా).

జ. రైతులను అప్పుల నుంచి కాపాడటం కోసం ముఖ్యంగా సన్న చిన్న కారు రైతులకు లబ్ధి చేకూరేలా ఈ పథకాన్ని ప్రారంభించారు, ఎవరైతే పంట రుణాలు 1,00,000 వరకు తీసుకుని నిర్ధారిత సమయము అనగా సంవత్సరంలోపు చెల్లిస్తే అటువంటి రైతులకు ఈ పథకం వర్తిస్తుంది. అది కూడా ప్రత్యక్ష నగదు బదిలీ (డి.బి.టి) ద్వారా రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరుగుతుంది, 2014-15 నుంచి 2018-19 వరకు 57 లక్షల 27 వేల మంది రైతులకు లబ్ధి చేకూరేలా మొత్తము 1046.60 కోట్ల రూపాయలు ప్రభుత్వం వారు కేటాయించారు. మీరు తెలిపిన వివరాల ప్రకారం మీకు కూడా ఈ ప్రభుత్వ పథకం నుంచి లబ్ధి చేకూరుతుంది.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."



# సమీకృత రైతు సమాచార కేంద్ర వాట్సప్ నెంబర్లకు వచ్చిన రైతుల సందేహాలు - సమాధానాలు

83310 56028
83310 56149
83310 56150
83310 56152
83310 56153
83310 56154

1. చందు కార్తీక్ రెడ్డి, సిద్ధాంతం (గ్రా.), పెనుగొండ (మం.), పశ్చిమ గోదావరి జిల్లా. 8121772880

ప్ర. పసుపులో ఆకులపై మచ్చలు ఏర్పడి ఆకులు ఎండిపోతున్నాయి నివారణ తెలపండి?

జ. కాపర్ ఆక్సీ క్లోరైడ్ -3 గ్రాములు, (లేదా) ప్రొపికోనజోల్ 1 మి.లీ. ఏదో ఒకటి 1 లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయండి వారం తరువాత మరల పిచికారి చేయాలి





2. జి.ఎమ్.భాష, ఉలూరు (గ్రా.), రాజుపాలెం (మం.), వైఎస్ఆర్ కడప. 9550112066

ప్ర. ఉల్లిలో ఆకులపై లేత గోధుమ రంగు మచ్చలు వస్తున్నాయి నివారణ తెలుపండి?

జ. క్లోరోథలోనిల్ (కవాచ్)2గ్రామ్స్/లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.మరియు వారం తర్వాత అజలాక్స్ట్రోబిన్ 2ఎంఎల్/లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

3. జగదీష్, రాజాపేట (గ్రా.), సీతానగరం (మం.), విజయనగరం. 6281229887

ప్ర. ఆవు గడ్డి వేసేటప్పుడు గాడిలో పడిపోయి గాయాల నుంచి రక్తం కారుతున్నది మరియు బలహీనంగా ఉండి లేవలేక పోతున్నది, వీటికి నివారణా మార్గాలు తెలుపగలరు

జ. 1. మెలోన్స్ 15మాల్ అనే ఇంజక్షన్ ను కండకి ఇవ్వాలి. 2. Voxeto (వోక్సటో ) ఆయింట్మెంట్ ను పుండ్ల మీద రాయాలి.





4. లక్ష్మినారాయణ, కాకాని (గ్రా.), కాకాని (మం.), గుంటూరు. 9248329296

ప్ర. మిరపలో వేరుపురుగు నివారణ గురించితెలపగలరా?

జ. 1. కార్బోఫ్యురాన్ 3G గుళికలు ఎకరానికి 10-15 కేజిలు వేసుకోవాలి

5. రాజేంద్ర ప్రసద్, దొడ్లేరు (గ్రా.) క్రోసూరు (మం.), గుంటూరు. 7207334811

ప్ర. గేదెల్లో పొదుగు వాపు వ్యాది నివారణ తెలపండి?

జ. మామిడియం 4 రోజులు వాడాలి మరియు విస్ప్రెక్ అనే మందును పొదుగుకు రాయాలి.ఐస్ ని పొదుగు మీద రుద్దాలి



6. శ్రీనివాస్, ముదునూరు (గ్రా.), ఉయ్యూరు (మం.), కృష్ణా. 9494456123



ప్ర. జామలో పిండినల్లి నివారణ తెలుపండి?

జ. 1 గ్రాము ఎసిఫేట్ లేదా లేదా డైక్లోరోవాస్ 1 మిల్లి లీటర్ నీటికి కలిపి పిచికారి చేయవలెను. ఆశించిన కొమ్మలను కత్తిరించినవలెను.



7. జి.సింహాచలం, బొండపల్లి (గ్రా.), గరివిడి (మం.), విజయ నగరం, 9963331738

ప్ర. బంతి పంటలో ఎండు తెగులు నివారణ తెలుపండి?

జ. కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రామ్స్/లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

8. రాజేంద్ర, రాతన (గ్రా.), తుగ్గలి (మం.), కర్నూలు. 8341678525



ప్ర. మా పశువులకు వళ్ళంతా తీవ్రమైన దద్దుర్లు ఉన్నాయి. తీసుకోవాలసినాచర్యలు సూచించగలరు?

జ. ఇది లంపి స్కిన్ వైరస్, పశువులకు వళ్ళంతా తీవ్రమైన దద్దుర్లు ఏర్పడతాయి. ఇంజెక్షన్ ఎన్.కోమెక్ ఏ 7 ml చేయించాలి. 5 రోజులు తరువాత డైక్రిస్టిసిన్ ఏ 5 గ్రాములు కండరము లోపల ఇంజెక్షన్ చేయించాలి. మరల 5 రోజులు తరువాత ఎరిల్ఏ 15 ml కండరము లోపల ఇంజెక్షన్ చేయించాలి. మరల 5 రోజులు తరువాత మెలోనేక్స్ ఏ 15 ml కండరము లోపల ఇంజెక్షన్ చేయించాలి. జింక్ ఆక్సైడ్ + వేప పూత పశువులకు వాళ్ళంతా పూయాలి.



9. నాయుడు కొండపేట (గ్రా.) బుర్జు (మం.), శ్రీకాకుళం. 8639572145

ప్ర. వరిలో జింకుధాతు లోప నివారణ తెలుపండి?

జ. జింక్ లోప నివారణకు జింక్ 0.2% లేదా చిలేటెడ్ జింక్ 12% 2 గ్రామ్స్ ని లీటర్ నీటికి మోతాదు చొప్పున ఎకరానికి 400గ్రాములు పిచికారీ చేసిన ఒక వారం రోజుల తర్వాత ఒక ఎకరానికి 16 కేజీల పొటాష్ మరియు ఒక బస్తా యూరియా ఎరువు వేయండి.

10. ఎన్.రమేష్ బాబు, కిష్కిందపాలెం (గ్రా.), కొల్లూరు (మం.), గుంటూరు. 9390451776



ప్ర. బొప్పాయిలో రసం పీల్చు పురుగులకు నివారణ తెలుపండి ?

జ. బొప్పాయి మొక్కలకు వైరస్ తెగులు ఆశించినది. ఇది రసంపీల్చే పురుగుల (తెల్లదోమ, పేనుబంక) ద్వారా వ్యాప్తి చేయును. ఆకు ముడత, మొజాయిక్ మరియు వలయాకారపు మచ్చలు గల లక్షణాలు కనిపిస్తున్నాయి. వీటి నివారణకు అంతర్వాహిక క్రిమిసంహారక మందులు అయిన డైమిథోయేట్ లేదా మిథైల్ ఆక్సీ డేమటాన్ లేదా ఫిప్రోనిల్ ఏదైనా ఒక మందు 2 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."




# రైతుల స్పందన

రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత వ్యవసాయ రంగానికి మరింత ఊతమిస్తుంది. సాగువేళ అన్నదాత వెతలకు చెక్ పెట్టేందుకు తగిన పరిష్కారాల కోసం ప్రతి నిత్యం రాష్ట్ర ప్రభుత్వం నూతన మార్గాలను అన్వేషిస్తోంది. వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాల రాకతో ఏళ్ళ తరబడి రైతన్నలు పడుతున్న కష్టాలకు తెరపడినట్లయింది. పెట్టుబడి సాయంతో పాటు కావలసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందడమే కాకుండా వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందుతున్నాయి. పంటలను సాగుచేసే సమయంలో రైతన్నలకు వచ్చే పలు సమస్యలపై, వాటి సందేహాలను నివృత్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక సమీకృత రైతు సమాచార కేంద్రాన్ని కృష్ణా జిల్లా గన్నవరంలో నెలకొల్పింది. రైతులు తమ సమస్యలపై పరిష్కారం కోసం 155251 నెంబరుతో నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడొచ్చు. ఈ కాల్ సెంటర్‌లో మరొక ఆరు వాట్సప్ నెంబర్లు 83310 56028, 83310 56149, 83310 56150, 83310 56152, 83310 56153, 83310 56154 ను కేటాయించింది. వీటిని ఆర్‌బికేలలో కూడా ప్రదర్శిస్తున్నారు. సాగులో ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే వాటికి ఫోటోలు తీసి ఈ వాట్సప్ నెంబర్లకు పంపిస్తే చాలు. ఆ పంట ప్రస్తుతం ఏదశలో ఉంది, ఏ తెగులు సోకింది, ఏ మందు ఎంత మోతాదులో ఎలా వాడాలో క్షణాల్లో తిరిగి సమాధానం వస్తుంది. అంతేకాదు ఒకే సమస్య ఇతర రైతుల పొలాల్లో కూడా ఉంటే సత్వరం నిపుణుల బృందం ఆ గ్రామంలో పర్యటించి సమస్యకు పరిష్కారం చూపు తున్నారు. ఈ సమీకృత రైతు సమాచార కేంద్రంపై రైతుల స్పందన ఈ విధంగా ఉంది.

నేను వరి లోని ఆకుముడత, సుడి దోమ సమస్యలపై సమీకృత రైతు సమాచార కేంద్రాన్ని సంప్రదించగా వారు ఎకరాకు 300 గ్రా.ల ఎసిఫేట్‌ను పిచికారి చేయమని సూచించారు. వారి సిఫార్సుపై 4 రోజులలోనే ఫలితాలను పొందాను. ఇది నాకు చాలా సంతోషాన్ని కలిగించింది. సామాచార కేంద్రం వారికి ధన్యవాదాలు.

వై. నాగేశ్వరరావు
నెం. 9704160148
ఈతకోట,
రావులపాలెం మం.
తూ.గో. జిల్లా

ఆర్. గజపతిరాజు
నెం. 7981656110
కాళ్ళపాక
రాజంపేట మం.
వైఎస్ఆర్ కడప జిల్లా

నేను వేసిన వరి పొలంలో అగ్గితెగులు సోకింది. ఈ సమస్యను రైతు సమాచార కేంద్రాన్ని సంప్రదించగా వారు ఎకరాకు 120 గ్రా.ల ట్రైసైక్లోజోల్‌ను పిచికారి చేయమని సిఫార్సు చేశారు. ఈ తెగులు యొక్క ఉధృతి చాలావరకు తగ్గింది. సరియైన సమయంలో సమాచార కేంద్రం వారు స్పందించిన తీరు ఎంతో బాగుంది. నేను తగిన ఫలితాన్ని పొందాను.

నేను ప్రత్తి పంటపై గులాబి రంగు పురుగు ఆశించిన పిదప సమాచార కేంద్రం వారికి ఫోన్ చేస్తే ఎకరాకు 400 మి.లీ.ల ప్రొఫెనోఫాస్ మందును పిచికారి చేయమని సిఫార్సు చేశారు. పంటపై పురుగు ఉధృతి బాగా తగ్గింది. సమీకృత సమాచార కేంద్రం వారు సరియైన సమయంలో స్పందించినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది.

ఎ. చంద్రశేఖర్
నెం. 7981174397
ముప్పాళ్ళ గ్రామం
మెరుగుపాలెం మం.
గుంటూరు జిల్లా

టి. గౌతమ్
నెం. 7032721635
ముళ్ళపాడు
గిద్దలూరు మం.
ప్రకాశం జిల్లా

నేను వేసిన టమోటా పంటపై ఆకుమచ్చ తెగులు ఆశించడంతో రైతు సమాచార కేంద్రం వారిని సంప్రదించాను వారి సిఫార్సు మేరకు లీటరు నీటికి 2.5 గ్రా. చొప్పున మాంకోజెబ్ 75% డబ్ల్యు.పి.ని పిచికారి చేయగా కేవలం 5 రోజులలోనే నేను ఆశించిన ఫలితం వచ్చింది. సరియైన సమయంలో సరియైన సూచనలు మాకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



# ఉత్తమ సేవలందిస్తున్న ఆర్‌బికె సిబ్బంది



**బి. దినేష్**
మత్తుమూరు, పాచిపెంట మం.,
విజయనగరం జిల్లా



**జె.ఉషా రామేశ్వరి**
సంజీవపురం, గోపాలపురం మం.,
ప.గో.జిల్లా



**సి. ప్రమీణ్ బాబు**
సొరకాయలపేట, కె.వి. పల్లి మం.,
చిత్తూరు జిల్లా



**యం. స్తుతి గీత**
చింతయపాలెం, కర్లపాలెం మం.,
గుంటూరు జిల్లా



**బి. షైని ప్రియాంక**
దివాందిన్నె, ఎమ్మిగనూరు మం.,
కర్నూలు జిల్లా



**కె. గౌరీ సింధూజ**
మునగపాక–1, మునగపాక మం.,
విశాఖపట్నం జిల్లా



**ఎస్. వెంకట క్రిష్ణ**
గంగవరం, కమలాపురం మం.,
వైఎస్ఆర్ కడప జిల్లా



**ఎ. మమత**
బట్టెపాడు, ఆత్మకూరు మం.
నెల్లూరు జిల్లా



**యం. వీర వెంకటరమణ**
అచ్చంపేట, సామర్లకోట మం.,
తూ.గో. జిల్లా



**ఎన్. భగవత్ కుమార్**
చీమలవలస, ఆముదాలవలస మం.,
శ్రీకాకుళం జిల్లా



**ఎన్. తేజశ్విని**
చాపిరి, కళ్యాణదుర్గం మం.,
అనంతపురం జిల్లా



**యం. కోటేశ్వరరావు**
యరజాల, ఒంగోలు మం.,
ప్రకాశంజిల్లా



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు
గౌరవ ముఖ్యమంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



డా॥ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు
దివంగత ముఖ్యమంత్రి

# "వై.ఎస్.ఆర్. రైతు భరోసా - పి.ఎం.కిసాన్" పథకం

## రెండవ సంవత్సర రెండవ విడత నగదు జమ

అర్హులైన భూమి యజమానులు, హక్కు పత్రాలు కలిగిన దేవాదాయ & అటవీ భూమి సాగుదారులు మరియు అర్హత గల భూమి లేని బి.సి, ఎస్.సి, ఎస్.టి & మైనారిటీ వాస్తవ సాగుదారుల కుటుంబాలకు ప్రభుత్వం వరుసగా అందిస్తున్న రెండవ సంవత్సర రెండవ విడత నగదు జమ.

ఎండనక వాననక రైతన్నలు తమ చెమట చుక్కలతో, రెక్కల కష్టంతో దేశ ప్రజలందరికి ఆహార భరోసా ఇస్తుంటే అలాంటి రైతన్నలకు ఏ విధంగా చేయూత నివ్వగలము అనే మన ముఖ్యమంత్రివర్యుల ఆలోచన నుంచి పుట్టిందే ఈ రైతు భరోసా కార్యక్రమము. సాగు సమయంలో ఎదురయ్యే సమస్యలకు ఆర్థికంగా రైతన్నకు అండగా ఉండాలని తద్వారా పంట దిగుబడిని, ఉత్పాదకతను పెంచాలన్న సదుద్దేశ్యంతో అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే వైఎస్ఆర్ రైతు భరోసా-పి.ఎం. కిసాన్ పథకాన్ని మన ప్రభుత్వం గత ఏడాది దసరా రోజున ప్రారంభించడం జరిగినది. అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి రూ. 13,500/- లను అందించింది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే ఇలా రాష్ట్రంలోని 46.69 లక్షల రైతు కుటుంబాలకు 2019-20లో రూ.6,173 కోట్లు ఆర్థిక సహాయంగా అందించాం. రైతుకు అండగా నిలబడటంలో దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డు.

2020-21 సంవత్సరానికి సంబంధించి రైతాంగం ఎదురుకుంటున్న విపత్కర పరిస్థితులలో వారిని ఆదుకోనేటందుకు వైస్సార్ రైతు భరోసా - పి.ఎమ్. కిసాన్ కి సంబంధించి ఏప్రిల్ మొదటి వారంలోనే రూ 985 కోట్లు మరియు ఖరీఫ్ పంటకాల ప్రారంభానికి ముందే మే నెలలో రూ 2728 కోట్లు 49 లక్షల మంది భూ యజమాని కుటుంబాలకు మరియు 41000 ల పైబడి ధ్రువీకరించిన అటవీ భూమి సాగుదారులకు మొదటి విడతగా ఆర్థిక సహాయం అందించడం జరిగినది.

ఈ సంవత్సరానికి సంబంధించి రెండవ విడత నిధుల విడుదలలో భాగంగా రూ 905 కోట్లు సహాయాన్ని ఆగష్టు మొదటి వారంలోనే అందించి, వీరికి రబీ పంటకాల ప్రారంభంలో ఇచ్చే విధంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ. 1112 కోట్ల రూపాయలు అందించడం జరుగుతున్నది.

ఈ విడత సహాయం పొందుతున్న వారిలో మొదటి విడత సహాయం పొందిన 49 లక్షల 45 వేల మంది రైతు కుటుంబాలతో పాటుగా దాదాపు లక్షమందికి చేరువలో భూమి లేని బి.సి, ఎస్.సి, ఎస్.టి & మైనారిటీ వాస్తవ సాగుదారుల కుటుంబాలకు కూడా ఆర్థిక సహాయం అందించడం జరుగుతున్నది

రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రతిపాదించినదానికంటే మిన్నగా, ఏటా రూ.13,500/- చొప్పున, అయిదేళ్లలో అక్షరాలా రూ.67,500/-, అర్హుడైన ప్రతీ రైతు కుటుంబానికీ రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం అందిస్తున్నది. దీనివలన అయిదేళ్ళలో రూ.17,500/- రైతు భరోసా రూపంలో అధికంగా పొందుతున్నారు.

ఈ సొమ్మును బ్యాంకులు పాత బకాయికి జమచేసుకున్నా, ఇతరత్రా ఈ సొమ్మును బ్యాంకులనుంచి తీసుకోవటంలో ఇబ్బందులేవైనా తలెత్తినా... రాష్ట్ర ప్రభుత్వ హెల్ప్ లైన్ 1902 లేదా 155251 కు ఫోన్ చేసి రైతన్నలు తమ సమస్యలు తెలియజేస్తే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కార చర్యలు తీసుకుంటుంది.

**శ్రీ ధర్మాన కృష్ణదాస్**
ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ, స్టాంపులు
మరియు రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు

**శ్రీ కురసాల కన్నబాబు**
వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ &
ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు

**జగనన్న కరం - రైతులకు వరం**

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం... రైతు సంతోషమే ప్రభుత్వ లక్ష్యం...**